ప్రజావీక్షణం దినపత్రిక
విలేకర్లు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా.?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా.?
అయితే రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా నిబద్ధతతో పని చేసే విలేకరులు కావలెను
PJV ప్రజా వీక్షణం టీవి
9866330400

# ప్రజావీక్షణం
దినపత్రిక
ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :200 14 ఆదివారం, జూన్ 2026 పేజీలు : 12 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari

PJV ప్రజా వీక్షణం టీవి
Subscribe



## తదుపరి ఆర్మీ చీఫ్‌గా జనరల్ ధీరజ్ సేథ్

కేంద్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**న్యూఢిల్లీ,జూన్13ప్రజా వీక్షణం:**

ప్రస్తుతం వైస్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గాబాధ్యతలు నిర్వహిస్తున్న లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్ ను తదుపరి చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా నియమిస్తూ భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది ఈ ఏడాది జూన్ 30న పదవీ విరమణ చేయబోతున్నారు. ధీరజ్ సేథ్ జూన్ 30 మధ్యాహ్నం నుంచి ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరిస్తారు. ఆయన పదవీకాలం 2028 ఆగస్టు 31 వరకు కొనసాగనుంది. నేషనల్ డిఫెన్స్ అకాడమీ, ఖడక్వాస్లా పూర్వ విద్యార్థి అయిన ధీరజ్ సేథ్ 1986లో భారత సైన్యంలో చేరారు. దాదాపు నాలుగు దశాబ్దాల పాటు సైన్యంలో వివిధ హోదాల్లో పని చేశారు. ధీరజ్ సేథ్ దక్షిణ కమాండ్, దక్షిణ పశ్చిమ కమాండ్‌లకు సారథ్యం వహించడంతో పాటు, ఆర్మీ ప్రధాన కార్యాలయం లోనూ కీలక పదవులు చేపట్టారు. సైన్యంలో విశిష్ట సేవలకు గుర్తింపుగా ఆయనకు పరమ్ విశిష్ట సేవా మెడల్ , ఉత్తమ్ యుద్ధ సేవా మెడల్, అతి విశిష్ట సేవా మెడల్ వంటి ప్రతిష్ఠాత్మక పురస్కారాలు లభించాయి.



# హైదరాబాద్‌లో భారీ వర్షం

- పలు ప్రాంతాల్లో రహదారులు జలమయం
- అధికారులను అప్రమత్తం చేసిన సిఎం రేవంత్
- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వెళ్లాలని ఆదేశం

**హైదరాబాద్,జూన్13ప్రజా వీక్షణం:**

హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్‌పేట, యూసుఫ్‌గూడ, సనత్ నగర్, ఫిలింనగర్, పంజాగుట్ట, ఎర్రగడ్డ, బోరబండ, మహేశ్వరం, తుక్కుగూడ, పహాడీషరీఫ్, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, బాచుపల్లి, హైదర్ నగర్, ప్రగతినగర్, మూసాపేట్ ప్రాంతాల్లో వర్షం పడుతోంది. శంషాబాద్‌లో కురిసిన భారీ వర్షానికి ప్రధాన రహదారి జలమయమై చెరువును తలపిస్తోంది. రోడ్డంతా నీటితో నిండిపోవడంతో రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు.

మిగతా 2 లో



## వీబీజీ రాంజీ స్కీం పట్ల ప్రభుత్వ నిరసన

కేంద్రానికి లేఖ రాస్తామన్న మంత్రి సీతక్క

పథకం అమలుపై అధికారులతో సమీక్షించిన మంత్రి

**హైదరాబాద్,జూన్13ప్రజా వీక్షణం:**

కేంద్రం జులై 1వ తేదీ నుంచి అమలు చేయాలని తలపెట్టిన వీబీజీ రాంజీ స్కీం పట్ల నిరసన తెలపాలని తమ ప్రభుత్వ నిర్ణయం తీసుకుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. తమ నిరసన తెలుపుతూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని తెలిపారు. వీబీజీ రాంజీ స్కీంను వ్యతిరేకిస్తూ ఇప్పటికే అసెంబ్లీలో తీర్మాణం చేశామని ప్రస్తావించారు. ఈ లేఖలో పొందుపర్చాల్సిన అంశాలపై పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ సీఎస్, కమిషనర్ దివ్య దేవరాజన్, స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మి, జాయింట్ కమిషనర్ నరసింహులు, ఇతర అధికారులతో ప్రజాభవన్‌లో మంత్రి సీతక్కశనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీకి అవసరమైన నిధుల్లో కనీసం 60 శాతం నిధులు కేంద్రం నుంచి రావాలన్నా నూతన స్కీంను


మిగతా 2 లో

## పాస్ పోర్ట్ సేవల్లో తెలంగాణ పోలీస్ భేష్

19న ఢిల్లీలో జైశంకర్ చేతుల మీదుగా అవార్డు


**హైదరాబాద్,జూన్13ప్రజా వీక్షణం:**

పాస్‌పోర్ట్ సేవల్లో తెలంగాణ పోలీసులకు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. దేశంలోనే ఉత్తమ పోలీసు ధ్రువీకరణ సేవలకు గాను 'ఇన్‌స్టిట్యూషనల్ పెర్ఫార్మెన్స్ అవార్డు' వరించింది. 2025-26 సంవత్సరంలో పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో అత్యుత్తమ పనితీరుకు గాను తెలంగాణ పోలీస్ శాఖకు ఈ అవార్డు లభించింది.




## తృణమూల్ పార్టీలో కొనసాగుతున్న సంక్షోభం

- సీనియర్ ఎంపీ సుదీప్ బందోపాధ్యాయ్ షాక్
- టీఎంసీ తిరుగుబాటు ఎంపీల గ్రూపులో చేరిక
- యూటర్న్ తీసుకున్న మరో ఎంపి కళ్యాణ్ బెనర్జీ
- అభిషేక్ బెనర్జీ తన కొడుకు లాంటి వాడంటూ కితాబు



మిగతా 2లో

## బిజెపి కుట్రలకు మీనాక్షి బలి

ఎలాంటి కేసు లేకున్నా నామినేషన్ తిరస్కరణ

టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శ

**హైదరాబాద్,జూన్13ప్రజా వీక్షణం:**

మీనాక్షి నటరాజన్ విషయంలో బీజేపీ తీరు చూస్తుంటే ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామా? లేక నియంత దేశంలో ఉన్నామా? అనే అనుమానం కలుగుతోందని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. శనివారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో

మిగతా 2లో



## ఆలయాల అభివృద్ధికి పెద్దపీట

గూడెం సత్యనారాయణ స్వామి ఆలయ పునర్నిర్మాణం

### మంత్రులతో కలసి శంకుస్థాపన చేసిన భట్టి

**మంచిర్యాల,జూన్13ప్రజా వీక్షణం:**

కేవలం దైవభక్తి కోసమే కాకుండా, సమాజంలో మార్పు కోసం విద్యకు , రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మంచిర్యాల జిల్లాలోని ప్రసిద్ధ గూడెం సత్యనారాయణ స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు


మిగతా 2 లో



## గడువుకు ముందే పంజాబ్ ఎన్నికలు

➤ పార్టీ కార్యాకర్తలు ప్రచారంలోకి దిగండి

మిగతా 2 లో





## ఫ్రాన్స్‌లో జి-7 దేశాల సదస్సు

విదేశీ పర్యటనకు ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,జూన్13ప్రజా వీక్షణం:**

భారత ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనకు బయల్దేరారు. ఫ్రాన్స్, స్లోవేకియాలలో మోదీ పర్యటిస్తారు. ఈ సందర్భంగా ఆయా దేశాలతో ద్వైపాక్షిక, వాణిజ్య, వ్యాపార సంబంధాలపై చర్చలు జరపడంతోపాటు ఫ్రాన్స్‌లో జరిగే జీ7 దేశాల సదస్సులో కడా పాల్గొంటారు. ఈ సదస్సులో వివిధ దేశాధినేతలతో సమావేశమవుతారు. ఇందుకోసం న్యూఢిల్లీ ఎయిర్‌పోర్ట్ నుంచి శనివారం ప్రధాని ప్రత్యేక విమానంలో బయల్దేరి వెళ్లారు. 1993 తర్వాత భారత ప్రధాని స్లోవేకియాలో పర్యటించనుండటం ఇదే మొదటిసారి. 14, 15 తేదీల్లో మోదీ స్లోవేకియాలో పర్యటిస్తారు. అక్కడి అధ్యక్షుడు పీటర్ పల్లెగ్రినితోపాటు ప్రధాని రాబర్ట్ ఫికోతో సమావేశమవుతారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించి, పలు ఒప్పందాలు కుదుర్చుకుంటారు. అనంతరం ఫ్రాన్స్ చేరుకుంటారు. 16, 17 తేదీల్లో ఫ్రాన్స్‌లోని ఈవియన్‌లో ఉంటారు. అక్కడ జరిగే జీ7 దేశాల సదస్సుకు హాజరవుతారు. ఈ సదస్సుకు విదేశీ నేతలు, ప్రతినిధులు హాజరవుతారు. వారితో దక్షిణాది ప్రపంచం గురించి చర్చిస్తామని మోదీ తెలిపారు. అనంతరం 18వ తేదీన ఫ్రాన్స్‌లోని ప్యారిస్‌లో జరిగే వివాటెక్ 2026 సదస్సులో పాల్గొంటారు.



## సింగరేణిలో బొగ్గు మయంపై విచారణ

### సిఎం రేవంత్‌కు కిషన్ రెడ్డి లేఖ

**హైదరాబాద్,జూన్13ప్రజా వీక్షణం:**

మిగతా 2 లో

# హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టులో మరోసారి ఎదురుదెబ్బ

రంగనాథ్‌కు రూ.50 వేల జరిమానా విధించిన తెలంగాణ

హైకోర్టుజరిమానా కడితేనే అఫిడవిట్ అంగీకరించాలని రిజిస్ట్రీకి ఆదేశాలు

(హైదరాబాద్ జిల్లా ప్రజా వీక్షణం దినపత్రిక జూన్ 13

ఖైరతాబాద్ మండలం యూసుఫ్‌గూడ పరిధిలోని సర్వే నంబర్ 45(హనుమాన్ టెంపుల్ వెనుక)లో ఉన్న భూమిపై స్టేటస్ కో ఉన్నప్పటికీ, కాంపౌండ్ వాల్ కూలగొట్టి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, బోర్డు ఏర్పాటు చేసిన హైడ్రా కౌంటర్ దాఖలు చేసేందుకు చివరి అవకాశం ఇచ్చినా పట్టించుకోకుండా, కోర్టు ఉత్తర్వులు ఉల్లంఘించినందుకు ఆగ్రహం వ్యక్తం చేస్తూ జరిమానా విధించిన తెలంగాణ హైకోర్టు జరిమానా కడితేనే కౌంటర్ అఫిడవిట్ అంగీకరించాలని రిజిస్ట్రీని ఆదేశించిన హైకోర్టు న్యాయమూర్తి






# కడుపు నింపే పని కడతేర్చేలా మారకూడదు: సజ్జనార్

తెలంగాణ జూన్ 13, ప్రజా వీక్షణం.

ల్యాప్ టాప్ చూస్తూ బైక్ డ్రైవింగ్ చేసిన యువకుడి వీడియోపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ స్పందించారు.'ప్రాణాలను పణంగా పెట్టి వర్క్ ఫ్రమ్ బైక్ చేయడం సరికాదు.రోడ్డు మీద మీ ఏకాగ్రత ఒక్క క్షణం తప్పినా అది మీ ప్రాణానికే కాదు, పక్కన వెళ్లే అమాయకుల జీవితాలకూ ప్రమాదకరం.కడుపు నింపుకోవడానికి చేసే పని, కడతేర్చేలా ఉండకూడదు. రోడ్డుపై బాధ్య తారాహిత్య మైన పనులు మానేయండి' అని హితవు పలికారు






# సిరిసిల్ల మనబడి మనబాధ్యతలో బండి

మొదటి పేజీ తరువాయి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేశ్ బి. గీతేపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిరిసిల్లలోని కుసుమ రామయ్య ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన 'మన బడి-మన బాధ్యత' కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ మహేశ్ బి. గీతే హాజరు కాకపోవడంపై బండి సంజయ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ మాత్రమే ఉండటంతో.. 'ఎస్పీ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. తాను సాధారణ కార్యకర్తను కాదని, కేంద్రమంత్రిగా పాల్గొంటున్న కార్యక్రమానికి జిల్లా పోలీసు అధికారి హాజరు కావాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీని ఉద్దేశించి మాట్లాడుతూ.. 'మీ ఎస్పీకి బీఆర్ఎస్‌పై అంత ప్రేమ ఎందుకని ప్రశ్నించారు. అవసరమైతే బీఆర్ఎస్‌లో చేరాలని వ్యంగ్యంగా అన్నారు. అధికార యంత్రాంగం రాజకీయ పక్షపాతం లేకుండా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాలకు అధికారులు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని బండి సంజయ్ ఆదేశించారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# తృణమూల్ పార్టీలో కొనసాగుతున్న సంక్షోభం

మొదటి పేజీ తరువాయి

న్యూఢిల్లీ ,జూన్13ప్రజా వీక్షణం

తృణమూల్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో తలెత్తిన సంక్షోభం కొనసాగుతోంది. మరోవైపు అంతర్గత వ్యవహారాలు క్షణక్షణానికి మారుతూ ఉత్కంఠ రేపుతున్నాయి. పార్టీ అధ్యక్షురాలు మమతా బెనర్జీకి తాజాగా ఆ పార్టీ సీనియర్ ఎంపీ సుదీప్ బందోపాధ్యాయ్ షాక్ ఇచ్చారు. టీఎంసీ తిరుగుబాటు ఎంపీల గ్రూపులో శనివారంనాడు చేరారు. అనంతరం మరో అసమ్మతి ఎంపీ శతాబ్ది రాయ్‌తో కలిసి కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌ను ఆయన నివాసంలో కలిశారు. 19 మంది ఎంపీలతో కలిసి తమను ప్రత్యేక గ్రూపుగా గుర్తించాలని కోరేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను సోమవారంనాడు కలుసుకోనున్నట్టు రెబల్స్ గ్రూప్ ప్రకటించిన నేపథ్యంలో సుదీప్ బందోపాధ్యాయ్ ఆ గ్రూపులో కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. జూన్ 8 నుంచి టీఎంసీ అసమ్మతి ఎంపీల సంతకాల సేకరణ చేపట్టామని, 19 ఎంపీలు సంతకాలు చేశారని రెబల్ ఎంపీ చంద్ర బర్మ బసునియా వెల్లడించారు. ఇప్పటికే ఒకసారి స్పీకర్‌ను కలిసిన తాము ఈనెల 15న మరోసారి కలిసి తమ గ్రూపునే నిజమైన టీఎంసీగా గుర్తించాలని కోరనున్నట్టు చెప్పారు. ఓంబిర్లాను కలవడానికి ముందు టీఎంసీ రెబల్స్ న్యూఢిల్లీలో సమావేశం అవుతారని, అందులో పాల్గొనేందుకు 20 మంది ఎంపీలు న్యూఢిల్లీ చేరుకుంటారని అసమ్మతి వర్గ నేత ఒకరు చెప్పారు. కాగా, తిరుగుబాటు వర్గం వాదనను టీఎంసీ తోసిపుచ్చింది. వారి వాదనకు ఎలాంటి చట్టబద్ధత లేదని పార్టీ ఎంపీ మహువా మొయిత్ర తెలిపారు. పార్టీలో చీలిక ప్రొవిజన్‌ను రాజ్యాంగంలోని 91వ సవరణ తొలగించినట్టు చెప్పారు. 19 మంది 'ద్రోహులు' పార్టీకి రాజీనామా చేసి, బీజేపీ టిక్కెట్‌పై పోటీ చేయాలని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మహువా మొయిత్ర పేర్కొన్నారు. 'ఆపరేషన్ లోటస్' పేరుతో ఫిరాయింపులకు బీజేపీ వ్యూహరచన చేసిందని, పార్టీని చీల్చాలనే ప్రయత్నం ఏమాత్రం సఫలం కాదని టీఎంసీ మరో ఎంపీ కీర్తి ఆజాద్ అన్నారు. ఇదిలావుంటే టీఎంసీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ ఎవరికీ గౌరవం ఇవ్వడం లేదని, ఆయన కావాలో, తాను కావాలో తేల్చుకోండంటూ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీకి అల్టిమేటం ఇచ్చిన ఆ పార్టీ ఎంపీ కల్యాణ్ బెనర్జీ శనివారంనాడు యూటర్న్ తీసుకున్నారు. 'అభిషేక్ నా కొడుకుతో సమానం. పిల్లలు ఏదైనా తప్పు చేస్తే క్షమించే గుణం తండ్రికి ఉంటుంది' అని అన్నారు. సంతకాల ఫోర్జరీ కోసులో అభిషేక్ తరపున కల్యాణ్ బెనర్జీ వాదిస్తున్నారు. ఈ కేసులో అరెస్టు నుంచి అభిషేక్ బెనర్జీకి హైకోర్టు తాత్కాలిక రక్షణ ఇచ్చింది. అయితే ఈ కేసులో కల్యాణ్ బెనర్జీ స్థానంలో మరొక లాయర్ వచ్చి చేరడం ఆయన ఆగ్రహానికి కారణమైంది. అభిషేక్ అహంకారిగా మారిపోయాడని, ఎవరినీ గౌరవించడం లేదని, అభిషేక్ లేకుండా పార్టీ నడవదని మమతా బెనర్జీ భావిస్తే తాను పార్టీ నుంచి తప్పుకుంటానని ఆయన హెచ్చరించారు. దీనిపై అభిషేక్ ఆచితూచి స్పందించారు.

# మీనాక్షి నటరాజన్ పరిస్థితి చూశారు కదా..?

## రాహుల్ ప్రధాని కావడం ఖాయం

## షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## బిజెపి వైఖరి పై ఎమ్మెల్యే శంకర్ ఫైర్

తెలంగాణ జూన్ 13, ప్రజా వీక్షణం.

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో షాద్‌నగర్‌లో టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటర్ల సమగ్ర జాబితా (సర్) అవగాహన సదస్సులో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. దేశంలో బీజేపీ ఓట్ల చోరీ నుంచి సీట్ల చోరీ వరకు పాల్పడుతోందని ఆరోపించిన ఆయన, మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ దరఖాస్తు తిరస్కరణ దీనికి నిదర్శనమని పేర్కొన్నారు.దేశంలో ప్రజాస్వామ్య విలువలు దెబ్బతింటున్నాయని, మత విద్వేషాలను రెచ్చగొట్టి దేశాన్ని అశాంతి వైపు నెడుతున్నారని విమర్శించారు. మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ వంటి దేశానికి సేవలందించిన మహనీయులపై కాషాయ శక్తులు విషప్రచారం చేస్తున్నాయని అన్నారు.ప్రజలు ప్రస్తుత పరిస్థితులను గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయమని, రాహుల్ గాంధీ దేశ ప్రధానమంత్రి అవుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాల్లో, ఇటీవల ముగిసిన మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో పెను సంచలనం సృష్టించిన మీనాక్షీ నటరాజన్ పాత కోర్టు కేసు వ్యవహారం మరో ఆసక్తికరమైన లీగల్ మలుపు తిరిగిందన్నారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్‌గా ఉన్న మీనాక్షిపై హైదరాబాద్‌లోని నాంపల్లి కోర్టులో దాఖలైన పిటిషన్‌ను న్యాయస్థానం తిరస్కరించిందనీ ప్రజా ప్రతినిధులకు సంబంధించిన




కేసులను విచారించే ప్రత్యేక పరిధి తమకు లేదని స్పష్టం చేస్తూ, సదరు పిటిషన్‌ను నాంపల్లి కోర్టు పిటిషనర్‌కు వాపస్ చేయడం లీగల్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి యోగీశ్వర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు జోత్స్న చౌదరి, షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం, వైస్ చైర్మన్ అందె మోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, గిరిజన విభాగం కోఆర్డినేటర్ రఘు నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాయ్‌కల్ శ్రీనివాస్, కోగురి పురుషోత్తం రెడ్డి, అన్మాగల్ల రమేష్, జాకరం చంద్రశేఖర్, కుమారస్వామి గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజు గౌడ్, పట్వారి జగదీశ్వర్, పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, బీఎల్‌ఏలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# అశ్వారావుపేట 100 పడకల ఆస్పత్రి నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

నత్తనడకన సాగుతున్న పనులపై బీజేపీ నేత తంబళ్ల రవి ఆందోళన

సరైన వైద్య సదుపాయాల లేమితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శ

అశ్వారావుపేట, జూన్ 13, ప్రజా వీక్షణం.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో నిర్మాణంలో ఉన్న 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు తంబళ్ల రవి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆస్పత్రి నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా తంబళ్ల రవి మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంత ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మిస్తున్న 100 పడకల ఆస్పత్రి పనులు నత్తనడకన సాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాలు, ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి కారణంగా అశ్వారావుపేట ప్రాంతంలో వైద్య సేవలు ఆశించిన స్థాయిలో మెరుగుపడలేదని ఆరోపించారు.అశ్వారావుపేటతో పాటు పరిసర గిరిజన గ్రామాల ప్రజలు వైద్యం కోసం ఇక్కడికి వచ్చినప్పటికీ, సరైన సదుపాయాలు లేకపోవడంతో స్కానింగ్, ఎక్స్‌రే తదితర పరీక్షల కోసం ఖమ్మం, కొత్తగూడెం వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రమాద బాధితులు, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న రోగులు మెరుగైన వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు తరలించే క్రమంలో విలువైన సమయం వృథా అవుతుండటంతో పలువురు ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు.ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల గ్రామాల ప్రజలకు సమీపంలోనే మెరుగైన వైద్య సేవలు అందించాలంటే 100 పడకల ఆస్పత్రి నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడం



అత్యవసరమని ఆయన అన్నారు. స్థానిక ఎమ్మెల్యే, జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజల ఆరోగ్య హక్కును దృష్టిలో ఉంచుకుని ఆస్పత్రిలో అవసరమైన వైద్య పరికరాలు, నిపుణులైన వైద్యులు, సిబ్బందిని కూడా నియమించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీజేపీ తరఫున డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు గూడా ముత్యాలరావు, పూచి ప్రసాద్, కారం రత్నకుమారి, ఆళ్ల సుజాత తదితరులు పాల్గొన్నారు. ఆస్పత్రి నిర్మాణ పనులను పరిశీలించి అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లాలని వారు సూచించారు.స్థానిక ప్రజలు కూడా ఆస్పత్రి నిర్మాణ పనులు త్వరగా పూర్తై అందుబాటులోకి వస్తే ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# హైదరాబాద్‌లో భారీ వర్షం

మొదటి పేజీ తరువాయి

ముఖ్యంగా హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ పరిధిలో 'హై అలర్ట్' ప్రకటించాలని, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. వర్షాల వల్ల నగరవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన సత్వర చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వాతావరణ శాఖ అందించే వర్ష సూచన వివరాల ఆధారంగా అధికారులు ముందస్తు ప్రణాళికలతో సిద్ధం కావాలని సీఎం సూచించారు. నగరంలో సాధారణంగా రోడ్లపై నీరు నిలిచే ప్రాంతాలు, లోతట్టు, సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, అక్కడ ముందస్తుగానే అత్యవసర బృందాలను మోహరించాలని ఆదేశించారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండాలంటే వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పోలీస్, ట్రాఫిక్ పోలీస్, మున్సిపల్, హైడ్రా, విద్యుత్ శాఖ, వాటర్ బోర్డ్ సహా ఇతర అన్ని సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ పనిచేయాలన్నారు. ఈ క్రమంలోనే చీఫ్ సెక్రటరీ, డీజీపీ, స్పెషల్ సీఎస్‌లతో పాటు నగరానికి చెందిన సీనియర్ అధికారులందరితో యుద్ధ ప్రాతిపదికన సమీక్షలు నిర్వహించి, తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడటం, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. మొదటి పేజీ తరువాయి

# బిజెపి కుట్రలకు మీనాక్షి బలి

ఆయన మాట్లాడుతూ.. మీనాక్షి నటరాజన్‌పై కేసు ఏమీ లేదని.. నోటీసు మాత్రమే ఉందని స్పష్టం చేశారు. రాజ్యసభలో బలం పెంచుకోవాలని బిజెపి కుట్రకు పూనుకున్నదని ఆరోపించారు. గాంధేయవాది, నిజాయతీకి నిలువుటద్దం మీనాక్షి నటరాజన్ అని పీసీసీ చీఫ్ స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఆఫీసు కల్పించుకుని కేసును తప్పుదోవ పట్టించిందని ఆరోపించారు. ఈ విషయంలో ఉరి వేసినా తప్పులేదన్నారు. ప్రధాని నియంతలా వ్యవహరించడం శోచనీయమన్నారు. సుప్రీంకోర్టులో కూడా న్యాయం జరగలేదన్నారు. బీజేపీ ఫాసిస్టు విధానాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. మీనాక్షి తనకు సోదరి లాంటివారన్నారు. 24 గంటల్లో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా స్పందించకపోవడం విచారకరమని తెలిపారు.మీనాక్షిని బలి చేశారని.. ఆమె విషయంలో కొంతమంది బీజేపీ నేతలు సానుభూతి తెలిపినట్లు తెలిసిందని మహేశ్ అన్నారు. బీజేపీ నేతలు దిగజారి ప్రవర్తిస్తున్నారని విమర్శలు గుప్పించారు. లీకు వీరులు.. గ్రీకు వీరులు ఉంటే సీఎం సమగ్రంగా విచారిస్తున్నారని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కి తమపై బురద జల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో విభేదాలు సహజమని... అంత మాత్రాన కుట్రకు పాల్పడరన్నారు. ఓటు చోరీ చేసి.. ఇప్పుడు సీటు చోరీ చేశారంటూ వ్యాఖ్యానించారు. ప్రధాని ఇంతలా దిగజారి ప్రవర్తించడం బాధాకరమని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# గడువుకు ముందే పంజాబ్ ఎన్నికలు

మొదటి పేజీ తరువాయి

- నవంబర్‌లోనే ఎన్నికలు జరిగే ఛాన్స్
- ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ సంకేతాలు

చండీగఢ్,జూన్13ప్రజా వీక్షణం:

పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలు గడువు కంటే ముందుగానే జరిగే అవకాశం ఉందని ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంకేతాలిచ్చారు. 2027 ఫిబ్రవరిలో ఎన్నికలు జరగాల్సి ఉండగా, 2026 నవంబర్‌లోనే ఎన్నికలు జరగవచ్చని అన్నారు. 'ఆప్' ముఖ్యమంత్రి అభ్యర్థిగా భగవంత్ మాన్ కొనసాగుతారని ప్రకటించారు. బటిండాలో శనివారంనాడు జరిగిన రోడ్‌షోలో కేజ్రీవాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తలు తక్షణం ఎన్నికల ప్రచారానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ముందస్తు ఎన్నికలకు కారణాలను మాత్రం ఆయన వెల్లడించలేదు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పార్టీకి మద్దతుగా నిలిచిన ఓటర్లకు కేజ్రీవాల్ కృతజ్ఞతలు తెలిపారు. బర్నాలా, మోగా, బటాలా, బటిండా మున్సిపల్ కార్పొరేషన్లకు మేయర్లుగా ఆప్ కౌన్సిలర్లు ఎన్నికయ్యారని, పార్టీ పాలనపై ప్రజలకున్న నమ్మకాన్ని ఇది ప్రతిబింబిస్తోందని అన్నారు.

# సింగరేణిలో బొగ్గు మయంపై విచారణ

మొదటి పేజీ తరువాయి

సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. సింగరేణిలో అవకతవకలు జరిగాయంటూ వచ్చిన వార్తలపై ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి నుంచి దాదాపు రూ.1,600 కోట్ల విలువైన 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని మీడియాలో కథనాలు వచ్చాయి. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలి. భద్రతను కఠినతరం చేయాలి. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి రూ.51,500 కోట్లకు పైగా బకాయి పడి ఉంది. దీంతో సంస్థపై ఆర్థిక ఒత్తిడి నెలకొంది. సంస్థలో సేఫ్‌గార్డ్స్, ఇంటర్నల్ కంట్రోల్ సిస్టమ్ పనితీరును సమీక్షించాలి. సింగరేణి సామర్థ్యం, పారదర్శకత, విశ్వసనీయతను బలోపేతం చేయాలని లేఖలో పేర్కొన్నారు. 40 వేల మందికి పైగా ఉన్న సింగరేణి కార్మికులు, వారి కుటుంబాల సంక్షేమంతోపాటు సంస్థ భవిష్యత్తును కాపాడటం మన అందరి బాధ్యత అని చెప్పారు.

# పాస్ పోర్ట్ సేవల్లో తెలంగాణ పోలీస్ భేష్

మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు తెలంగాణ పోలీస్ శాఖను కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎంపిక చేసింది. ఈ అవార్డును అందుకోవాల్సిందిగా డీజీపీ సీవీ ఆనంద్‌కు విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారిక ఆహ్వానం పంపింది. జూన్ 19న న్యూఢిల్లీలో డీజీపీ ఈ అవార్డును అందుకోనున్నారు. కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జయశంకర్ చేతుల మీదుగా పురస్కార ప్రదానం జరుగనుంది. వేగవంతమైన, పారదర్శకమైన పోలీసు ధ్రువీకరణ సేవలకే ఈ గుర్తింపు లభించింది. సాంకేతిక ఆధారిత వెరిఫికేషన్ విధానం.. తెలంగాణ పోలీసులకు జాతీయ ఖ్యాతిని తెచ్చిపెట్టింది. ప్రజా కేంద్రిత సేవలు, సమర్థవంతమైన పనితీరుకు మరో నిదర్శనంగా ఈ అవార్డు నిలిచింది. ఈ ఘనత దేశవ్యాప్తంగా తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్ఠను మరింత పెంచింది. భవిష్యత్తులో మరింత మెరుగైన సేవలకు ఈ అవార్డు ప్రేరణగా నిలవనుంది.

# ఆలయాల అభివృద్ధికి పెద్దపీట

మొదటి పేజీ తరువాయి

మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కలిసి ఘనంగా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారంతా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. విద్య ద్వారా మాత్రమే సమాజంలో ఉన్నతమైన మార్పులు తీసుకురావచ్చని తాము గట్టిగా నమ్ముతున్నట్లు చెప్పారు. గతంలో రేవంత్ రెడ్డి చేపట్టిన 'పీపుల్స్ మార్చ్' పాదయాత్ర మూడేళ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన పిప్పిరి బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి గూడెం ఆలయ అభివృద్ధికి నిధులు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆ మాట ఇచ్చిన కేవలం 37 రోజుల్లోనే నిధులు మంజూరు చేసి, ఈ రోజు భూమి పూజ చేసుకోవడం తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. గూడెం సత్యనారాయణ స్వామి ఆలయాన్ని రూ. 70 కోట్లతో అద్భుతంగా అభివృద్ధి చేయబోతున్నట్లు ఆయన ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు తమ ప్రభుత్వం ఇప్పటివరకు రూ. 2,216 కోట్లతో వివిధ దేవాలయాలను అభివృద్ధి చేసిందని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇందులో భాగంగానే ఇటీవల సరస్వతీ పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించామని, అలాగే రాబోయే గోదావరి పుష్కరాల కోసం కూడా రూ. 802 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.

# వీబీజీ రాంజీ స్కీం పట్ల ప్రభుత్వ నిరసన

మొదటి పేజీ తరువాయి

పథకం అమలుకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేస్తున్నాయని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడారు. ఇతర రాష్ట్రాల్లో నూతన పథకంపై అవలంబిస్తున్న విధానంపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. నూతన పథకం అమలుపై కేబినెట్‌లో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని అన్నారు. డిమాండ్‌కు అనుగుణంగా కాకుండా.. నార్మెటివ్ పద్ధతిలో పని దినాలు కేటాయించే విధానాన్ని సవరించాలని కోరారు. వ్యవసాయ సీజన్‌లో 60 రోజుల పాటు ఉపాధికి బ్రేక్ ఇవ్వాలన్న క్లాజ్‌ను తొలగించాలని అన్నారు. పంట సీజన్ కాలంలో వర్షాలు విస్తారంగా కురుస్తాయని వివరించారు. ఆ సమయంలోనే వన మహోత్సవాలు, మొక్కలు నాటే కార్యక్రమాలను ఉపాధి హామీ ద్వారా చేపడుతామని తెలిపారు. పంట సీజన్‌లో ఉపాధికి 60 రోజుల బ్రేక్ ఇస్తే.. మొక్కలు నాడటం ఆగిపోతుందని మంత్రి సీతక్క తెలిపారు. అది కేందప్రభుత్వం తీసుకువచ్చిన గ్రీన్ ఇండియా క్యాంపెయిన్‌కు విరుద్ధమని అన్నారు. ఆదివాసీ, కొండ ప్రాంతాల్లో పంట సీజన్ 60 రోజులు కూడా ఉండదని చెప్పారు. ఒకసారి పనులు మొదలుపెట్టాకా.. 60 రోజుల బ్రేక్ ఇవ్వడం సాధ్యం కాదని వివరించారు.

## పెనుగంచిప్రోలులో వైన్ షాపులపై ఆకస్మిక తనిఖీలు!

### -రంగంలోకి దిగిన నందిగామ ఎక్సైజ్ ఎస్సై యుగంధర్ -జిల్లా కమిషనర్ ఆదేశాలతో ముమ్మర సోదాలు

### -సురక్షిత యాప్' ద్వారా మద్యం బాటిళ్ల పరిశీలన




**పెనుగంచిప్రోలు, జూన్ 13 (ప్రజా వీక్షణం):**

ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలు గ్రామంలో శనివారం ఎక్సైజ్ శాఖ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా కమిషనర్ ఆదేశాల మేరకు నందిగామ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై) వై. యుగంధర్ ఆధ్వర్యంలో స్థానిక వైన్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సోదాల్లో మద్యం నిల్వలు, లైసెన్స్ పత్రాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్సై వై. యుగంధర్ మీడియాతో మాట్లాడుతూ... నందిగామ నియోజకవర్గ స్టేషన్ పరిధిలోకి వచ్చే మూడు మండలాల బాధ్యతలను తమకు కేటాయించినట్లు తెలిపారు. అలాగే కంచికచర్ల మండలం,చందర్లపాడు మండలం,నందిగామ మండలంతమ పరిధిలోని ఈ మూడు మండలాల్లో ఉన్న అన్ని వైన్ షాపులను ప్రతి రెండు నెలలకు ఒకసారి తప్పనిసరిగా తనిఖీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే నేడు పెనుగంచిప్రోలులో తనిఖీలు చేపట్టినట్లు వివరించారు."మద్యం అమ్మకాల్లో అక్రమాలను అరికట్టేందుకు ఎన్టీఆర్ జిల్లా కమిషనర్ గారు ప్రత్యేకంగా లి'సురక్షిత యాప్'లిను ప్రవేశపెట్టారు. వైన్ షాపుల్లో విక్రయించే మద్యం బాటిళ్లు ఒరిజినలా లేక నకిలీవా అనే విషయాన్ని ఈ యాప్ ద్వారా క్షణాల్లో గుర్తించవచ్చు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని వై. యుగంధర్, నందిగామ ఎక్సైజ్ ఎస్సై తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పారదర్శకంగా సాగిన ఈ ఆకస్మిక తనిఖీల్లో ఎస్సై యుగంధర్‌తో పాటు ఎక్సైజ్ శాఖకు చెందిన సిబ్బంది, కానిస్టేబుళ్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నిబంధనల ప్రకారం మద్యం విక్రయాలు జరపాలని, బ్రాండ్ల విషయంలో వినియోగదారులను మోసం చేస్తే లైసెన్సులు రద్దు చేస్తామని ఈ సందర్భంగా అధికారులు వ్యాపారులను హెచ్చరించారు.

## సర్ (ఎస్ఐఆర్)మ్యాపింగ్ ను పరిశీలించిన తహసీల్దార్ సలీమా

**బాపట్ల : జూన్ 13 (ప్రజా వీక్షణం)**

బాపట్ల మండలం వేదుళ్లపల్లి,స్టువార్టుపురం గ్రామాల్లో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) మ్యాపింగ్ ప్రక్రియను శనివారం బాపట్ల తహసీల్దార్ ఎస్.కె.సలీమా పరిశీలించారు.ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు, సూపర్వైజర్లు ఇంటింటి సర్వే,ఓటరు వివరాల సేకరణ,మ్యాపింగ్ ప్రక్రియ తీరును ఆమె సమీక్షించారు.ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా,సమర్ధవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత బూత్ లెవల్ అధికారులు,సూపర్వైజర్లు పాల్గొని మ్యాపింగ్ పురోగతిపై వివరాలు అందించారు.





## మోది 12 ఏళ్ల పాలన... దేశ ప్రగతికి అసలైన నిదర్శనం..

### బిజెపి జిల్లా సీనియర్ నాయకులు గొల్ల ఆంజనేయులు...

**దేవరకద్ర, జూన్ 13 ప్రజా వీక్షణం :**

మోదీ 12 ఏళ్ల పాలన దేశ ప్రగతికి అసలైన నిదర్శనమని, వికసిత భారత్ కు స్వర్ణ యుగమని కౌకుంట్ల మండల భారతీయ జనతా పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గొల్ల ఆంజనేయులు అన్నారు. శనివారం శ్రీనివాస్ రెడ్డి స్వగృహం నందు విలేకరుల సమావేశంలో గొల్ల ఆంజనేయులు మాట్లాడుతూ మోదీ దేశ ప్రధానిగా విజయవంతంగా 4399 రోజులు పూర్తి చేసుకున్నారని, అత్యధిక కాలం ప్రధాని బాధ్యతలు నిర్వహించిన ఏకైక భారతీయ నాయకుడిగా సరికొత్త చరిత్ర సృష్టించారని కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోది నాయకత్వంలో దేశ అభివృద్ధి, పేదల సంక్షేమమే, కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం జన విశ్వాస్, వికాస్, జన్ కల్యాణ్ ,( ప్రజల విశ్వాసం, అభివృద్ధి , ప్రజా సంక్షేమం), అనే మూడు మహోన్నత లక్ష్యలతోనే విజయవం తంగా ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వానికి ఇంకా మూడేళ్ల కాలం మిగిలి ఉందని, వచ్చే తర్వాత కూడా మోదినే మళ్లీ దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టడం ఖాయమని తెలిపారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత చాలా కాలం పాటు, దేశాన్ని కాంగ్రెస్ పాలించినప్పటికీ బ్రిటిష్ వాళ్ళు రూపొందించిన చట్టాలు, విద్యా విధానం పరిపాలన వ్యవస్థ అలానే కొనసాగాయని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వివక్ష చూపకుండా తెలంగాణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి ,కోట్ల రూపాయల విలువైన నిధులు, ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలు, అందించిందని ఆంజ నేయులు స్పష్టం చేశారు. ఇప్పటివరకు తెలంగాణ ప్రగతికి లక్షల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులు, పెట్టుబడులు, సంక్షేమ పథకాలు, అందించినట్టు పేర్కొన్నారు. మోది అంటే అభివృద్ధి, అభివృద్ధి అంటే మోది అని తాము బలంగా నమ్ముతున్నామని ఆయన చెప్పారు. అదేవిధంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన, జల్ జీవన్ మిషన్, ఉజ్వాల యోజన, కిసాన్ సమ్మాన్ నిధి, ఆయుష్మాన్ భారత్, స్వచ్ఛభారత్, యువతకు ఉపాధి లాంటి పథకాలను గ్రామపంచాయతీలకు నిధులు అందిస్తూ, జాతీయ రహదారులు, నూతన రైల్వే స్టేషన్ల ఎయిర్పోర్టు, ప్రపంచ మూడవ దేశ ఆర్థిక శక్తిగా




ఎదుగుతున్నదన్నారు. మెక్ ఇన్ ఇండియా లో భాగంగా రక్షణ రంగంలో నూతన టెక్నాలజీని తయారు చేస్తుందని, భారత దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చిన ఆయన దేశ ప్రయోజనాలు, జాతీయ భద్రత, పేదల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలకు మార్గదర్శక సూత్రాలని స్పష్టం చేశారు. అదేవిధంగా నాడు జవహర్ లాల్ నెహ్రూ హయాంలో అవినీతి అరాచకాలే రాజ్యమేలీతే, నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోది సుపరిపాలనలో సంక్షేమం, ప్రతి పేదవాడి ఇంటికి చేరింది. అట్టడుగు వర్గాలకు అందుతున్న సంక్షేమ ఫలాలు ఒకవైపు, దేశాన్ని అగ్ర పతన నిలుపుతున్న ప్రగతిరథం మరోవైపు,ఇది నవ భారతం నమో భారతం అని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు గొల్ల ఆంజనేయులు అన్నారు. ఈ మీడియా సమావేశ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు వడ్ల బాలరాజ్ చారి, ఎద్దుల శ్రీనివాస్ రెడ్డి, నీలి నాగరాజు, వెంకటగిరి తిరుపతిరెడ్డి, మంగా వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలోని స్థానిక సంస్థలకు రూ.16,627 కోట్లు ప్రకటించడం పట్ల హర్షం

**బాపట్ల : జూన్ 13 ( ప్రజా వీక్షణం )**

ఆంధ్రప్రదేశ్ లోని గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్ లకు కేంద్ర ప్రభుత్వం రూ.16,627 కోట్ల 16వ ఆర్థిక సంఘం నిధులు కేటా యించడం పట్ల నవతరం పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు ఎస్.కె.కరీం హర్షం వ్యక్తం చేశారు. ఇందులో బేసిక్ గ్రాంట్ కింద రూ. 13,302 కోట్లు,పెర్ఫార్మెన్స్ గ్రాంట్ కింద రూ.3,225 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. 2026 - 27 ఆర్థిక సంవత్సరం నుంచి ప్రారంభించి రాబోయే ఐదేళ్ల కాలానికి ఈ నిధులు విడుదల కానున్నట్లు చెప్పారు.ఈ నిధులను గ్రామాల్లో తాగునీటి సరఫరా,పారిశు ద్ధ్యం,ఘన వ్యర్థాల నిర్వహణకు ఖర్చు చేస్తారని తెలియజేశారు.



## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరికీ 'సర్వేపల్లి రాధాకృష్ణ కిట్లు' పూర్తిస్థాయిలో అందజేయాలి: పీడీఎస్‌యూ డిమాండ్

**ఏలూరు, జూన్ 13 (ప్రజా వీక్షణం):**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరికీ ప్రభుత్వం ప్రకటించిన 'సర్వేపల్లి రాధాకృష్ణ కిట్లు' పూర్తిస్థాయిలో తక్షణమే అందజేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. శనివారం స్థానిక పీడీఎస్‌యూ కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యుడు సిహెచ్. చరణ్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు కాకి నాని మాట్లాడుతూ, పాఠశాలలు ప్రారంభమై రోజులు గడుస్తున్నా జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులకు కిట్లు పూర్తిస్థాయిలో అందలేదని ఆరోపించారు. కేవలం పాఠ్యపుస్తకాలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు.విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారికి పబ్లిసిటీ మీద ఉన్న శ్రద్ధ.. విద్యార్థులకు కిట్ల పంపిణీని పర్యవేక్షించడంలో లోపించింది. అందుకే క్షేత్రస్థాయిలో ఈ పరిస్థితి నెలకొందని కాకి నాని, జిల్లా అధ్యక్షుడు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇచ్చే మూడు జతల యూనిఫాంల కుట్టుకూలికి సంబంధించి, ఒక్కో జతకు కేవలం 40 రూపాయల చొప్పున విద్యార్థుల తల్లుల ఖాతాల్లో వేయడాన్ని పీడీఎస్‌యూ తీవ్రంగా తప్పుబట్టింది. ప్రస్తుతం మార్కెట్‌లో ఒక జత దుస్తులు కుట్టించాలంటే రూ.200 నుండి రూ.500 వరకు వసూలు చేస్తున్నారని, అలాంటప్పుడు ప్రభుత్వం ఇచ్చే రూ.40 ఏ విధంగా సరిపోతాయని నాని అధికారులను ప్రశ్నించారు. ఈ కుట్టుకూలిని కనీసం రూ.200లకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.ఏలూరు జిల్లాలో ప్రైవేట్ విద్యాసంస్థల నిబంధనల ఉల్లంఘనలపై సమావేశంలో నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.అనధికార బ్రాంచీలు: ఒకే ఒక్క బ్రాంచ్‌కు పర్మిషన్ తీసుకుని, మూడు




నాలుగు బిల్డింగులలో అనధికారికంగా తరగతులు నిర్వహిస్తున్నా మండల స్థాయి విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పాఠ్యపుస్తకాల పేరుతో ప్రైవేట్ స్కూళ్లు వేలాది రూపాయలు దోపిడీ చేస్తున్నాయని, దీనిపై అధికారులకు ఫిర్యాదులు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు.జీవో ఎంఎస్ నెంబర్ ను కచ్చితంగా, పకడ్బందీగా అమలు చేయాలని పీడీఎస్‌యూ నేతలు అధికారులను డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో పీడీఎస్‌యూ నాయకులు ఎస్.కె. రయాన్, ఎం. యశ్వంత్, సొంగ సునీల్, వై. ఆనంద్, సిహెచ్. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది..

### ఎమ్మెల్యే జిఎంఆర్

**దేవరకద్ర జూన్ 13 ప్రజా వీక్షణం**



మహిళ సాధికారతకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుంది అని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారము మున్సిపాలిటీ కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి-సోలార్ పవర్ ప్లాంట్ దేవరకద్ర శివారులో భూమిలో పూజ కార్యక్రమానికి విచ్చేసి స్థానిక ఎమ్మెల్యే భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళాల సంక్షేమం, సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రధాన లక్ష్యం అని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు.

ఈ కార్యక్రమంలో దేవరకద్ర మున్సిపల్ చైర్మన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి,దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఉప తహసిల్దార్ దీపిక,మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు కౌన్సిల్ సభ్యులు వివిధ మండలాల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ రక్తదాత దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లాకు 8 రాష్ట్ర స్థాయి అవార్డులు

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 13 (ప్రజా వీక్షణం న్యూస్)**

ప్రపంచ రక్తదాత దినోత్సవం (జూన్ 14) సందర్భంగా ప్రకటించిన రాష్ట్ర స్థాయి రక్త దాన అవార్డుల్లో హన్మకొండ జిల్లా విశేష ప్రతిభ కనబరి చింది. స్వచ్ఛందరక్తదానాన్ని ప్రోత్సహించడం, రక్తదాన శిబిరాల నిర్వహణ, అత్యధి క రక్త సేకరణ, రక్తదాతల భాగస్వామ్యం వంటి విభాగా ల్లో జిల్లాకు చెందిన సంస్థలు, అధికారులు, స్వచ్ఛంద రక్తదాతలు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ రక్తకేంద్రం కలిపి మొత్తం 8 రాష్ట్ర స్థాయి అవార్డులను సొంతం చేసుకున్నాయి.రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక రక్త సేకరణ చేసిన రక్తకేంద్రా ల విభాగంలో హనుమకొండ రెడ్ క్రాస్ రక్తకేంద్రం ద్వితీయ స్థానం సాధించడం జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. స్వచ్ఛంద రక్తదాన ఉద్య మాన్ని ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లడం, నాణ్యమైన సేవలు అందించడం, రక్త నిల్వలను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా ఈ గుర్తింపు లభించినట్లు రెడ్ క్రాస్ ప్రతినిధులు తెలిపారు.

**సంస్థలకు రాష్ట్ర స్థాయి గుర్తింపు**

స్వచ్ఛంద రక్తదాన శిబిరాల నిర్వహణలో విశేష కృషి చేసిన విద్యాసంస్థలకు రాష్ట్ర స్థాయి అవార్డులు దక్కాయి. వాటిలో ఎస్.ఆర్. యూనివర్సిటీ(హన్మకొండ), కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్) వాగ్దేవి గ్రూప్ ఆఫ్ ఇన్స్టి ట్యూషన్స్ (వరంగల్) ఉన్నాయి. యువతలో రక్తదానంపై అవగాహన కల్పిస్తూ పెద్ద ఎత్తున శిబిరాలు నిర్వహించడం ద్వారా ఈ సంస్థలు ప్రత్యేక గుర్తింపు పొందాయి. సేవా కార్యక్రమాలకు ప్రశంసలుస్వచ్ఛంద రక్తదాన శిబిరాల నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన వరంగల్ పోలీస్ కమిషనరేట్, డాఫోడిల్స్ స్కూల్ డైరెక్టర్ డా. నరేందర్ రెడ్డికి కూడా రాష్ట్ర స్థాయి అవార్డులు లభించాయి. వీరు నిర్వహించిన రక్తదాన కార్యక్రమాలు, యువతను ప్రోత్సహించిన తీరు రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు అందు కున్నాయి. వ్యక్తిగత విభాగం లో అవార్డులు అత్యధిక సార్లు రక్తదానం చేసి అనేక మంది ప్రాణాలను కాపాడ డంలో భాగస్వాము లైన జి. రామకృష్ణ, బి. శిరీష్ కుమార్ రాష్ట్ర స్థాయి అవార్డులకు ఎంపికయ్యారు. వీరి సేవలు యువతకు స్ఫూర్తిదాయక మని రెడ్ క్రాస్ అభినందిం చింది. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి అవార్డులకు ఎంపికైన సంస్థలు, అధికారులు, రక్తదాతలు, రక్తకేంద్ర సిబ్బంది స్వచ్ఛంద సేవకులను జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ అధ్యక్షురాలు చాహత్ బాజ్‌పాయ్ అభినందించారు. జిల్లాలో స్వచ్ఛంద రక్తదాన ఉద్యమాన్ని విజయవంతం చేయడంలో సహకరిస్తున్న ప్రతి రక్తదాతకు, విద్యాసంస్థ లకు, ప్రభుత్వ శాఖలకు, స్వచ్ఛంద సంస్థలకు రెడ్ క్రాస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు."రక్తదానం – మహాదానం" అని పేర్కొంటూ, ఒక యూనిట్ రక్తం ముగ్గురు రోగులకు ప్రాణాధారంగా మారగలద ని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణాలను కాపాడే మహత్త ర సేవలో భాగస్వాములు కావాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ జిల్లా శాఖ పిలుపునిచ్చింది.

# నర్సింగ్ పోస్ట్ కు దరఖాస్తు చేసుకోండి..

దేవరకద్ర జూన్ 13 ప్రజా వీక్షణం

మండలంలోనిడోకూర్ గ్రామ సమీపంలో ని కస్తూర్బా పాఠశాలలో నర్సింగ్ పోస్టుకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ అనురాధ శనివారం ఒక ప్రకటనలో కోరారు. నర్సింగ్ పోస్టు కోసం బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేసినటువంటి అభ్యర్థులు ఎవరైనా ఉంటే కస్తూర్బా పాఠశాలలో సోమవారం 3 వరకు కస్తూరి భా పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఖాజా

బాపట్ల : జూన్ 13 ( ప్రజా వీక్షణం )

ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శిగా మొహమ్మద్ ఖాజా నియమితులయ్యారు.శనివారం గుంటూరు లోని రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు బషీర్ అహమ్మద్ మొహమ్మద్ ఖాజా కు నియామక పత్రం అందించారు.ఈ సందర్భంగా మొహమ్మద్ ఖాజా మాట్లాడుతూ.....పార్టీ తన పట్ల విశ్వాసంతో తనను బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.బాపట్ల జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.అన్ని వర్గాల ప్రజల వద్దకు పార్టీని తీసుకెళ్లి ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానన్నారు.జిల్లాలో పార్టీని పటిష్ట పరిచేందుకు ముందుకు వెళతామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మౌలానా అల్తాఫ్ మురాది,జిల్లా అధ్యక్షులు షేక్.అబ్దుల్ బషీర్ తదితరులు పాల్గొన్నారు.




# చిర్రి బాలరాజు కడిగిన ముత్యంలా బయటకొస్తారు:

## టీడీపీ సీనియర్ నాయకులు కాల్నీడీ రాంబాబు

## ఎమ్మెల్యేపై వస్తున్న అవినీతి, కుటుంబ పరమైన ఆరోపణలను తిప్పికొట్టిన కాల్నీడీ రాంబాబు

టీ.నరసాపురం:జూన్ 13(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు చిర్రి బాలరాజుపై వస్తున్న అవినీతి, వ్యక్తిగత ఆరోపణలపై తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాల్నిడీ రాంబాబు తీవ్రంగా స్పందించారు. ఏలూరు జిల్లా టీ.నరసాపురం మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో (ప్రెస్ మీట్) లో కాల్నిడీ రాంబాబు మాట్లాడుతూ, ఎమ్మెల్యే బాలరాజుకు తన పూర్తి మద్దతును ప్రకటించారు.ఎమ్మెల్యే చిర్రి బాలరాజుపై కొంతమంది అగ్ర నాయకులు చేస్తున్న అవినీతి ఆరోపణలు, కుటుంబ పరమైన విమర్శలు కేవలం ఆయన్ను బ్లేమ్ చేయడానికే తప్ప మరేమి లేదని తెలుపుతూ ఈ ఆరోపణలన్నింటినీ పటాపంచలు చేస్తూ ఆయన 'కడిగిన ముత్యంలా' బయటకు వస్తారని.టిడిపి సీనియర్ నాయకులు కాల్నిడీ రాంబాబు తెలిపారు. అంతేకాకుండా పోలవరం నియోజకవర్గ అభివృద్ధి కోసం శ్రమిస్తున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజుపై కొందరు అగ్ర నాయకులు కావాలనే బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని కాల్నిడీ రాంబాబు మండిపడ్డారు. ఈ విమర్శలను, ఆరోపణలను సమర్థవంతంగా ఎదుర్కొని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఒక మంచి ప్రజా నాయకుడిగా, నియోజకవర్గానికి ఆదర్శవంతమైన ఎమ్మెల్యేగా మరింత గొప్ప గుర్తింపు




తెచ్చుకుంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.అలాగే నియోజకవర్గ ప్రజలు, పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే వెంటే ఉన్నారని, ఇలాంటి కుట్రల వల్ల ఆయన ప్రజాదరణను తగ్గించలేరని ఈ ప్రెస్ మీట్ ద్వారా స్పష్టం చేశారు.

# తాడేపల్లిగూడెంలో బీసీ కమిషన్ చైర్మన్‌కు తూర్పుకాపు సంఘం వినతిపత్రం





తాడేపల్లిగూడెం, జూన్ 12 (ప్రజావీక్షణం):

పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్యాలయంలో బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ శ్రీ రాజీవ్ రంజన్ మిశ్రా ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో ఒక ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. స్థానిక మున్సిపల్ కమిషనర్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ తామరాపు (పాక) సత్యనారాయణ, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.సమావేశం సందర్భంగా పశ్చిమగోదావరి జిల్లా బీసీ సంఘాలు, ముఖ్యంగా తణుకు పట్టణ పరిసర ప్రాంత తూర్పుకాపు సంఘ ప్రతినిధులు కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాను కలిసి ఒక వినతిపత్రాన్ని సమర్పించారు.ప్రధాన డిమాండ్లు కేంద్ర ప్రభుత్వ పరిధిలో తూర్పుకాపులకు ఓబీసీ రిజర్వేషన్లు వర్తించకపోవడం వల్ల తీవ్ర అన్యాయం జరుగుతోందని సంఘ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.ఓబీసీ సర్టిఫికెట్లు లేకపోవడం వల్ల స్థానిక తూర్పుకాపు విద్యార్థులు ఉన్నత చదువులకు, జాతీయ స్థాయి విద్యాసంస్థల్లో ప్రవేశాలకు దూరమవుతున్నారని పేర్కొన్నారు.ఉద్యోగ అవకాశాల నష్టం: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో రిజర్వేషన్ ఫలాలు అందక నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలను కోల్పోతున్నారని కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ సమస్యపై సానుకూలంగా స్పందించి, తూర్పుకాపులకు ఓబీసీ రిజర్వేషన్లు దక్కేలా తగిన చర్యలు తీసుకోవాలని, కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని తూర్పుకాపు సంఘ ప్రతినిధులు కమిషన్ చైర్మన్‌ను కోరారు.

# కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రొసీడింగ్ అందజేసిన ఎమ్మెల్యే..

దేవరకద్ర జూన్ 13 ప్రజా వీక్షణం

మండల పరిధిలోని గూరకొండ గ్రామానికి చెందిన మల్లికార్జున కుర్వ సంగం గూరకొండ కి మన మ్మెల్యే ఎ మధుసూదన్ రెడ్డి,ని ఇంతకు ముందు మాకు కమిటీ హల్ కావాలి అని అడగగా శనివారం పిలిచి మూఢ నిధుల నుండి రూపాయలు 500000 ల క్ష ల రూపాయలు మంజూరు చేసి ప్రొసీడింగ్ ఇవ్వడం జరిగింది. గూరకొండ కుర్వ సంగం వాళ్లు అందరు ఆనందం వెక్తం చేసిఎ మ్మెల్యే కి ధన్యవాదములు తెలిపారు. కుర్వ సంగం మాజీ అధ్యక్షులు మరియు ఉపాధ్యక్షులు సంగం సభ్యులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనరు దీనికి ప్రధాన పాత్ర పోసించిన గ్రామ సర్పంచ్ దాసరి చినమ్మ ఉషనప్ప గత గ్రామ పంచాయితీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కమిటీ హల్ ఇ పించినరు కుర్వ సంగం సభ్యులు సర్పంచ్ కి ధన్యవాదములు తెలిపినారు సభ్యులు అందరు ఎమ్మెల్యే ని సార్ ఐ దు లక్షలు సరిపోవు అని అడగగా మల్లీ విడత లో 500000 లక్షలు ఇస్తా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.




# భక్తుల సౌకర్యమే ధ్యేయం ..

## నేడు పెనుగంచిప్రోలులో ట్రాఫిక్ మళ్లింపులు : ఎస్ఐ అర్జున్

పెనుగంచిప్రోలు, జూన్ 13 (ప్రజావీక్షణం న్యూస్):

నిత్యం భక్తులతో కళకళలాడే ప్రముఖ పుణ్యక్షేత్రం పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయానికి రేపు (ఆదివారం) భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు స్థానిక ఎస్ఐ అర్జున్ తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సురక్షితమైన, సాఫీగా సాగే దర్శన భాగ్యాన్ని కల్పించడమే తమ ప్రథమ కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు.ఆదివారం అమలులో ఉండే ట్రాఫిక్ నియమ నిబంధనల వివరాలు ఇలా ఉన్నాయి:1. ఇసుక ట్రాక్టర్లకు 'నో ఎంట్రీ' భక్తుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు మునేరు బ్రిడ్జిపైకి ఇసుక ట్రాక్టర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని ఎస్ఐ స్పష్టం చేశారు. ట్రాక్టర్ల యజమానులు, డ్రైవర్లు పోలీసు వారికి సహకరించాలని కోరారు 2. భారీ వాహనాల రూట్ మళ్లింపుజగ్గయ్యపేట వైపు నుంచి వచ్చే ట్రాక్టర్లు, ఇతర భారీ వాహనాలన్నింటినీ బైపాస్ రోడ్డు గుండా నిర్దేశిత పార్కింగ్ ప్రదేశాల వైపునకు మళ్లించనున్నట్లు సూచించారు 3. ఖమ్మం వెళ్లే వాహనాలకు ప్రత్యేక మార్గంఖమ్మం వైపు వెళ్లే వాహనాలు బైపాస్ రోడ్డు వైపు వెళ్లకుండా, నేరుగా ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాల్సి ఉంటుంది. తిరుపతమ్మ తల్లి అంటే మాకు ఎంతో భక్తి భావం. ఆ అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడటమే మా ధ్యేయం. ఆదివారం వచ్చే భక్తులందరూ పోలీసుల సూచనలు పాటించి, అమ్మవారిని ప్రశాంతంగా దర్శించుకోవాలని అర్జున్, పెనుగంచిప్రోలు ఎస్ఐ తెలిపారు.విధి నిర్వహణలో కఠినంగా ఉంటూనే, భక్తుల పట్ల ఆప్యాయత చూపడం ఎస్ఐ అర్జున్ ప్రత్యేకత అని స్థానికులు కొనియాడుతున్నారు. అమ్మవారి క్షేత్రంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు ఆయన ప్రత్యేక చర్యలు చేపట్టారు. ప్రతిరోజూ ఇద్దరేసి చొప్పున పోలీసు సిబ్బందిని మామిడి తోటల



పరిసరాల్లో రౌండ్స్‌కు పంపిస్తూ అప్రమత్తం చేశారు. సిబ్బందిని సమర్థవంతంగా కోఆర్డినేట్ చేసుకుంటూ, భక్తిభావంతో విధి నిర్వహణ సాగిస్తున్న ఎస్ఐ అర్జున్ శైలిపై భక్తులు, స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# నూతన ఎస్ఐ ని సన్మానించిన పాత్రికేయ బృందం..

దేవరకద్ర జూన్ 13 ప్రజా వీక్షణం

ఇద్దరు కదరా మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్లో నూతన ఎస్ఐగా పదవి బాధ్యతలు చేపట్టిన భాస్కర్ రెడ్డిని, దేవరకద్ర మండల పాత్రికేయ బృందం శనివారం శాలువతో సన్మానం చేశారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసము పాత్రికేయులు కృషి చేయాలని ఆయన కోరారు. పోలీస్ వ్యవస్థకు పాత్రికేయులు ఎప్పుడు అండగా ఉంటారని ఇందులో ఎటువంటి అనుమానం లేదని పాత్రికేయులు తెలిపారు. సన్మానం చేసిన వారిలో శ్రీనివాసులు,ప్రాణేష్, రమేష్, యాకూబ్, రఘువీర్, ఎల్లప్ప, రాజేంద్ర గౌడ్, ప్రశాంత్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.




# తెల్లం గౌరయ్యకు ఘన నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

పోలవరం, జూన్ 13 (ప్రజా వీక్షణం):

దుద్దుకూరు గ్రామానికి చెందిన ప్రము ఖులు, పోలవరం మాజీ శాసన సభ్యులు తెల్లం బాలరాజు సొంత బాబాయి అయిన తెల్లం గౌరయ్య ఆకస్మికంగా పరమ పదించారు. ఈ విషయం తెలు సుకున్న మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు శనివారం గౌరయ్య నివాసానికి చేరుకుని ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందష ర్భంగా గౌరయ్య పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించిన బాల రాజు, ఆయన ఆత్మకు సద్గతులు కలగాలని భగవంతుడిని ప్రార్థిం చారు. అనంతరం తీవ్ర విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చుతూ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.గౌరయ్య మరణం వారి కుటుంబానికి మరియు గ్రామస్తులకు తీరని లోటని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కష్టసమయంలో కుటుంబ సభ్యులందరికీ భగవంతుడు ధైర్యాన్ని, గుండె నిబ్బరాన్ని ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. బాలరాజు వెంట పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రముఖులు తరలివచ్చి గౌరయ్యకు నివాళులు అర్పించారు.



# విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్యాసంస్థలు కృషి చేయాలి

: ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

-పల్లోటి స్కూల్స్‌లో ఘనంగా 'తలిత క్యూమీ' కార్యక్రమం -పెద్ద ఎత్తున హాజరైన కూటమి నాయకులు, తల్లిదండ్రులు






**నందిగామ, జూన్ 13 (ప్రజావీక్షణం న్యూస్):**

విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా, వారి సమగ్ర అభివృద్ధికి విద్యాసంస్థలు ప్రత్యేక కృషి చేయాలని నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పిలుపునిచ్చారు. నందిగామ పట్టణంలోని పల్లోటి స్కూల్స్‌లో శనివారం యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన "తలిత క్యూమీ ఉన్నాలీ" కార్యక్రమం లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమ ప్రతిభను నిరంతరం మెరుగు పరుచుకుంటూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను అలవరచు కున్నప్పుడే ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడతారని ఆమె పేర్కొన్నారు.

**"భవిష్యత్తు తరాలను సరైన మార్గంలో తీర్చిదిద్దడంలో విద్యాసంస్థల పాత్ర ఎంతో కీలకమైనది. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను బయటకు తీస్తూ, వారిలో నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించేలా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం నిజంగా అభినందనీయం."--- తంగిరాల సౌమ్య, ఎమ్మెల్యే, నందిగామ.**

అనంతరం స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శించిన వివిధ కార్యక్రమాలను, వారి ప్రతిభను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించి వినూత్నంగా రాణిస్తున్న విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. వారి భవిష్యత్తు మరింత ఉన్నతంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పల్లోటి స్కూల్స్ యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెల్లం గౌరయ్యకు ఘన నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

**పోలవరం, జూన్ 13 (ప్రజా వీక్షణం):**



దుద్దుకూరు గ్రామానికి చెందిన ప్రము ఖులు, పోలవరం మాజీ శాసన సభ్యులు తెల్లం బాలరాజు సొంత బాబాయి అయిన తెల్లం గౌరయ్య ఆకస్మికంగా పరమ పదించారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు శనివారం గౌరయ్య నివాసానికి చేరుకుని ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందష ర్భంగా గౌరయ్య పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించిన బాల రాజు, ఆయన ఆత్మకు సద్గతులు కలగాలని భగవంతుడిని ప్రార్థిం చారు. అనంతరం తీవ్ర విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చుతూ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గౌరయ్య మరణం వారి కుటుంబానికి మరియు గ్రామస్తులకు తీరని లోటని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కష్టసమయంలో కుటుంబ సభ్యులందరికీ భగవంతుడు ధైర్యాన్ని, గుండె నిబ్బరాన్ని ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. బాలరాజు వెంట పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రముఖులు తరలివచ్చి గౌరయ్యకు నివాళు లు అర్పించారు.

# దాడి చేసి డబ్బులు వసూలు చేసిన ఇద్దరు నిందితులకు రిమాండ్

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 13 (ప్రజా వీక్షణం న్యూస్)**

హన్మకొండ జిల్లా హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ యువకుడిపై దాడి చేసి బల వంతంగా నగదు వసూలు చేసిన కేసులో ఇద్దరు నింది తులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించా రు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పెంబర్తి గ్రామానికి చెందిన ఇనుగాల కల్యాణ్ రెడ్డి (27), డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల 9వ తేదీ సాయంత్రం ముచ్చ ర్ల గ్రామ శివారులోని ఓ రైస్ మిల్లు వద్ద ఉండగా,ముచ్చర్ల గ్రామానికి చెందిన మట్టెడ సంతోష్ అలియాస్ చంటి (28), గుండ్ల సింగారం గ్రామానికి చెందిన నక్క రాము (27) అతడిని అడ్డగించారు. "మీరు వివాహం చేసుకున్నారు. మాకు దావత్ కోసం రూ. 500 ఇవ్వాలి" అంటూ నిందితులు డబ్బులు డిమాండ్ చేశారు. దీనికి బాధితుడు నిరాకరించడం తో అతనిపై దాడి చేసి భయ భ్రాంతులకు గురిచేశారు. అతని వద్ద నుంచి బలవం తంగా రూ.500 నగదు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అలాగే అతని మొబైల్ ఫోన్‌ను లాక్కు నేందుకు ప్రయత్నించినట్లు పేర్కొన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన హసన్ పర్తి పోలీసులు, ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్ పర్యవేక్షణలో ఎస్ఐ పి. గోవర్ధన్ నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ చేసిన ఇద్దరు నిందితులను శనివారం కోర్టులో హాజరు పరచగా, న్యాయస్థానం వారికి రిమాండ్ విధించడం తో జైలుకు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.




# కూటమి పటిష్టత కోసం కృషి చేస్తున్నా

## సీనియర్ రాజకీయ నాయకుడు తోట గోపి

**తాడేపల్లిగూడెం ప్రతినిది జూన్ 13 (ప్రజా వీక్షణం)**

కూటమి పటిష్టత కోసం తాను నిస్వార్థంగా కృషి చేస్తున్నానని, లేనిపోని అసత్య ప్రచారాలు చేయటం తగదని సీనియర్ రాజకీయ నాయకుడు తోట గోపి హితవుపలికారు. స్థానిక సుబ్బారావు పేటలోని ఆయన నివాసంలో శనివారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తోట గోపి మాట్లాడుతూ ఎమ్మెల్యే బోలిశెట్టి శ్రీనివాస్ సమర్థవంతమైన పరిపాలన సాగిస్తుండటంతో నియోజకవర్గ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గత రెండేళ్లలో ప్రభుత్వ పథకాలే కాకుండా తన సొంత నిధులు కోట్లాది రూపాయలు వెచ్చించి ఆర్థిక సహకారాలు అందిస్తూ ప్రజల హృదయాలలో ఆపద్బాంధవుడిగా ఎమ్మెల్యే నిలిచిపోయారని ప్రశంసించారు. తాడేపల్లి గూడెం నియోజకవర్గ చరిత్రలో గతంలో ఎన్నడూ లేనివిధంగా సుపరిపాలన, ధార్మిక, సంక్షేమ కార్యక్రమాలను బొలిశెట్టి శ్రీనివాస్ అమలు చేస్తున్నారని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతుగా సహకారం అందిస్తున్నానని, తనకు గాని, తన కుటుంబానికి గాని రాజకీయ పదవులు అవసరం లేదన్నారు. గత ఎమ్మెల్యే అవినీతి, అక్రమ పాలన నుంచి నియోజకవర్గ ప్రజలకు విముక్తి కలిగించిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ నీతివంతమైన పాలన అందిస్తున్నారని స్లాఘించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎంతో చిత్తశుద్ధితో, అంకితభావంతో పనిచేస్తున్న ఎమ్మెల్యేకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని కోరారు. షాడో అంటూ అసూయతో ఏవేవో అబద్ధాలు సృష్టించి ప్రచారం చేయడం తగదన్నారు. కూటమిలో ఉన్న నాయకులందరూ కూటమి ధర్మాన్ని పాటించాలని హితవు పలికారు. కూటమి పటిష్టతకు నాయకులు మరింతగా కృషి చేయాలని ఆయన వివరించారు.



# మూడో ఏడాదిలోకి అడుగుపెట్టిన కూటమి ప్రభుత్వం:

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి రవి

**టి. నర్సాపురం, జూన్ 13:(ప్రజా వీక్షణం)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండేళ్ల పాలన పూర్తి చేసుకుని, మూడో సంవ త్సరం లోకి అడుగుపెట్టిందని తెలుగు దేశం పార్టీ (టిడిపి) రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి రవి అన్నారు. ఏలూరు జిల్లా పోలవరం నియోజక వర్గం టీ. నర్సాపురం మండ లంలో మీడి యాతో ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి రవి మాట్లా డుతూ, గత రెండేళ్లుగా కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, సంక్షేమం మరియు అభివృద్ధిని రెండు కళ్లుగా చేసుకుని ముందుకు సాగు తోందని కొనియాడారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరియు మంత్రి నారా లోకేష్‌లు రాష్ట్ర ప్రగతికి సరికొత్త దిశానిర్దేశం చేస్తున్నారని రవి పేర్కొన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతం కోసం పవన్ కళ్యాణ్ తీసుకుంటున్న నిర్ణయాలు క్షేత్రస్థాయిలో అద్భుతమైన మార్పులు తెస్తున్నాయని చెప్పారు. అంతేకాకుండా యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా, పరిశ్రమల స్థాపన మరియు విద్యా రంగంలో లోకేష్ విప్లవాత్మక మార్పులు ప్రవేశపెడుతున్నారని కొనియాడారు. చంద్రబాబు నాయుడు అనుభవం, పవన్ కళ్యాణ్ ఆలోచన, నారా లోకేష్ యువ నాయకత్వం కలిసి రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలుపుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. మూడో ఏడాదిలో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల ముందుకు వెళ్తాం అంటూ కొండపల్లి రవి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తెలిపారు.



# ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా శశి ఇంజనీరింగ్ కళాశాలకు అవార్డు

**తాడేపల్లిగూడెం ప్రతినిది జూన్ 13 (ప్రజా వీక్షణం)**

ప్రపంచ రక్తదాతల దినోత్సవం--2026 సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, పశ్చిమ గోదావరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక శశి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇంజనీరింగ్ కళాశాలకు ఉత్తమ ఇంజనీరింగ్ కళాశాలగా ప్రశంసా పత్రం, మరియు ప్రత్యేక గుర్తింపు అవార్డు దక్కాయి. జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన కార్యక్రమంలో పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా కళాశాల ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి షేక్ సల్మాన్ భాష అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. స్వచ్ఛంద రక్తదాన శిబిరాల నిర్వహణ, రక్తదానంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం, అవసరమైన సమయంలో రక్తదాతలను సమీకరించడం ద్వారా ప్రాణాలను కాపాడే సేవా కార్యక్రమాల్లో విశేష కృషి చేసినందుకు ఈ గుర్తింపు లభించిందని తెలిపారు. కళాశాల వైస్ చైర్మన్ మేకా నరేంద్ర కృష్ణ, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మహమ్మద్ ఇస్మాయిల్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థుల సహకారంతో నిర్వహించిన రక్తదాన కార్యక్రమాల ఫలితంగానే ఈ గౌరవం లభించిందని ఎన్ఎస్-ఎస్ కార్యక్రమ అధికారి షేక్ సల్మాన్ భాష తెలిపారు. భవిష్యత్తులో కూడా రక్తదానంపై అవగాహన పెంపొందించి మరింత మంది యువతను రక్తదానానికి ప్రోత్సహిస్తామని వివరించారు.




# కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త వడ్డీ రఘురాం నాయుడు

**తాడేపల్లిగూడెం ప్రతినిది జూన్ 13 (ప్రజా వీక్షణం)**

తాడేపల్లిగూడెం నియోజకవర్గంలోని పెంటపాడు మండలం పెంటపాడు గ్రామానికి చెందిన వెలగల లింగారెడ్డి మాతృమూర్తి ఆదిలక్ష్మి, అదే గ్రామానికి చెందిన డాక్టర్ ప్రకాష్ ఇటీవల కాలం చేశారు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపి నియోజకవర్గ సమన్వయకర్త వడ్డీ రఘురాం నాయుడు శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పటంతోపాటు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ముందుగా ఇదే గ్రామానికి చెందిన నల్లమిల్లి అప్పిరెడ్డి కాలికి గాయం కావటంతో ఆయనను, అలాగే కొవ్వూరి ప్రసాద్ రెడ్డి, ఉండరాజవరపు గోపి అనారోగ్యానికి గురయ్యారని తెలుసుకుని వడ్డీ రఘురాం నాయుడు వారిళ్లకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆ దేవుని దయతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్య ఖర్చులు నిమిత్తం గోపికి రూ 10 వేలు ఆర్థిక సహకారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాకరాజు సతీష్, మారంపూడి యేసుదాసు, దారపురెడ్డి శ్రీనివాసరావు, కలిశెట్టి తాతారావు, గొర్రెల శ్రీనివాసరావు, నల్లమిల్లి విజయ్ రెడ్డి, కృపావరం తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం కల్పిస్తాం

## వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త వడ్డీ రఘురాం

**తాడేపల్లిగూడెం ప్రతినిది జూన్ 13 (ప్రజా వీక్షణం)**

పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం కల్పిస్తామని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త వడ్డీ రఘురాం నాయుడు తెలిపారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలోని పెంటపాడు మండలంలోని పత్తిపాడు గ్రామానికి చెందిన రాపాక సురేంద్ర తెలుగుదేశం పార్టీని వీడి వడ్డీ రఘురామ్ నాయుడు సమక్షంలో వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. వడ్డీ రఘురాం పార్టీ కండువాను కప్పి సురేంద్రను పార్టీలోకి ఆహ్వానించారు. స్థానిక సవిత్రుపేటలోని వైకాపా కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వడ్డీ రఘురాం నాయుడు మాట్లాడుతూ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేయటమే లక్ష్యంగా పార్టీని నియోజకవర్గంలో క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని సూచించారు. చేస్తున్నామని చెప్పారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసిన తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మాకరాజు సతీష్, గొర్రెల శ్రీనివాసరావు, దారపురెడ్డి శ్రీనివాసరావు, కలిశెట్టి తాతారావు, అనిల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలను జయప్రదం చేయండి...

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జూన్ 13 (ప్రజా వీక్షణం న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ప్రథమ మహాసభలను జయప్రదం చేయండి.విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేసి పాత ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ డిమాండ్ కాగజ్ నగర్ మండల కేంద్రంలోని చింతగూడ కోయావాగుల గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం అమలు చేయడానికి ప్రయత్నిస్తున్న విబిజి రాంజీ చట్టాన్ని వెంటనే రద్దు చేసి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పాత విధానంలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. కొత్త చట్టం అమలుతో గ్రామీణ ప్రాంతాల్లో పనుల లభ్యత తగ్గి, వ్యవసాయ కార్మికులు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రస్తుత నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా ఉపాధి హామీ కూలీలకు రోజుకు కనీసం రూ.600 కూలి చెల్లించాలని, కేంద్ర ప్రభుత్వం గతంలో మాదిరిగానే 90 శాతం నిధులను నేరుగా విడుదల చేయాలని కోరారు. కూలీలను ఇబ్బందులకు గురిచేస్తున్న రోజుకు రెండుసార్లు ఫోటోలు తీసే విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ఉపాధి హామీ పనిస్థలాల్లో తాగునీరు, టెంట్లు, ప్రథమ చికిత్స వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ నెల 16వ తేదీన కాగజ్‌నగర్ పట్టణంలోని విశ్రాంతి ఉద్యోగుల భవనంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రథమ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని వ్యవసాయ కార్మికులు, ఉపాధి హామీ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పురుషోత్తం, బొర్కుట్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు

## పార్కుల ద్వారా వేలాదిమందికి ఉద్యోగాలు

### మంత్రి టీజీ భరత్ గుప్తా వ్యాఖ్య

**కర్నూలు,జూన్13(ప్రజా వీక్షణం):**

ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని ఏపీ మంత్రి టీజీ భరత్ గుప్తా వ్యాఖ్యానించారు. ఈ పార్కుల ద్వారా వేలాదిమందికి ఉద్యోగాలు దక్కుతాయని పేర్కొన్నారు. ఈరోజు(శనివారం) మంత్రి భరత్ కర్నూల్‌లో పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. 19 కంపెనీల్లో 1460 ఉద్యోగాలకు జాబ్‌మేళా నిర్వహించామని తెలిపారు. ఒక్కరికి ఉద్యోగం వస్తే ఆ కుటుంబం అంతా సంతోషంగా ఉంటుందని చెప్పుకొచ్చారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్‌మేళా నిర్వహిస్తామని మంత్రి భరత్ వివరించారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలో ఉద్యోగాలు సృష్టించేందుకు కష్టపడుతున్నామని చెప్పుకొచ్చారు. ఓర్వకల్లుకు గతంలో ఎప్పుడు లేనంతగా కంపెనీలను తీసుకువస్తున్నామని తెలిపారు. రిలయన్స్, అగస్త్య కంపెనీలను కర్నూలుకు తీసుకువచ్చామని ప్రస్తావించారు. జైరాజ్ ఇస్పాత్ స్టీల్ కంపెనీ మరో రూ.6 వేల కోట్ల పెట్టుబడిని పెడుతోందని వెల్లడించారు. సీఎం చంద్రబాబు ఆలోచనలు అమలైతే ప్రపంచంలోనే ఏపీ మొదటి స్థానంలో ఉంటుందని ఉద్ఘాటించారు. ఇప్పటికే దేశంలోకి వచ్చే 25 శాతం పెట్టుబడులు ఏపీకి వస్తున్నాయని మంత్రి భరత్ పేర్కొన్నారు.

# షాదీముబారక్‌లో అక్రమాలు

## ఆరుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్,జూన్13(ప్రజా వీక్షణం):**

షాదీ ముబారక్ పథకంలో అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలపై రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సహా ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. బండ్లగూడ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కిరణ్, ఇత్తేమాద్, అక్బర్, ముషారఫ్, సర్ఫరాజ్, జఫ్ఫార్‌లు అరెస్టైన వారిలో ఉన్నారు. షాదీ ముబారక్ పథకంలో వీరు రూ.30 లక్షల మేర కాజేశారు. ఐదుగురు నిందితులు.. నకిలీ డాక్యుమెంట్లు, ఆధార్ కార్డులు సృష్టించి ఈ స్కీమ్‌కు తప్పుడు దరఖాస్తులు సమర్పించారు. ఆర్ఐ అశోక్‌కిరణ్ కమీషన్ తీసుకుని ఈ దరఖాస్తులను ప్రాసెస్ చేశారు. రాజేంద్రనగర్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఈ అక్రమాలను గుర్తించారు. నిందితులను అత్తాపూర్ పోలీసులకు అప్పగించారు.

# ప్రకృతి పరిరక్షణే లక్ష్యంగా జేఎన్‌టీయూహెచ్‌లో మొక్కలు నాటిన విద్యార్థులు

**హైదరాబాద్ ప్రజా వీక్షణం**

జేఎన్‌టీయూహెచ్: ప్రధాన మంత్రి సూచనల మేరకు ప్రకృతి పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, పర్యావరణ సమతుల్యతను కాపాడడం లక్ష్యంగా ప్రాష్ట్రణ స్కాలర్ చల్ల రామకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో జేఎన్‌టీయూహెచ్ క్యాంపస్‌లో మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి జేఎన్‌టీయూహెచ్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. ఎల్.సైదా నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు.

# కేయూ హాస్టల్ అవినీతి ఆరోపణలపై విచారణ జరిపించాలి–ఏబీవీపీ

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 13 (ప్రజా వీక్షణం న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం హాస్టల్ నిధుల్లో జరిగినట్లు ఆరోపణలు ఉన్న అవకతవకలపై సమగ్ర విచారణ జరి పించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు డిమాండ్ చేశారు. శనివారం కేయూ విశ్రాంత భవనంలో నిర్వ హించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ హాస్టల్ డైరెక్టర్ డాక్టర్ ఎల్.పి. రాజ్ కుమార్ హయాంలో టెండర్ ప్రక్రియ లేకుండా హాస్టల్ నిర్వహణ చేపట్టడం వల్ల కోట్ల రూపాయల నష్టం జరిగిందని ఆరోపించారు. ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న వారందరిపై చర్యలు తీసుకోవడంతో పాటు పేద విద్యార్థుల సొమ్మును తిరిగి చెల్లించాలని కోరారు. వీసీ నిర్లక్ష్య వైఖరి కారణంగా యూనివర్సిటీలో పలు అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయని, కమిటీలు ఏర్పాటు చేయడానికే పరి మితమవుతున్నారని విమర్శించారు. హాస్టల్ అవినీతి ఆరోపణలపై ఏసీబీ, విజిలెన్స్ శాఖలతో విచారణ జరిపించి బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించా రు. ఈ సమావేశంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జూపల్లి




దీపిక, కేయూ ఏబీవీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ నిమ్మల రాజేష్, మేకల జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ కందుకూరి సంజీవ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 13 (ప్రజా వీక్షణం న్యూస్)**

హనుమకొండ జిల్లా ప్రెస్ క్లబ్ ఈసీ సభ్యుడు, సీనియర్ జర్నలిస్ట్ కందుకూరి సంజీవ్ తల్లి కందుకూరి సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు శనివారం వారి నివాసానికి వెళ్లి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సమ్మక్క చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే, కందుకూరి సంజీవ్ కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ కష్ట సమయంలో మనో ధైర్యంతో ఉండాలని సూచిం చారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు, స్థానికులు తది తరులు పాల్గొన్నారు.





# బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి డీఎంహెచ్‌వో డాక్టర్ రాంకుమార్

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 13 (ప్రజా వీక్షణం న్యూస్)**

ప్రతి ఉద్యోగి తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వ హిస్తూ, ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు అందేలా కృషి చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్.డి. రాంకుమార్ సూచించారు. శనివారం బాలసముద్రం, వడ్డెర కాలనీ, వడ్డేపల్లి మిడిదొడ్డి కాలనీ అంగన్‌వాడీ కేంద్రాలు, ఎస్ బిహెచ్ కాలనీలో నిర్వహిస్తు న్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాలను, వడ్డేపల్లి పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వ్యాక్సిన్ నిల్వలు, భద్రతా ప్రమాణా లు, రికార్డుల నిర్వహణను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. మాతా– శిశు సంరక్షణ కార్డుల్లో వివరాలు సక్రమంగా నమోదు చేయాలని, అర్హులందరికీ టీకాలు అందేలా చర్యలు తీసుకోవా లని ఆదేశించారు. అనంతరం వడ్డేపల్లి పట్టణ ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవల పురోగతిని సమీక్షించారు. ఈ కార్య క్రమంలో వడ్డేపల్లి వైద్యాధి కారి డాక్టర్ మాలిక, బోడ గుట్ట వైద్యాధికారి డాక్టర్ సృజన పాల్గొన్నారు.





# భూ బాధితులకు న్యాయం చేయాలి డీఎస్‌యూ డిమాండ్

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 13 (ప్రజా వీక్షణం న్యూస్)**

వికారాబాద్ జిల్లా పరిగి మండలం కడ్లాపూర్ గ్రామం లో భూ బాధితుల సమస్యల పరిష్కారం కోసం గ్రామ సర్పంచ్ పులిందర్ ఆధ్వర్యం లో కొనసాగుతున్న ఆమరణ నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపేందుకు వెళ్తున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ విశారదన్ మహరాజ్‌ను పోలీసులు గృహనిర్బంధం చేయడాన్ని ధర్మ స్టూడెంట్స్ యూనియన్ (డీఎస్‌యూ) తీవ్రంగా ఖండించింది.ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీలో డీఎస్‌యూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వ హించారు. భూ బాధితులకు వెంటనే న్యాయం చేయాల ని, ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ ఉద్యమ నాయ కులను గృహనిర్బంధం చేయడం తగదని పేర్కొ న్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి భూ బాధితుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌యూ కాకతీయ యూనివర్సిటీ కన్వీనర్ పెండెల రాకేష్ (ధర్మ), రాజు, శ్రావణ్ కుమార్, ఉదయ్, నవీన్, అజయ్, శ్రీనివాస్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




# గీత కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలి

### -కేసరి అంజనేయులు గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ) డిమాండ్..

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జూన్ 13 (ప్రజా వీక్షణం న్యూస్)**



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా గోలేటి గీత వృత్తి నిర్వహణలో భాగంగా ప్రతిరోజూ ప్రాణాలను పణంగా పెట్టి తాటి, ఈత చెట్లు ఎక్కుతున్న గీత కార్మికులు వరుస ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతుండటం అత్యంత బాధాకరమని గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేసరి అంజనేయులు గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల కరీంనగర్ జిల్లా రేకుర్తి గ్రామానికి చెందిన కొత్తపల్లి వెంకటేష్ గౌడ్ తాటి చెట్టు ఎక్కి దిగుతున్న సమయంలో ప్రమాదవశాత్తు కిందపడి అక్కడికక్కడే మృతి చెందడం గీత కార్మికుల దయనీయ పరిస్థితికి నిదర్శనమని పేర్కొన్నారు. వెంకటేష్ గౌడ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గీత కార్మికుల ప్రమాద మరణాల ఎక్స్‌గ్రేషియాను 5 లక్షల నుండి 10 లక్షలకు రూపాయలు పెంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. అయితే ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఆ హామీ అమలు కాలేదని విమర్శించారు. అంతేకాకుండా గీత కార్మికులకు సేఫ్టీ మోకులు, ఆధునిక భద్రతా పరికరాలు, ఏజెన్సీ ప్రాంతాల్లో లైసెన్సుల పునరుద్ధరణ, ప్రమాద బీమా, సంక్షేమ పథకాలు వంటి అనేక హామీలు ఇచ్చి ప్రభుత్వం విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి సంవత్సరం గీత కార్మికులు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నప్పటికీ ప్రభుత్వాలు శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టకపోవడం అత్యంత విచారకరమన్నారు. గీత వృత్తిని కాపాడాలంటే కార్మికుల ప్రాణాలను కాపాడాలని స్పష్టం చేశారు. ప్రధాన డిమాండ్లు:ప్రమాదంలో మృతి చెందిన వెంకటేష్ గౌడ్ కుటుంబానికి వెంటనే ?10 లక్షల ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయాలి.గీత కార్మికులందరికీ ప్రమాద బీమా అమలు చేయాలి.చెట్లు ఎక్కడానికి ఆధునిక సేఫ్టీ మోకులు, భద్రతా పరికరాలు ఉచితంగా అందించాలి.ప్రమాదాల్లో గాయపడిన గీత కార్మికులకు పూర్తి ఉచిత వైద్య సహాయం అందించాలి.గీత కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలి.ఏజెన్సీ ప్రాంతాల్లో గీత కార్మికుల లైసెన్సులను వెంటనే పునరుద్ధరించాలి. కల్లుగీత కార్పొరేషన్‌ను బలోపేతం చేసి కార్మిక కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలి. ఈ సందర్భంగా కేసరి అంజనేయులు గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికుల ప్రాణాలకు విలువ ఇవ్వాలి. హామీలు ఇచ్చి మర్చిపోవడం కాదు, వెంటనే అమలు చేయాలి. గీత కార్మికుల హక్కులు సాధించేవరకు మోకు దెబ్బ పోరాటం ఆగదు. గౌడ జాతి ఐక్యతే మన బలం.అని పేర్కొన్నారు.

## సంపాదకీయం

# ఎల్‌నినో కార్యాచరణ ఏదీ ?

ఎల్‌నినో హెచ్చరికల నేపథ్యంలో పాలకులు అప్రమత్తం కావాల్సి ఉంది. ముఖ్యంగా సాగు, తాగునీరుతో పాటు, వ్యవసాయ విధానంపై ప్రణాళికలు ఇప్పటికే సిద్ధం కావాల్సి ఉండగా అంలాంటిదేమి కనిపించడం లేదు. ఇప్పుడు దీని ప్రభావంతో భారతదేశానికి కరువు కాలం కమ్ముకొస్తుంది. దీనిపై ప్రజలను రైతులను అప్రమత్తం చేయడంతో పాటు, కార్యాచరణకు సిద్ధం కావాల్సి ఉంది. నైరుతి రుతు పవనాల రాకతో వర్షాలు పడతాయి.. వ్యవసాయం బాగుంటుందని ఆశిస్తున్న రైతులకు ఇది అశనిపాతం లాంటిదే. ఎల్ నినో వచ్చేసిందని.. ఈ రుతు పవనాల సమయంలో అది మరింత బలపడుతుందని భాతర వాతావరణ శాఖ అధికారికంగా ప్రకటించింది. ఇదే సమయంలో ఎల్ నినో ప్రారంభం అయినట్లు జపాన్ వాతావరణ సంస్థ జూన్ 11వ తేదీన అధికారికంగా ప్రకటించటం విశేషం. పసిఫిక్ సముద్రం ఉపరితల ఉష్ణోగ్రతలు పెరగటాన్ని ఎల్ నినో అంటారు. సముద్ర ఉపరితల జలాల ఉష్ణోగ్రత సహజంగా 3.4 డిగ్రీలుగా ఉంటుంది. ఇప్పుడు అది పాయింట్ 5 శాతం పెరిగింది. అంటే సముద్రం నీరు ఉండాల్సిన వేడి కంటే అధిక వేడిగా ఉన్నాయి. దీన్ని ఎల్‌నినో అంటారు. జూన్ నుంచి ఆగస్ట్ మధ్య కాలంలో ఎల్‌నినో మరింత బలపడుతుందని వాతావరణ శాఖ వెల్లడించింది. జూలై మధ్య నుంచి తూర్పు పసిఫిక్ అంతటా విస్తరిస్తుందని.. ఇదంతా రుతు పవనాల కాలంలోనే జరుగుతుందని వాతావరణ శాఖ నివేదిక స్పష్టం చేస్తుంది. సహజంగా నైరుతి రుతు పవనాల సీజన్ లో చల్లటి వాతావరణంతోపాటు నికరంగా వర్షాలు పడతాయి. ఎల్‌నినో ప్రభావంతో సముద్రం నీరు వేడెక్కటం వల్ల సముద్రం నుంచి భూమిపైకి వేడి గాలులు వీస్తాయి. భూమిపై ఎక్కువగా పొడి వాతావరణం ఉంటుంది. ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. వర్షపాతం తక్కువగా ఉంటుంది. దీంతో కరువు వస్తుంది. దీనికితోడు అక్కడక్కడ కుండపోత వర్షాలు ఉంటాయి. క్లౌడ్ బరస్టులు ఉంటాయి. దీని వల్ల విపత్తులు వచ్చే ప్రమాదం ఉంది. వర్షాలు తక్కువగా ఉండటం వల్ల నీళ్ల కొరత ఏర్పడుతుంది. మంచి నీళ్లకు.. సాగునీటికి ఇబ్బందులు తలెత్తుతాయి. వ్యవసాయానికి అవసరం అయిన నీళ్లు లేక పంటలు పండవు. ఆదాయం లేక రైతులు, రైతు కూలీలకు ఇబ్బంది వస్తుంది. ఎల్‌నినో అధికారంగా ప్రారంభం అయిన భారత వాతావరణ శాఖ ప్రకటనతో ప్రభుత్వాలు, ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. రైతులు పంటలు సాగు చేసే విషయంలో అప్రమత్తంగా ఉండాలి. అన్నింటికి మించి పంటలకు సంబంధించి ఆరుతడి పంటలకు రైతులను ప్రోత్సాహించాలి. సాగునీటి లభ్యత తక్కువగా ఉంటుంది కాబట్టి, వరి లాంటి పంటలకు రైతులు దూరంగా ఉండాలి. మనకున్న వనరులను దృష్టిలో పెట్టుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కార్యాచరణ సిద్ధం చేయాలి. ఎల్‌నినోకు కారణం ఓ రకంగా చెప్పాలంటే పర్యావరణ విధ్వంసమే. మన చేజేతులా పర్యావరణ విధ్వంసానికి పాల్పడిన పాపానికి విపరీత వాతావరణ పరిస్థితులు ఎదుర్కోబోతున్నాం. వాతావరణ మార్పు, పర్యావరణ వ్యవస్థ నష్టం, భూమి ఎడారీకరణ వంటి తీవ్రమైన పరిణామాలతో మానవ-ప్రేరిత పర్యావరణ నష్టం పెరుగుతుంది. పర్యావరణాన్ని పరిరక్షించడం, భూమి మరియు ప్రకృతిని వాటి సహజ స్థితికి పునరుద్ధరించడం ఇప్పుడు అంరి తక్షణ కర్తవ్యం కావాలి. భూమిని రక్షించడానికి, పునరుద్ధరించడానికి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. పర్యావరణ విధ్వంసం నిరంతరంగా సాగడంవ వల్ల మన భూమి భవిష్యత్తు ప్రమాదంలో పడింది. ఎడారీకరణ, భూమి క్షీణత, కరువు అనేది మన కాలంలోని అత్యంత ముఖ్యమైన పర్యావరణ సవాళ్లలో ఒకటి. ఇటీవలే జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకున్నాం. అయినా మనలో మార్పు కానరావడం లేదు. చెరువులను మింగేస్తున్నాం. ప్లాస్టిక్ భూతాన్ని భూమిపైకి వదిలేస్తున్నాం. మన పర్యావరణాన్ని రక్షించడానికి ప్రపంచవ్యాప్త అవగాహన, కార్యాచరణను ప్రోత్సహించడానికి మాటలతో సరిపెడుతున్నాం. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పర్యావరణంపై దృష్టి సారించి, ఏటా చర్యలు తీసుకుని ఉంటే ఇలాంటి ఎల్‌నినో ప్రభఆవాలు వచ్చే వచ్చేవి కావు. ఇప్పటికైనా మనమంతా భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ, కరువును తట్టుకునే శక్తి, పద్ధతులపై దృష్టి సారించాలి. మన భవిష్యత్తు, మన తరం, భూమి పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వాలు ఆ వైపు కార్యాచరణను రూపొందించి కచ్చితంగా అమలు చేయాలి. పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రేమికులు, సైన్సు సంస్థలు ఎల్‌నినో దుష్ఫలితాలపై విస్తృతంగా ప్రచారంనిర్వహించాలి. ప్రజలకు అవగాహన కల్పించాలి. ముఖ్యంగా యువతను ఈ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలి. ద ఈ నిని ప్రజా ఉద్యమంగా దిశా నిర్దేశం చేయాలి. అన్ని పర్యావరణ పరిరక్షణ సంస్థలు, వ్యక్తులు ఒక ఉద్యమంలా ఐక్యంగా పనిచేయడం ద్వారా ధరిత్రిని కాపాడుకోవాలి. ఈ క్రమంలో తక్షణంగా ప్రస్తుత విపత్తును తట్టుకునే కార్యాచరణకు రంగం సిద్ధం చేయాలి. కేంద్రం తక్షణమే రాష్ట్రాలతో సంప్రతింపులు జరిపి వ్యవసాయ స ంక్షోభ నివారణకు చర్యలు తీసుకోవాలి. తాగునీటి సమస్యపైనా చర్చించాలి.

# దానాలలో కెల్లా రక్త దానం మిన్న” రక్తదానం

ప్రాణదానం తో సమానం. అత్యవసర సమయాలలో శస్త్రచికిత్స సమయంలో రక్తం అవసరం ఉంటుంది. నిత్యం రోడ్డు ప్రమాదాలు జరిగిన సంఘటనలో గాయపడిన వారికి సకాలంలో రక్తం అందక చనిపోయిన వారు అధిక సంఖ్యలో ఉంటున్నారు. ప్రతి సంవత్సరం జూన్ 14వ తేదీన ప్రపంచ రక్త దాతల దినోత్సవంగా జరుపుకుంటారు. రక్త వర్గాలను కార్ల ల్యాండ్ స్టీనర్ కనుగొన్నారు 1975 సంవస్సరము లో స్వరూప కృష్ణన్,డా.జె.జి.జొలిల చొరవతో ఈ రక్త దాన దినోత్సవం ప్రారంభం అయినది. రక్త దానం చేయాలని ప్రోత్సహిస్తూ రక్త దానం ఆవశ్యకతను తెలియ పరచడం రక్తదాన దినోత్సవం ప్రాముఖ్యత గా చెప్పవచ్చు.నేటికీ గ్రామీణ ప్రాంతాలలో రక్తదానంపై ప్రజలకు యువతకు అవగాహన లేదు. రక్త దానం చేస్తే నీరసించి పోతామని, బలహీనపడి పోతామని అపోహ ప్రజల్లో బలంగా ఉంది. వివిధ స్వచ్ఛంద సంస్థలు, రెడ్క్రాస్ లాంటివి గ్రామాల్లో ,పట్టణాల్లో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్తంని సేకరిస్తున్నారు. ముఖ్యంగా యువత మాత్రం రక్తదానం అంటేనే రెండు అడుగులు వెనక్కి వేస్తున్నారు. ఒకవేళ స్వచ్ఛందంగా రక్తదానం చేసే వారికి ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థల నుండి ప్రోత్సాహం లేకపోవడంచే రక్తదానం చేయడానికి అనేకమంది వెనుకంజ వేస్తున్న సంఘటనలు కోకొల్లలు.. రక్త దానము ఎవరు చేయవచ్చు; ప్రతి ఆరోగ్యవంతుడి లో సుమారు 5 నుండి 6 లీటర్ల రక్తం ఉంటుంది 18 సంవత్సరాల నుండి 65 సంవత్సరాల లోపు ఉన్న ఎవరైనా రక్తదానం చేయడానికి అర్హులు. ఆరోగ్యవంతులు ప్రతి మూడు నెలలకు ఓమారు అనగా సంవత్సరానికి నాలుగు సార్లు రక్తదానం చేయవచ్చు. 45 కిలోల బరువు పైన ఉన్న వారు మాత్రమే రక్తదానం చేయడానికి అవకాశం ఉంటుంది. సాధారణంగా ఒక వ్యక్తి నుండి రక్తదాత 350 మిల్లీలీటర్ల రక్తాన్ని సేకరిస్తారు. రక్తదానం చేసే వ్యక్తిని వైద్యుల సంరక్షణలో కొన్ని వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. హైపటైటిస్ బి, హెచ్ ఐ వి ,రక్తహీనత ,బలహీనత, షుగర్ ,దీర్ఘకాలిక వ్యాధులతో, బాధపడేవారు రక్తదానం చేయడానికి అనర్హులు. ఒకవేళ తెలియక




చేసి రక్తం ఉపయోగపడదు. రక్తదానం చేసిన వారికి పూర్తిస్థాయిలో రక్తం 21 రోజుల్లో తిరిగి ఉత్పత్తి అవుతుంది. రక్తంలో మొత్తం ఎనిమిది గ్రూపులు ఉన్నాయి 4 నెగటివ్ గ్రూపులు నాలుగు పాజిటివ్ గ్రూపులు రక్తదానం చేసిన ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు జీవో నెంబర్ 184 ద్వారా ఆ రోజు స్పెషల్ క్యాజువల్ మంజూరు చేయబడుతుంది. ప్రపంచంలో అధిక మొత్తంలో ఓ పాజిటివ్ వారే అధికంగా ఉన్నారు. ఒక యూనిట్ సుమారు 500 మిల్లీ లీటర్లు రక్తంలో మూడు నిండు ప్రాణాలు కాపాడవచ్చు. రక్త దానం చేసే వారు మిగతా వారికన్నా చాలా చురుకుగా ఆరోగ్యంగా ఉంటారు. రక్త గ్రూపులు దేశవ్యాప్తంగా వాని శాతం ఓ పాజిటివ్ 46% ,ఏ పాజిటివ్ 37 శాతం, బి నెగిటివ్ 8 శాతం, యే నెగిటివ్ 4 శాతం, నెగిటివ్ 2%, ఏ బి నెగిటివ్ ఒక శాతం.ఒక శాతం ఏ బి పాజిటివ్. ఒక శాతం ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో రెడ్ క్రాస్ అనే అంతర్జాతీయ సంస్థ, మరియు ఆయా జిల్లాల ఆస్పత్రులకు అనుబంధంగా ఉన్న రక్తనిధి కేంద్రాలు అధిక సంఖ్యలో రక్తాన్ని సేకరిస్తున్నాయి. ప్రతి ఏటా వందలాది రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ వేల యూనిట్ల రక్తం సేకరిస్తున్నారు. అలాగే జిల్లా కేంద్రాలు, డివిజన్ కేంద్రాలలో రక్తదాన కేంద్రాలు ఉన్నాయి. అనేక మంది తమ జన్మదినాలు ,పెళ్లి రోజును పురస్కరించుకొని కూడా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ తమ మిత్రులు, బంధువులు, సన్నిహితుల ద్వారా రక్తాన్ని సేకరిచాటుకున్నారు.బ్లడ్ బ్యాంకు కులకు అందజేస్తూ తమ దాతృత్వంతో,ఉదారతను చాటుతున్నారు. ప్రైవేటు బ్లడ్ బ్యాంకులలో కల్తీ రక్తమును విక్రయిస్తున్నట్లు కూడా వార్తలు వినవస్తున్నాయి.రెడ్ క్రాస్,ప్రభుత్వ రక్త నిధి కేంద్రాలలో నామమాత్రపు డబ్బులతో రక్తమును విక్రయిస్తున్నారు. సమాజంలో ఇప్పటివరకు రక్త దానం చేయని వారు అధిక సంఖ్యలో ఉన్నారు. రక్తదానం చేయడం అంటే ఓ మనిషిని బ్రతికించేధి. రక్తంఎవరికో ఒకరికి ఉపయోగపడుతుంది. రక్తదానం పట్ల ప్రజల్లో అవగాహన కొరవడింది .ప్రభుత్వము, స్వచ్ఛంద సంస్థలు కరపత్రాలు, గోడ పత్రికలు, సదస్సుల ద్వారా గ్రామ ప్రజలు యువతలో, మహిళా సంఘాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలి. రక్త దానము మించిన దానం లేదు అనే నినాదాన్ని విశ్వవ్యాప్తం చేయాలి. అధిక సార్లు రక్తదానం చేసిన వారికి విద్య ,ఉద్యోగాలలో ప్రమోషన్లలో సముచిత స్థానం కల్పించాలి .రక్తదానం చేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలి..ఆయా గ్రామాల,పట్టణాల యువత,స్వచ్ఛంధ సంస్థలు,దేశ వ్యాప్తంగా లక్షలాది రక్త దాన శిబిరాలు నిర్వహించి రక్తంని ప్లాస్మా దానం చేసిన వారు వున్నారు.మనం కూడా రక్త దానం యొక్క ప్రయోజనాలు, ఆవశ్యకత ని ప్రతి ఒక్కరికి వివరించుధాం.రక్త దానం చేయడాకిని ముందుకు వద్దాం. రక్త దాతలను ప్రభుత్వం గుర్తించాలి.

## 75సార్లు రక్త దానం చేసిన ప్రభుత్వ టీచర్ కామిడి సతీష్ రెడ్డి

ప్రజా వీక్షణం ప్రతినిధి హన్మకొండ



జూన్ 14 స్వచ్ఛంద రక్త దాతల దినం సందర్భంగా అన్ని దానాలలో కెల్లా రక్త దానం మిన్న. రక్త దానం ప్రాణ దానం తో సమానం . ఈ విషయాన్ని అక్షరాల నిజం చేస్తూ 75 సార్లు రక్త దానం చేసి అందరిచే శభాష్ అనిపించుకున్న కామిడి సతీశ్ రెడ్డి స్వగ్రామం చిట్యాల మండలం జడల్ పేట భూపాల్ పల్లి జిల్లా మహా ముత్తారం మండలం ములుగు పల్లి ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ బయాలజీ టీచర్ గా పని చేస్తూ ఉన్నారు .1994 నుండి రక్త దానం చేస్తున్నారు . ప్రతీ ఏటా తప్పక మూడు నుండి నాలుగు సార్లు రక్త దానం చేస్తూ అందరికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి ఎక్కువ సార్లు రక్త దానం చేసిన వ్యక్తిగా గుర్తింపు పొందారు.కరోనా సమయం లో కూడా అనేక సార్లు రక్త దానం చేసి అనేక ప్రాణాలు కాపాడారు.2014 లో అప్పటి ఉమ్మడి రాష్ట్ర గవర్నర్ నరసంహన్ నుండి ఉత్తమ రక్త దాత అవార్డ్ అలాగే అప్పటి వరంగల్ జిల్లా కలెక్టర్ , యస్ .పి ల నుండి పలు అవార్డు లుఅందుకున్నారు.అలాగే ఉమ్మడి జిల్లా లో అప్పటి జిల్లా కలెక్టరు, యస్.పి గార్లచే కూడా పలు మార్లు అవార్డు లు అందుకున్న ఘనత వీరిదే . రక్త దానం చేయడం సతీష్ రెడ్డి హాబీ.అంటారు.తనతో పాటు అనేక మంది నీ రక్త దానం చేయడానికి ముందుకు తీసుకు వస్తున్నరు . సుమారు 20 వరకు రక్త దాన శిబిరాలు నిర్వహించి వందల మందిచే రక్త దానం చేయించారు.రక్త దానం చేయడం వల్ల శరీరం బలహీన పడదు.నీరసం రాదు. చాలా చురుకుగా వుంటారు.అని వారు చెపుతారు.ప్రతీ ఒక్కరూ రక్త దానం చేయడం వల్ల ఆపదలో ఉన్నవారికి పునర్జన్మను ప్రసాదించిన వారు అవుతారని అంటారు.వారి రక్త గ్రూప్ 0 పాసిటివ్.రక్తం ఇవ్వడం వల్లనే ఆరోగ్యంగా వున్నానని చెపుతూ వుంటారు.అలాగే సతీష్ రెడ్డి మరణానంతరం వారి పార్ధీవ దేహాన్ని కాకతీయ మెడికల్ కళాశాల కు ఇవ్వడానికి కూడా అంగీకార పత్రం అందచేసారు.మరో ఇరవై మందితో అంగీకార పత్రాలు అంద జేశారు . అలాగే తెలంగాణ సామాజిక రచయితల సంఘం అధ్యక్షులు గా ఇప్పటి వరకు ఎన్నో సామాజిక అంశాల మీద సుమారు 2500 వరకు వ్యాసాలు రాశారు. సతీష్ రెడ్డి ను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు రక్త దానం చేయడానికి ముందుకు రావాలి

## బాధిత కుటుంబాలకు కేకే మహేందర్ రెడ్డి పరామర్శ..

### నిత్యవసర సరుకులు, తక్షణ ఆర్థిక సాయం అందజేత

ప్రజా వీక్షణం న్యూస్ ముస్తాబాద్ సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేటతో పాటు తండాల్లో అకాల వర్షాల వల్ల ఆస్తి నష్టం వాటిల్లగా, శనివారం బాధిత కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి పరామర్శించారు. ఇంటి పైకప్పులు ఎగిరిపోవడంతో పాటు గృహోపకరణాలు, నిత్యావసర వస్తువులు దెబ్బతిన్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. కేకే మహేందర్ రెడ్డి, బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు అంద చేశారు. తహశీల్దార్ ఆధ్వర్యంలో పలువురి బాధితులకు రూ.25 వేల చొప్పున తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. ప్రభుత్వం తరఫున బాధిత కుటుంబాలకు పూర్తి సహకారం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యేలా ప్రత్యేకంగా ప్రయత్నిస్తామని భరోసా ఇచ్చారు. ప్రజలు ధైర్యంగా ఉండాలని, కష్టకాలంలో అండగా ఉంటామని కేకే మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. నష్టపోయిన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా అధికారులతో సమన్వయం చేస్తామని స్పష్టం చేశారు. బాధితుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

# కొండవీటి వాగు..

## పాల వాగులపై 69 వంతెనల నిర్మాణం

### వర్షాకాలం దృష్ట్యా శరవేగంగా పనుల నిర్మాణం పూర్తికి చర్యలు

### నిర్మాణాలను పూరిశీలించిన మంత్రి నారాయణ

### జగన్ విమర్శలను మరోమారు తిప్పికొట్టిన మంత్రి



**అమరావతి,జూన్13(ప్రజా వీక్షణం):**

అమరావతిలో కొండవీటి వాగు.. పాల వాగులపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ పరిశీలించారు. అమరావతిలో మంత్రి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడారు. అమరావతిలో 69 వంతెనల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని మంత్రి నారాయణ తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా నీటి ప్రవాహానికి ఆటంకాలు తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వంతెనల వద్ద మట్టి, తాత్కాలిక కట్టలు తొలగించాలని అధికారులకు సూచించారు. కొండవీటి వాగు, పాలవాగు, గ్రావిటీ కాలువల పనులపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని దిశానిర్దేశం చేశారు. అవసరమైతే జేసీబీలతో వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వచ్చే ఏడాది నాటికి ఎక్కువశాతం వంతెనల పనులు పూర్తి కానున్నాయని మంత్రి నారాయణ వివరించారు. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణాలపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మంత్రి నారాయణ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. అమరావతి హ్యాపీనెస్ట్ గృహాల నిర్మాణ వ్యయం కేంద్ర ప్రాజెక్టుల కంటే తక్కువని స్పష్టం చేశారు. హ్యాపీనెస్ట్ గృహాల నిర్మాణ వ్యయం చదరపు అడుగుకు రూ.3,393 మాత్రమే ఖర్చు అవుతోందని వివరించారు. కేంద్ర నివాస సముదాయాల వ్యయం చదరపు అడుగుకు రూ.3,945 ఖర్చు చేస్తున్నట్లు మంత్రి నారాయణ వివరించారు. గెజిటెడ్ అధికారుల నివాసాల కోసం రూ.1003 కోట్లతో టెండర్ వేయగా చదరపు అడుగుకు రూ.3,684 మాత్రమే ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. సెంట్రల్ గవర్నమెంట్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌కి రూ.1234 కోట్లతో టెండర్ వేయగా, చదరపు అడుగుకు రూ3,945 ఖర్చు చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. రాజధాని అభివృద్ధిలో భాగంగా సీఆర్డీఏ ఆధ్వర్యంలో వాగులపై 43 వంతెనలు, ఎల్పీఎస్ లేఅవుట్లలో మరో 26 వంతెనలు నిర్మాణంలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ వివరాలు తెలుసుకున్న తర్వాత అయినా ప్రతిపక్ష నేత అమరావతి నిర్మాణాలపై అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. రాజధాని అమరావతి పరిధిలోని కొండవీటి వాగు, పాలవాగులపై మొత్తం 69 బ్రిడ్జిల నిర్మాణం జరుగుతోందని మంత్రి నారాయణ తెలిపారు. ఈ రెండు వాగులపై జరుగుతున్న వంతెనల పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అమరావతిలో ఎక్కడా నీటి నిల్వలు లేకుండా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ రెండు వాగులపై మొత్తం 69 బ్రిడ్జిల నిర్మాణం జరుగుతోందని, వర్షపు నీరు సాఫీగా సాగిపోయేలా ఇంజనీరింగ్ ప్రణాళికలతో పనులు వేగవంతం చేశామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అమరావతిలో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి కేంద్ర క్యాబినెట్ ఇప్పటికే ఆమోదం తెలిపిందన్నారు. అమరావతి భవనాల నిర్మాణ వ్యయంపై వైసిపి నేతలు చేస్తున్న ఆరోపణలను మంత్రి తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ నిర్మాణానికి చదరపు అడుగుకు రూ. 3,945 ఖర్చు అవుతుంటే, అమరావతి హ్యాపీనెస్ట్ నిర్మాణానికి రూ. 3,393, గెజిటెడ్ అధికారుల నివాసాలకు రూ. 3,684 మాత్రమే వ్యయం అవుతోందని తెలిపారు. ఐకానిక్ భవనాలు కావడం వల్లే కొన్నింటికి కొద్దిగా ఖర్చు ఎక్కువ అవుతుందని, పార్లమెంట్ భవనానికైనా, తెలంగాణ సచివాలయం నిర్మాణానికైనా తొలిసారి పిలిచిన టెండర్లుకి.. పూర్తయ్యేనాటికి భారీగా ఖర్చయిందని.. ఖర్చు పెరగడం సహజమేనని పేర్కొన్నారు. వైసిపి నాయకులు ఇకనైనా అబద్ధపు ప్రచారాలు మానకపోతే వచ్చే ఎన్నికల్లో వారికి 11 సీట్లు కూడా రావంటూ ఘాటుగా ఎద్దేవా చేశారు.

# తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ

### దర్శనానికి

### 24గంటల సమయం

**తిరుమల,జూన్13(ప్రజా వీక్షణం):**

వేసవి సెలవులు ముగిస్తుండటంతో శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. తిరుమల గిరులన్నీ భక్తులతో కిటకిటలాడు తున్నాయి. వైకుంఠ క్యూ కాంప్లెక్సులు, నారాయణగిరి షెడ్లు పూర్తిగా భక్తులతో నిండాయి. స్వామివారి సర్వదర్శనానికి టోకెన్లు లేని భక్తులకు 24 గంటల సమయం పడుతోంది. ప్రస్తుతం సర్వదర్శన భక్తులను బాట గంగమ్మ ఆలయం నుంచి సర్వదర్శన క్యూలైన్ లోకి అనుమతిస్తున్నారు. క్యూలైన్లలో భక్తులకు అల్పాహారం, తాగు నీరు, పాలు వంటివి శ్రీవారి సేవకుల ద్వారా అధికారులు అందజేస్తున్నారు. సీఆర్‌వో వద్ద వసతి గదుల కోసం, కళ్యాణకట్ట కేంద్రాల వద్ద భక్తులు బారులు తీరారు.

# తుని చిన్నారి జ్ఞానేశ్వరి అదృశ్యం కేసు

### కీలకంగా భావిస్తున్న పెంపుడు కుక్క మృతి

**కాకినాడ,జూన్13(ప్రజా వీక్షణం):**

తుని చిన్నారి జ్ఞానేశ్వరి అదృశ్యం కేసులో కీలకంగా భావిస్తున్న పెంపుడు కుక్క అనుమానాస్పదంగా మృతిచెందింది. ఈ ఘటనతో కేసు దర్యాప్తులో కొత్త అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నెల 6వ తేదీన చిన్నారి జ్ఞానేశ్వరి అదృశ్యమైన సమయంలో ఆమె వెంట వెళ్లిన పెంపుడు కుక్క కూడా కొంతకాలం కనిపించకుండా పోయింది. మూడు రోజుల తర్వాత కుక్క తిరిగి ఇంటికి వచ్చింది. ఆ తర్వాత నుంచి అది విచిత్రంగా ప్రవర్తించడంతో కుటుంబ సభ్యులు, పోలీసులు దాన్ని పర్యవేక్షణలో ఉంచారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు ఆ కుక్కకు జీపీఎస్ ట్రాకర్ అమర్చారు. దాని కదలికలను నిన్న ప్రత్యేకంగా పరిశీలించారు. చిన్నారి అదృశ్యం కేసులో ఆ కుక్క కీలక ఆధారాలు ఇవ్వవచ్చని భావించారు. ఈ నేపథ్యంలో డాగ్ ప్రవర్తనపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు. అయితే, గత రెండు రోజులుగా కుక్క ఆరోగ్యం క్షీణించడంతో వెటర్నరీ వైద్యులు చికిత్స అందించారు. గతరాత్రి కుక్కకు ఇంజెక్షన్ ఇచ్చిన తర్వాత, ఈరోజు ఉదయం అనారోగ్యంతో మృతిచెందింది. ఈ అనూహ్య ఘటనపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చిన్నారి అదృశ్యం కేసులో పెంపుడు కుక్క మృతి కారణంగా కీలక ఆధారం కోల్పోయినట్లయింది. ఇప్పటివరకు ఆ కుక్క కదలికల ద్వారా కొంత సమాచారం లభించవచ్చని పోలీసులు ఆశించారు. చిన్నారి జ్ఞానేశ్వరి ఆచూకీపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. చిన్నారిని ఎవరైనా అపహరించారా అనే కోణంలో కూడా విచారణ చేస్తున్నారు. కుటుంబ సభ్యులు, స్థానికులు, సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు ఈ కేసును అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నారు. ఈ ఘటనతో తుని, కాకినాడ ప్రాంతాల్లో ఆందోళన నెలకొంది.

# మద్యపాన నిషేధం పేరుతో దోపిడీ

### వైసిపి ప్రభుత్వ హాయంలో పెద్ద ఎత్తున అక్రమాలు

### మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి విమర్శలు

**అమరావతి,జూన్13(ప్రజా వీక్షణం):**

మద్యపాన నిషేధం చేస్తామని మద్యాన్ని పూర్తిగా ఆదాయ వనరుగా మార్చుకున్నారని గత వైసీపీ ప్రభుత్వంపై సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మద్యం కుంభకోణంలో రూ.3500 కోట్లు దోచుకొని డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. మద్యం కుంభకోణంలో అంతిమ లబ్దిదారుడు గొడ్డలి పార్టీ నాయకుడు జగనే అని వ్యాఖ్యానించారు. కల్తీ మద్యం తయారు చేసి 30 వేల మంది మహిళల పుస్తెలు తెంచారని దుయ్యబట్టారు. చిన్నాన్నను చంపిన వ్యక్తికి ప్రజల ప్రాణాలు ఒక లెక్క కాదన్నారు. కల్తీ మద్యం ద్వారా దోచుకున్న సొమ్ముతో సినిమాలు, వ్యాపారాలు చేశారని మంత్రి తెలిపారు. వైసీపీ మాజీమంత్రి కారుమూరి నాగేశ్వరరావు మద్యం రవాణా దోపిడీ చేశారని ఆరోపించారు. డొల్ల కంపెనీల ద్వారా రవాణా ఛార్జీలు పెంచి రూ.400 కోట్లు దోచుకున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో సురక్ష యాప్ ద్వారా నాణ్యమైన మద్యం అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ప్రజలు గొడ్డలి పార్టీని తిరస్కరించిన విషయాన్ని గొడ్డలి పార్టీ నాయకులు గుర్తు చేసుకోవాలని అన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్‌తో సూపర్ హిట్ కొట్టిందన్నారు. మద్యం కుంభకోణంలో తాడేపల్లి గేట్‌ను ఈడీ టచ్ చేసిందన్నారు. రాష్ట్రంలో శాశ్వతంగా గొడ్డలి పార్టీని ప్రజలు మూసి వేశారని డోలా బాల వీరాంజనేయ స్వామి వ్యాఖ్యానించారు.

# రెండేళ్లలో ఆరోగ్యశాఖలో గణనీయమైన ప్రగతి

### పేదల చెంతకు వైద్యారోగ్య సేవలు- ప్రభుత్వాసుపత్రుల్లో పెరిగిన రోగుల సంఖ్య

### వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి

**విజయవాడ,జూన్ 13(ప్రజా వీక్షణం):**

అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి, అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం అందిస్తోందని మంత్రి సత్యకుమార్ వెల్లడించారు. రెండేళ్లలో ఆరోగ్య శాఖ పరంగా చేసిన అభివృద్ధి, ప్రణాళికలను ప్రజలకు చెబుతున్నామని తెలిపారు. అన్ని వర్గాలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. శనివారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. నేడు ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే వారి సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. మంచి సేవలు అందుతున్నాయని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఇది తాము చెబుతున్న మాటలు కాదని.. గణాంకాలే తమ పని తీరును చెబుతున్నాయని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. తిరుపతిలో జరిగిన బహిరంగ సభలో ఇదే విషయాన్ని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారన్నారు. ఓపీ సేవల నుంచి వైద్య సేవల వరకు అన్నింటిలో సరికొత్త మార్పులు తెచ్చామని తెలిపారు. ఎవరు ఆస్పత్రికి వచ్చినా ఆ రికార్డును డిజిటల్ చేశామన్నారు. రెండేళ్లలో హెల్త్ సెక్టార్‌లో గణనీయమైన మార్పులు తెచ్చామని మంత్రి తెలిపారు. ప్రజలు ఈ సేవల ద్వారా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని గొప్పగా చెబుతున్నామన్నారు. ఇందుకు సహకారం అందజేసిన అధికారులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఆరోగ్య శాఖలో కిందిస్థాయి నుంచి పై స్థాయి వరకు పని చేస్తున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. నేడు ప్రజల్లో సంతృప్తికరమైన వాతావరణం నెలకొల్పామన్నారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా ఆరోగ్యాంధ్రప్రదేశ్ కీలక భూమిక పోషిస్తోందని తెలిపారు. తమకు అన్ని విధాలా సహకారం అందిస్తున్న సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఏపీలో బాధ్యతతో మెలిగే ప్రతిపక్షం లేదని.. గత ఐదేళ్ల కాలంలో జగన్ ఆరోగ్య శాఖను అనారోగ్య శాఖగా మార్చారని విమర్శించారు. అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేయడం వల్ల తాము చాలా సమర్థనీయంగా పని చేశామన్నారు.



తమకు ఛాలెంజింగ్ పని అప్పగించిన జగన్‌కు కూడా ధన్యవాదాలు అని అన్నారు. ÷ళిడు ఆరోగ్య శాఖలో అనేక సంస్కరణలను సీఎం చంద్రబాబు తీసుకువచ్చారని మంత్రి తెలిపారు. రియాక్టివ్, క్యూరేటివ్ స్థాయి నుంచి ప్రిడెక్టీవ్ విధానాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రజల వద్దకే వెళ్లి 45 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేయిస్తున్నామన్నారు. ముందుగానే వారి సమస్యలను గుర్తించి అవసరమైన మందులు అందిస్తున్నామని తెలిపారు. టెలిమెడిసిన్ ద్వారా ప్రజలకు ఉన్న సందేహాలను వైద్యుల ద్వారా సమాధానాలు ఇప్పిస్తున్నామని చెప్పారు. మీడియా కూడా తమ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. ఎక్కడా ఎటువంటి సమస్య ఉన్నా... తమ దృష్టికి తెచ్చి పరిష్కారం అయ్యేలా చేశారన్నారు.

# శ్రీశైలం అమ్మవారికి భారీ విరాళం

### కోటి విలువ చేసే బంగారు, వెండి ఆభరణాలు అప్పగింత

**నంద్యాల,జూన్13(ప్రజా వీక్షణం):**

ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి అమ్మవార్లకు భక్తులు భారీ విరాళాన్ని అందజేశారు. కోటి రూపాయలు విలువచేసే బంగారు, వెండి వస్తువులను మల్లన్న స్వామికి దాతలు సమర్పించారు. కాకినాడ జిల్లా పెద్దాపురానికి చెందిన శ్రీ లలితా ఎంటర్ ప్రైజెస్ మేనేజింగ్ డైరెక్టర్ మట్టే శ్రీనివాస్ దంపతులు వెండి వస్తువులు, బంగారు అభరణాలను స్వామిఅమ్మవార్లకు సమర్పించినట్లు ఈఓ శ్రీనివాసరావు వెల్లడించారు. బంగారు నామాలు, చంద్రవంక కలిగిన వెండి జటాజూటం, పలు వెండి పూజావస్తువులు, బంగారు రుద్రాక్షమాల, మంగళసూత్రాలను సమర్పించారని ఈఓ తెలిపారు. వెండి వస్తువుల బరువు 42 కేజీల 516 గ్రాములు ఉండగా, బంగారు అభరణాల బరువు 73 గ్రాముల 500 మిల్లీ గ్రాములుగా ఉందని వెల్లడించారు. ప్రస్తుతం మార్కెట్‌లో వీటి విలువ సుమారు కోటి రూపాయల వరకు ఉంటుందని చెప్పారు. బంగారు ఆభరణాలు, వెండి వస్తువులను దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు ఆలా అనిల్ కుమార్ ఆధ్వర్యంలో దేవస్థానానికి దాతలు అందజేశారు.

# ఆర్‌జికెలో ప్రవేశాలకు ఎంపిక

### తాత్కాలిక జాబితా విడుదల చేసిన లోకేశ్

**అమరావతి,జూన్13(ప్రజా వీక్షణం):**

ఆంధ్రప్రదేశ్‌లోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ ఆరు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ బీటెక్ కోర్సు 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన తాత్కాలిక ఎంపిక జాబితాను ఏపీ విద్యాశాఖ విడుదల చేసింది. ఈ మేరకు ఆన్‌లైన్‌లో ఎంపిక ఫలితాలను విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా విడుదల చేశారు. నూజివీడు, ఆర్కే వ్యాలీ, ఒంగోలు, శ్రీకాకుళం క్యాంపస్‌లలో ప్రవేశాల కోసం ఎంపిక పక్రియ పూర్తి చేశారు. మొత్తం 44,104 దరఖాస్తులు అందగా, వాటిలో 4,040 మంది విద్యార్థులను తాత్కాలికంగా ఎంపిక చేశారు. ఎంపికైన వారిలో 96.7 శాతం మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులే ఉండటం విశేషం.

# మద్యంలో వేల కోట్ల కుంభకోణం

### అడ్డంగా దొరికిన జగన్ అండ్ కో

### అభివృద్ధిని అడ్డుకుంటూ డైవర్షన్ పాలిటిక్స్

### తీవ్రంగా విమర్శలు గుప్పించిన మంత్రి కొల్లు రవీంద్ర

**అమరావతి,జూన్13(ప్రజా వీక్షణం):**

మద్యంలో రూ.వేల కోట్ల కుంభకోణం చేసి జగన్ అండ్ కో అడ్డంగా దొరికిందని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. గొడ్డలి పోటు, వెన్నుపోట్లకు జగన్ బ్రాండ్ అంబాసిడర్ అని వ్యాఖ్యానించారు. పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. 'జగన్ లాంటి వారు ఆంధ్రప్రదేశ్‌లో ఉండకూడదనే 11 సీట్లు ఇచ్చి కూర్చోబెట్టారు. సెంటు స్థలం పేరుతోనూ వేల కోట్ల స్కామ్ చేశారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టాలని గొడ్డలి పార్టీ కుట్ర చేస్తోంది. వాటిని దీటుగా ఎదుర్కొంటాం. గొడ్డలి పార్టీని ప్రజలు భూస్థాపితం చేసే రోజు దగ్గరలోనే ఉంది. కూటమి రెండేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశాం అని అన్నారు. గత ప్రభుత్వంలో కల్తీ మద్యం కేసు తాడేపల్లి ప్యాలెస్ గేటును తాకిందని మంత్రి ఆరోపించారు. గొడ్డలి పార్టీ నుంచి రోజుకో కుంభకోణం వెలుగులోకి వస్తోంది. చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు ఆ పార్టీ నాయకులు అరాచకాలు సృష్టిస్తున్నారు. రాష్ట్రంలో గొడ్డలి పార్టీ శాశ్వతంగా కనుమరుగు కానుందని వ్యాఖ్యానించారు. మద్య నిషేధ హామీని తుంగలో తొక్కి, కల్తీ మద్యంతో 30 వేల మంది ప్రాణాలను గొడ్డలి పార్టీ బలితీసుకుందని ధ్వజమెత్తారు. శనివారం అమరావతి వేదికగా కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడారు. బాబాయి హంతకులను కాపాడుతూ, న్యాయం కోరిన సొంత చెల్లికే జగన్ వెన్నుపోటు పొడిచారని ఆగ్రహించారు. విద్యుత్ ఛార్జీలను 9 సార్లు పెంచి, ప్రజలపై రూ.32 వేల కోట్ల మోయలేని భారం మోపారని దుయ్యబట్టారు. మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ హామీలను అటకెక్కించి ఐదేళ్లలో 4,100 మంది నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమయ్యారని విమర్శించారు. జీఓ నంబర్ - 117 తీసుకువచ్చి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ప్రభుత్వ స్కూళ్లను మూసివేసి, 12 లక్షల మంది భవితను అంధకారం చేశారని దుయ్యబట్టారు. బీసీల స్థానిక సంస్థల రిజర్వేషన్లను 34శాతం నుంచి 24శాతానికి కుదించి వెనుకబడిన వర్గాలకు తీవ్ర అన్యాయం చేసిన ఘనత జగన్‌దేనని ఎద్దేవా చేశారు. పోలవరం ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసి రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీశారని ఆగ్రహించారు. 2024 ఎన్నికల్లో 94 శాతం స్థానాలతో కూటమికి చరిత్రాత్మక విజయం అందించి.. జగన్ అరాచక పాలనకు ఏపీ ప్రజలు స్వస్తి పలికారని ప్రస్తావించారు. గత ఐదేళ్ల విధ్వంసాన్ని తుడిచేస్తూ.. రెండేళ్ల కూటమి పాలనలో రాష్ట్రంలో అద్భుతమైన సంక్షేమం, ప్రగతి పథంలో ప్రయాణిస్తోందని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వ సానుకూల విధానాల వల్ల, రెండేళ్లలో దేశానికి వచ్చిన మొత్తం విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే దక్కాయని వివరించారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 65 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నామని తెలిపారు. రెండేళ్లలో తమ ప్రభుత్వంలో రూ. 65 వేల కోట్లని నేరుగా పేదలకు పంపిణీ చేశామని వెల్లడించారు.కూటమి ప్రభుత్వ తొలి సంతకంతో మెగా డీఎస్సీ ÷లుపై ఆమోదం పొందిన తర్వాత.. 16,430 ఉపాధ్యాయ, 6,000 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ చేశామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. మెగా డీఎస్సీపై గొడ్డలి పార్టీ కుట్రలు చేస్తోందని ధ్వజమెత్తారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం (స్త్రీ శక్తి) ద్వారా ఇప్పటివరకు 71 కోట్ల మంది మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని వెల్లడించారు. దీపం-2 పథకం కింద 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ.. ఇప్పటివరకు 4.26 కోట్ల సిలిండర్లను విజయవంతంగా అందజేశామని అన్నారు.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com

# యూరియా యాప్‌కు వ్యతిరేకంగా ధర్నా

నిజామాబాద్,జూన్13(ప్రజా వీక్షణం):

యూరియా యాప్ బంద్ చేయాలని డిమాండ్ చేస్తూ మోర్తాడ్ మండలంలోని ధర్మోరా గ్రామంలో రైతులు శనివారం ఆందోళన చేపట్టారు. ధర్మోరా గ్రామంలోని వ్యవసాయ గిడ్డంగికి తాళం వేసి, గిడ్డంగి ముందు టెంట్ వేసుకుని 2గంటల పాటు ధర్నా నిర్వహించారు. తమ గ్రామంలోని గిడ్డంగిలో యూరియా ఉన్నా యాప్ లో తమకు బుక్ కాకుండా ఇతర గ్రామాల్లోని రైతులకు బుక్ అవుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.యాప్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న వ్యవసాయ అధికారి హరీష్ గిడ్డంగి కి వేసిన తాళం తీయాలని కోరగా రైతులు అందుకు అంగీకరించలేదు. తమ గ్రామంలో ఉన్న యూరియా సంచులు తమకే ఇవ్వాలని లేదంటే గిడ్డంగి తాళాలు తీసేదే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బిర్యానీ తిన్న వైద్య విద్యార్థులకు అస్వస్థ

## ఫుడ్ పాయిజనింగ్ అయినట్లు గుర్తింపు

గోదావరిఖని,జూన్13(ప్రజా వీక్షణం):

నగరంలోని సిమ్స్ వైద్యకళాశాల విద్యార్థులకు శుక్రవారం రాత్రి ఫుడ్ పాయిజన్ అయింది. ఈ ఘటనలో 11 మంది అస్వస్థతకు గురయ్యారు. స్థానికుల కథనం ప్రకారం.. గోదావరిఖని నగరంలో సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ కళాశాల(సిమ్స్) చెందిన ద్వితీయ సంవత్సర విద్యార్థులకు సెమిస్టర్ పరీక్షలు శుక్రవారం ముగిసాయి. అనంతరం సరదా గా 12 మంది కవిత థియేటర్ సమీపం లో ని ఓ హోటల్ లో విందు భోజనానికి వెళ్లి మండీ బిర్యానీ ఆరగించాచి తిరిగి ఎవరి రూమ్ లకు వారు వెళ్లి పోయారు. ఇందులో 12 మంది విద్యార్థులలో 11 మంది కి ఫుడ్ ఫాయిజన్ అయింది. దీంతో అందరికీ వాంతులు విరోచనాలు మొదలయ్యాయి. దీంతో వారిని గోదావరిఖనికి లో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. అయితే 8 మందికి తీవ్ర, ముగ్గురికి స్వల్పంగా అస్వస్థత కు లోనయినట్లు వైద్యులు తెలిపారు. చికిత్స అనంతరం వారిని వైద్యుల సలహా మేరకు డిశ్చార్జ్ చేశారు. అయితే హోటళ్లలో నాణ్యతను పరిశీలంచాల్సిన అధికారులు ఇంత జరిగినా పత్తా లేకపోవటం అధికారుల తీరుకు అద్దం పడుతోంది.

# భారీ వర్షానికి రోడ్డుకు అడ్డంగా కూలిన చెట్లు

## రాకపోకలకు తీవ్ర అంతరాయం

నిజామాబాద్,జూన్13(ప్రజా వీక్షణం):

నిజామాబాద్ జిల్లా లో శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి పలుచోట్ల రోడ్డుపై చెట్లు పడిపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న సంఘటన వివరాలను శనివారం రూరల్ ఎస్‌హెచ్‌వో శ్రీనివాస్ వెల్లడించారు. సాయంత్రం నుండి భారీగా ఈదురు గాలులు వీచాయి. దీంతో పాటు వర్షం కూడా పడడంతో నిజామాబాద్ మండల పరిధిలోని ఖానాపూర్ రోడ్డులో రాత్రి సమయంలో ఓ భారీ వృక్షం విరిగిపోయి రోడ్డుపై పడిపోయింది. దీంతో ఆ రోడ్డు వెంబడి రాకపోకలు నిలిచిపోయినట్లు తెలిపారు. అయితే రోడ్డుపై పడిన చెట్టును తొలగించేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో నైట్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది విషయం తెలుసుకుని వెంటనే అక్కడికి వెళ్లి రోడ్డుపై అడ్డంగా పడిపోయిన చెట్టును పెట్రోలింగ్ సిబ్బంది రోడ్డుపై నుండి తొలగించారు. దీంతో ఆ ప్రాంతంలో రాకపోకల అంతరాయం తొలగిపోయింది

# గిరిజన సంప్రదాయాలపై పేపర్ ప్రజెంటేషన్

## రీసెర్చ్ స్కాలర్ రాజేంద్రపప్రసాద్‌కు సన్మానం

భద్రాద్రికొత్తగూడెం,జూన్13(ప్రజా వీక్షణం):

హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో సమ్మక్క సారలమ్మ సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ నిర్వహించిన 'గిరిజన జీవితం, సాంప్రదాయాలు, గతానుభవాలు, అంతర్‌ద్రుష్టులు, దూరదృష్టి' అంశంపై ఈ 12, 13 తేదీల్లో రెండు రోజుల సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌కు మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్, సమక్క సారలమ్మ సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీనివాస్, ద్రావిడ యూనివర్సిటీ ప్రొఫెసర్ సుబ్బయ్య చారి హాజరయ్యారు. ఈ సెమినార్‌లో బూర్గంపహాడ్ మండల పరిధిలోని కోయగూడెంకు చెందిన ట్రైబల్ రీసెర్చ్ ఫెలో పాయం రాజేందప్రసాద్ పాల్గొని 'కోయ గిరిజనుల ప్రాచీన ఆహారపు అలవాట్లు' అంశంపై రాసిన వ్యాసాన్ని సమర్పించారు. ఈ సెమినార్‌లో ఆ వ్యాసం పలువురు ప్రముఖుల నుండి అభినందనలు అందుకోగా రాజేందప్రసాద్‌ను శాలువాతో సత్కరించి ప్రశంసాపత్రం అందజేశారు.

# ఆదర్శ రైతు సాయినికి ఉత్తమ రైతు అవార్డు

భద్రాద్రికొత్తగూడెం,జూన్13(ప్రజా వీక్షణం):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ఆదర్శ రైతు సాయిని మధుసూదన్ రావుకు ఉత్తమ రైతు అవార్డు లభించింది. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 62వ విశ్వవిద్యాలయ ఫౌండేషన్ డే సందర్భంగా ఈ అవార్డును రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ఆయన అందుకున్నారు. సాయిని మధుసూదన్ రావు రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించే 'రైతులకు నేస్తం' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంతో పాటు, వ్యవసాయ విశ్వవిద్యాలయం విడుదల చేయనున్న కొత్త వంగడాలు, చిరుధాన్య పంటల సాగు విధానాలు, నూతన వ్యవసాయ సాంకేతికతలను తన పొలంలో అమలు చేస్తూ ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారని కృషి విజ్ఞాన కేంద్రం భద్రాద్రి కొత్తగూడెం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ టి. భరత్ తెలిపారు. వ్యవసాయ రంగంలో ఆయన చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ అవార్డు లభించడం జిల్లాకు గర్వకారణమని పలువురు రైతులు, వ్యవసాయ అధికారులు పేర్కొంటూ అభినందనలు తెలిపారు.

# పాఠశాలల కుదింపునకు నిరసన

## 15న డైరెక్టరేట్ ఎదుట ధర్నాకు పిడిఎస్‌యు పిలుపు

హనుమకొండ,జూన్13(ప్రజా వీక్షణం):

కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాలల కుదింపునకు నిరసనగా ఈనెల 15న ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆఫీస్ ఎదుట జరిగే ధర్నాను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ పిలుపునిచ్చారు. కాకతీయ యూనివర్సిటీలో పీడీఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి రావడానికి ముందుఏ మూతపడిన పాఠశాలను తిరిగి ప్రారంభిస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి ఉన్న పాఠశాలలను కుదించడం అన్యాయమని అన్నారు. ఉపాధ్యాయుల కొరత, మరుగుదొడ్లు, సరైనా బిల్డింగ్స్?, కనీస సమస్యలను ఏమాత్రం మెరుగుపరుచకుండా 4 వేల పాఠశాలలకు కుదించడం పేద విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టివేయడమే నన్నారు. ప్రభుత్వాలు విద్యను వ్యాపారంగా మార్చి కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలను పెంచి పోషించుకుంటుందని ఆరోపించారు. కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలను రేవంత్ సర్కార్ నియంత్రించాలని లేకపోతే పెద్దఎత్తున ఉద్యమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# తెలుగు సాహిత్యంలో రైతు జీవితం

## మేరెడ్డి యాదగిరి రెడ్డి సమగ్ర ఆవిష్కరణ

నల్లగొండ,జూన్13(ప్రజా వీక్షణం):

తెలుగు సాహిత్యంలో రైతు జీవితాన్ని మేరెడ్డి యాదగిరి రెడ్డి సమగ్రంగా ఆవిష్కరించారని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. నల్లగొండలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తెలంగాణ సాహిత్య అకాడమి, సృజన సాహితి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మేరెడ్డి యాదగిరి రెడ్డి సాహిత్య సమాలోచన ముగింపు సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సృజన సాహితీ అధ్యక్షులు పెరుమాళ్ల ఆనంద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ గత ఆరు దశాబ్దాలుగా నిబద్ధతతో అనేక ప్రక్రియలలో మేరెడ్డి యాదగిరిరెడ్డి సాహిత్య సృజన చేశారని కొనియాడారు. ముఖ్యంగా కథా సాహిత్యంలో తెలంగాణ గ్రామీణ ప్లలెను గ్రామీణ జీవితాన్ని రైతుల జీవితాలను చక్కగా చిత్రించారన్నారు. డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ నవలా రచయిత శిరంశెట్టి కాంతారావు మాట్లాడుతూ.. మేరెడ్డి యాదగిరి రెడ్డి అట్టడుగు వర్గాల జీవితాలను సాహిత్య కాన్వాస్ పై ఆవిష్కరించారన్నారు. పాలపిట్ట సంపాదకుడు గుడిపాటి మాట్లాడుతూ తెలుగు కథా సాహిత్యంలో మేరెడ్డి యాదగిరిరెడ్డి తనదైన ముద్రవేశారన్నారు. నాలుగు సెషన్లుగా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ కథా రచయిత శీలం భద్రయ్య, మేరెడ్డి యాదగిరి రెడ్డి కథలు రైతు జీవితం అనే అంశంపై ప్రసంగించారు. డా.పొట్టబత్తుల రామకృష్ణ మేరెడ్డి యాదగిరి రెడ్డి కవిత్వం అనే అంశంపై ప్రసంగించారు. డా.ఉప్పల పద్మ 'మేరెడ్డి యాదగిరిరెడ్డి బాలసాహిత్యం' అనే అంశంపై ప్రసంగించారు. డాక్టర్ సి.అనిత కుమారి మేరెడ్డి మినీ కవిత్వం వస్తు శిల్పాలు అనే అంశంపై ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నాళేశ్వరం శంకరం పలువురు కవులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను ప్రారంభించాలి

## పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు కిరణ్ డిమాండ్

భువనగిరి,జూన్13(ప్రజా వీక్షణం):

భువనగిరి పట్టణంలో ఇంటిగ్రేటెడ్ భవన నిర్మాణ పనులు అన్ని పూర్తయిన నేటికీ ప్రారంభానికి నోచుకోలేదని, నెల రోజుల్‌లో ప్రారంభించకుంటే వీధి వ్యాపారులతో ప్రారంభం చేయిస్తామని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏవి.కిరణ్ కుమార్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను శనివారం పార్టీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఏవి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. పట్టణంలో వీధి వ్యాపారస్తులకు ఇబ్బంది కలగకుండా ఉండాలని వెజ్ అండ్ నాన్ వెజ్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను అన్ని వసతులతో నిర్మించడం జరిగింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాల కాలం గడిచిపోయిన ప్రారంభోత్సవానికి నోచుకోకపోవడంతో వీధి వ్యాపారులకు శాపంగా మారిందన్నారు. నిర్మించిన భవనంలోని ఎలక్ట్రికల్ వైర్లు, ప్రహరికి నిర్మించిన గ్రిల్స్ ను కట్ చేసి దొంగలించిన వస్తువుల విలువ సుమారూ రూ.25 లక్షలని మున్సిపల్ కమిషనర్, పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసి వారం రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు దర్యాప్తునకు నోటుకోలేదన్నారు. భువనగిరి ఎమ్మెల్యే అతడి క్యాంప్ కార్యాలయ ఆవరణలోనే ఉన్నా కూడా మార్కెట్‌ను పరిశీలించకపోవడం, దానిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చూస్తూ ఉంటే భువనగిరి పట్టణంపై అతనికి ఉన్న ప్రేమ నామ మాత్రమే అని పట్టణ ప్రజలకు అనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల మనబడి-మనబాధ్యతలో బండి

## ఎస్పీ హాజరు కాకపోవడంపై మంత్రి ఆగ్రహం

రాజన్న సిరిసిల్ల,జూన్13(ప్రజా వీక్షణం):

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేశ్ బి. గీతేపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిరిసిల్లలోని కుసుమ రామయ్య ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన 'మన బడి-మన బాధ్యత' కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ మహేశ్ బి. గీతే హాజరు కాకపోవడంపై బండి సంజయ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ మాత్రమే ఉండటంతో.. 'ఎస్పీ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. తాను సాధారణ కార్యకర్తను కాదని, కేంద్రమంత్రిగా పాల్గొంటున్న కార్యక్రమానికి జిల్లా పోలీసు అధికారి హాజరు కావాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీని ఉద్దేశించి మాట్లాడుతూ.. 'మీ ఎస్పీకి బీఆర్ఎస్‌పై అంత ప్రేమ ఎందుకని ప్రశ్నించారు. అవసరమైతే బీఆర్ఎస్‌లో చేరాలని వ్యంగ్యంగా అన్నారు. అధికార యంత్రాంగం రాజకీయ పక్షపాతం లేకుండా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాలకు అధికారులు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని బండి సంజయ్ ఆదేశించారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# విజయ్ కుటుంబంలో అనూహ్య పరిణామం

## భార్య సంగీతను మళ్లీ కుటుంబంలోకి తీసుకు వచ్చే యత్నం

## రంగంలోకి దిగిన విజయ్ తల్లి శోభా చంద్రశేఖర్

చెన్నై,జూన్13(ప్రజా వీక్షణం):




తమిళనాడు సీఎం విజయ్ జోసెఫ్ సంసారం చక్కదిద్దే పనిలో ఆయన తల్లి శోభ రంగంలోకి దిగినట్లు సమాచారం. సిఎం కావడంతో విజయ్ ప్రస్తుతం ప్రజాసేవలో మునిగిపోయారు. పదవి చేపట్టిన దగ్గరనుంచి ఆయన ప్రజలకు మంచి చేయాలని చూస్తున్న వేళ క్షణం తీరికి లేకుండా ఉన్నారు. ఇంకోపక్క ఇండస్ట్రీక్రి కూడా దగ్గరగానే ఉంటున్నారు. ఇక ఇదంతా పక్కన పెడితే.. విజయ్ వ్యక్తిగత విషయం ఒకటి సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. గత కొంతకాలంగా విజయ్, ఆయన భార్య సంగీత విడివిడిగా ఉంటున్న విషయం తెల్సిందే. ఎన్నికల సమయంలో విజయ్ భార్య సంగీత.. తన భర్త నటి త్రిషతో రిలేషన్ లో ఉన్నారని, తనను, తన పిల్లలను ఆయన మోసం చేశారని, తనకు విడాకులు ఇప్పించాలాని కోర్టులో కేసు వేశారు. విజయ్ సీఎం అయ్యినప్పుడు కానీ, ప్రమాణ స్వీకారం అప్పుడు కానీ.. సంగీత, పిల్లలు ఆయన పక్కన లేరు. దీంతో వీరిమధ్య దూరం బాగా పెరిగిందని, సంగీత ఇక లండన్ నుంచి రాదనుకున్నారు. త్వరలోనే విజయ్.. త్రిషను పెళ్ళి చేసుకుంటున్నట్లు కూడా వార్తలు వినిపించాయి. ఇక తాజాగా ఇండస్ట్రీ మొత్తానికి షాక్ ఇచ్చినట్లు విజయ్ – సంగీత కలిసిపోయారని సమాచారం. వీరిద్దరి మధ్య ఉన్న మనస్పర్థలను పరిష్కరించి, ఈ జంటను తిరిగి ఒకటి చేయడానికి కుటుంబ సభ్యులు తెరవెనుక గట్టి ప్రయత్నాలే చేసినట్లు తెలుస్తోంది. కొడుకు– కోడలిని కలపడానికి విజయ్ తల్లి శోభా చంద్రశేఖర్ అత్యంత కీలక పాత్ర పోషించారని తెలుస్తోంది. కొడుకు రాజకీయ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, అలాగే కుటుంబ బంధాలను కాపాడుకోవడానికి శోభ స్వయంగా కోడలు సంగీతతో మాట్లాడి, ఇరుపక్షాల మధ్య ఉన్న విభేదాలను పరిష్కారం అయ్యేలా చేసినట్లు సమాచారం. తల్లి చేసిన ఈ గట్టి ప్రయత్నాల వల్లనే విజయ్ – సంగీత మళ్లీ కలిసి ఒకే ఇంట్లో ఉండటానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు చెన్నై వర్గాల సమాచారం. విజయ్ త్వరలోనే పూర్తిస్థాయి రాజకీయాల్లోకి అడుగుపెట్టబోతున్న తరుణంలో.. భార్య సంగీత మళ్లీ ఆయన పక్కన చేరడం పొలిటికల్‌గా కూడా విజయ్‌కు చాలా ప్లస్ అవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇంకోపక్క విజయ్ కొడుకు జేసన్ సంజయ్ కి కూడా ఇప్పుడు తండ్రి సపోర్ట్ చాలా అవసరం. అందుకే సంగీత కూడా భర్తతో ఉండడానికి ఒప్పుకొన్నారని అంటున్నారు. ప్రేమ, పెళ్ళి అంటూ విజయ్ వెనుక తిరిగిన త్రిషకు ఇప్పటివరకు ఒరిగింది ఏం లేదు. అలాంటప్పుడు విజయ్ – సంగీత కలిసిపోతే త్రిష సైలెంట్ గా ఉంటుందా.. అన్న చర్చ కూడా సాగుతోంది.

# అభిషేక్ బెనర్జీ నివాసంలో పోలీసుల తనిఖీలు

## తాళం పగులగొట్టి సోదాలు చేశారని టిఎంసి ఆరోపణ

కోల్‌కతా,జూన్13(ప్రజా వీక్షణం):

తృణమూల్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ నివాసంలో పోలీసులు శుక్రవారం రాత్రి తనిఖీలు చేపట్టారు. అభిషేక్ బెనర్జీ వ్యక్తిగత సహాయకుడు సుమిత్ రాయ్ కోసం గాలిస్తున్న పోలీసులు కాళీఘాట్‌లోని అభిషేక్ నివాసానికి వెళ్లి తాళం పగులగొట్టి లోనికి ప్రవేశించినట్టు టీఎంసీ వర్గాలు తెలిపాయి. సోదాల అనంతరం పోలీస్ టీమ్ అక్కడి నుంచి వెళ్లిపోయింది. విషయం తెలిసిన పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ అక్కడకు చేరుకున్నారు. ఎన్నికల్లో పార్టీ టిక్కెట్లు ఆశచూపి కొందరి నుంచి సుమిత్ రాయ్ డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలకు సంబంధించి కోల్‌కతా పోలీసులు ఈ సోదాలు జరిపినట్టు చెబుతున్నారు. పోలీసుల తనిఖీలపై అభిషేక్ బెనర్జీ మండిపడ్డారు. పోలీసులు వచ్చినప్పుడు తన ఇంటికి తాళం వేసి ఉందని, తాళాలు పగులగొట్టి మరీ సోదాలు జరిపారని చెప్పారు. 'నా ఇల్లు మొత్తం గాలించారు. ఆయనను (సుమిత్ రాయ్) నేను దాచిపెట్టానో లేదో దర్యాప్తు ఏజెన్సీని అడగండి' అని మీడియాతో మాట్లాడుతూ అన్నారు. దీనికి ముందు శుక్రవారంనాడు అభిషేక్ బెనర్జీకి సీఐడీ నోటీసులు ఇచ్చింది. ఎన్నికల ప్రచారంలో రెచ్చగొట్టే ప్రకటనలు చేసిన ఆరోపణలపై జూన్ 16న తమ ముందు హాజరుకావాలని ఆ నోటీసులో పేర్కొంది. నేరుగా నోటీసులు అందజేసేందుకు అభిషేక్ నివాసానికి సీఐడీ టీమ్ వెళ్లింది. అయితే ఆ సమయంలో ఆయన అక్కడ లేకపోవడంతో సుమారు రెండు గంటల వేచి చూసిన అధికారులు కార్యాలయంలోని ఉద్యోగులకు నోటీసు అందజేసి వెళ్లిపోయారు. అభిషేక్ వ్యాఖ్యలపై బాగుయాటి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు కావడంతో సైబర్ క్రైమ్ పోలీసులు తొలుత విచారణ జరిపారు. అనంతరం కేసును సీఐడీకి అప్పగించారు. కాగా, టీఎంసీ ఎమ్మెల్యే మదన్ మిత్రాకు చెందిన పలు నివాసాలపై ఈడీ అధికారులు శనివారంనాడు దాడులు జరిపారు. భవానీపూర్‌లోని ఆయన నివాసంతో పాటు ఎనిమిది ప్రాంతాల్లో ఈడీ దాడులు జరిపినట్టు తెలుస్తోంది. మున్సిపల్ రిక్రూట్‌మెంట్ స్కామ్‌కు సంబంధించి ఈడీ ఈ దాడులు జరిపినట్టు చెబుతున్నారు.

# మ్యాగీ నూడిల్స్‌లో పురుగులు సోషల్ మీడియా వార్తలను

## ఖండించిన నెస్లే

న్యూఢిల్లీ,జూన్13(ప్రజా వీక్షణం):

మ్యాగీ నూడుల్స్‌లో పురుగులు ఉన్నాయంటూ సోషల్ మీడియాలో వెల్లువెత్తుతున్న విమర్శలపై నెస్లే ఇండియా సంస్థ స్పందించింది. అవన్నీ నిరాధార ఆరోపణలని స్పష్టం చేసింది. మ్యాగీ ప్యాకెట్‌లో పురుగులు కనిపించాయని ఓ నెటిజన్ చేసిన పోస్ట్ వైరల్ కావడంతో ఈ అంశంపై చర్చ మొదలైంది. భారత ఆహార భద్రతా ప్రమాణాల సంస్థ ఈ ఫిర్యాదుపై దృష్టి సారించి, సంస్థ నుంచి వివరణ కోరింది. తమ ఉత్పత్తులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని స్టాక్ ఎక్స్ఛేంజీలకు ఇచ్చిన ఫైలింగ్‌లో నెస్లే స్పష్టం చేసింది. మ్యాగీ నూడుల్స్‌పై ఆరోపణలు ఒక ధ్రువీకరించని సోషల్ మీడియా ఖాతా నుంచి వచ్చాయని నెస్లే ఇండియా స్పష్టం చేసింది. ఫిర్యాదు చేసిన వ్యక్తిని సంప్రదించి నమూనా పంపించాలని పలుమార్లు కోరినా ఎలాంటి స్పందనా రాలేదని తెలిపింది. దీంతో అసలు ఉత్పత్తి నమూనాను పరిశీలించే అవకాశం లభించలేదని పేర్కొంది. ఆరోపణలు వచ్చిన బ్యాచ్‌కు సంబంధించిన రిఫరెన్స్ నమూనాలను నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ లాబొరేటరీస్‌కు పంపించినట్టు నెస్లే వెల్లడించింది. ఆ పరీక్షల్లో ఎలాంటి పురుగులు లేదా ఇతర కలుషిత పదార్థాల ఆనవాళ్లు కనిపించలేదని, ఉత్పత్తి నాణ్యతా ప్రమాణాలకు పూర్తి అనుగుణంగా ఉందని రిపోర్ట్ వచ్చినట్టు కంపెనీ పేర్కొంది. వినియోగదారుల భద్రత, ఆహార నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడబోమని కంపెనీ మరోసారి స్పష్టం చేసింది.

# 15న తెరుచుకోనున్న పాఠశాలలు

## స్కూలు బస్సుల ఫిట్‌నెస్‌పై సర్వత్రా ఆందోళన

### వాహనాల ఫిట్‌నెస్‌పై రవాణాశాఖ మార్గదర్శకాలు జారీ

**హైదరాబాద్,జూన్13(ప్రజా వీక్షణం):**

ఈ నెల 15 నుంచి స్కూళ్లు తెరుచుకోనున్నాయి. కొత్త విద్యాసంవత్సరం మరికొద్ది రోజుల్లో ప్రారంభం కాబోతోంది. జూన్ 12 నుంచే ప్రారంభం కావాల్సిన స్కూళ్లు ఎండల కారణంతో 15 నుంచి తెరచుకోనున్నాయి. ప్రైవేట్ స్కూళ్ల బస్సుల భద్రతపై తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఫిట్‌నెస్ లేకుండా బస్సులు తిప్పితే ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలున్నాయని వాపోతున్నారు. దీంతో విద్యాసంస్థల వాహనాలకు ఫిట్‌నెస్ తప్పనిసరి అని రవాణా శాఖ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఫిట్‌నెస్ లేని, విద్యార్థులను లెక్కకుమించి ఎక్కించుకుని నడుపుతున్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వెహికల్స్‌కు పర్మిట్, ఇన్సూరెన్స్, కాలుష్య నియంత్రణ సర్టిఫికెట్ తప్పనిసరి అని తెలిపారు. డ్రైవర్లు లైసెన్స్ లేకుండా, ఓవర్ లోడ్‌తో వాహనాలు నడిపితే వెంటనే సీజ్ చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా 25,987 విద్యా సంస్థల బస్సులు ఉండగా 22,158 బస్సులు ఫిట్ నెస్ సర్టిఫికెట్ పొందాయని, మిగిలిన 3,829 బస్సులు వెంటనే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాలని చంద్రశేఖర్ గౌడ్ సూచించారు. ప్రైవేట్ స్కూళ్లు, కళాశాల యాజమాన్యాలు ఫీజులపై ఉన్న శ్రద్ధ, బస్సుల ఫిట్‌నెస్‌పై కూడా ఉండాలని పేర్కొంటున్నారు. ఏ చిన్న పొరపాటు జరిగినా ప్రమాదానికి దారి తీసే అవకాశముందని వాపోతున్నారు. స్కూల్ బస్సుకు పాఠశాల పేరు, ఫోన్ నెంబర్, చిరునామా, బస్సు ఎడమ వైపు పూర్తిగా కనిపించేలా ఉండాలి. వాహనాలు తప్పనిసరిగా పూర్తి కండీషన్‌లో ఉండాలని అధికారులు పేర్కొన్నారు. బస్సు, వ్యాన్‌కు రెండు వైపులా మిర్రర్స్ ఉండాలని, డ్రైవర్ వయస్సు 60ఏళ్లకు మించరాదని పేర్కొంటున్నారు. తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, డ్రైవర్లు మూడు నెలలకోసారి షుగర్, బీపీ, గుండె పరీక్షలు చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. అలాగే, ప్రతీ బస్సుకు ఒక అటెండర్ ఉండా లని, బస్సులో అగ్నిప్రమాద నివారణ పరికరాలు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ ఫస్ట్ ఎయిడ్ కిట్, అగ్నిమాపక యంత్రం తప్పనిసరిగా వెల్లడిస్తున్నారు. విద్యార్థులను తీసుకొచ్చే వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేయాలి. పాఠశాల ఉన్న ప్రాంతంలో రహదారిపై స్కూల్ జోన్ సైన్ బోర్డులు, రహదారి పై ప్రత్యేక రంగులు వేయించాలి. విద్యార్థులున్నారనే సంకేతాన్ని వాహనాల డ్రైవర్లు దూరం నుంచే గుర్తించేలా పిల్లల ఛాయాచిత్రాలతో బోర్డులు ఏర్పాటు చేయాలి. తరగతుల ప్రారంభం, ముగింపు సమయాల్లో రహదారిపై గేటు వద్ద రద్దీ సమస్య లేకుండా చూడాలి. పిల్లలు, వారి తల్లిదండ్రులు రోడ్డు దాటేలా జీబ్రా క్రాసింగ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. స్కూల్ బస్సులపై స్పెషల్ డ్రైవ్ నిర్వ హిస్తాం అని తెలిపారు. ఫిట్‌నెస్ లేకుండా తిరిగే స్కూల్ బస్సుల యాజమా న్యాలపై కఠినచర్యలు తీసుకుంటాం. ప్రైవేటు పాఠశాలల బస్సులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి. భద్రతా ప్రమాణాలు పాటి స్తూ పాఠశాలల బస్సులు నడపాలి. అనుభవం ఉన్న డ్రైవర్లను విధుల్లోకి తీసుకోవాలి. తల్లిదండ్రులు కూడా బస్సుల స్థితిపై ఫీడ్‌బ్యాక్ తీసుకొని పాఠశాలల యాజమాన్యాలకు రీమార్కులు తెలియజేయాలి. ప్రమాదాలు జరుగకుండా పాఠశాల యాజమాన్యాలు, డ్రైవర్లు, తల్లిదండ్రు లు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# పటాన్‌చెరులో భారీ సైబర్ మోసం

## విశ్రాంత ఉద్యోగిని భయపెట్టి రూ.58.94 లక్షల లూటీ

**సంగారెడ్డి,జూన్13(ప్రజా వీక్షణం):**

పటాన్‌చెరు శ్రీనగర్ కాలనీకి చెందిన విశ్రాంత ప్రైవేటు ఉద్యోగి మోహన్ రెడ్డి.. సైబర్ నేరగాళ్ల చేతిలో భారీ మోసానికి గురయ్యారు. మనీలాండరింగ్ కేసు పేరుతో భయపెట్టి ఆయన నుంచి మొత్తం రూ.58.94 లక్షలను దశలవారీగా వసూలు చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాధితుడికి.. ప్రవీణ్ కుమార్, రాజేష్ మిశ్రా అనే ఇద్దరు వ్యక్తులు ఫోన్ చేశారు. జెట్ ఎయిర్‌వేస్ మాజీ చైర్మన్ నరేశ్ గోయల్‌కు సంబంధించిన రూ.538 కోట్ల మనీలాండరింగ్ కేసులో ఆధార్ వివరాలు దుర్వినియోగమయ్యాయని ఆరోపిస్తూ మోహన్ రెడ్డిని బెదిరించారు. ఈ కేసులో మీ పేరుతో కూడా లావాదేవీలు జరిగాయని, దాదాపు రూ.2 కోట్ల ట్రాన్సాక్షన్లు, వాటిపై కమిషన్ తీసుకున్నారని చెప్పి ఆయనను భయభ్రాంతులకు గురిచేశారు. 'మీపై కేసు నమోదైంది, అరెస్ట్ చేయాల్సి ఉంటుంది' అంటూ ఒత్తిడి చేశారు. దీంతో భయపడిన మోహన్ రెడ్డి, దశలవారీగా పలు బ్యాంకు ఖాతాలకు మొత్తం రూ.58.94 లక్షలు బదిలీ చేశారు. అనంతరం ఇది మోసమని గుర్తించిన బాధితుడు వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుల బ్యాంకు ఖాతాలు, ఫోన్ నంబర్లు, లావాదేవీల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. సైబర్ నేరగాళ్లు తరచుగా అధికారులుగా నటిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని, ప్రజలు ఇలాంటి కాల్స్‌కు స్పందించవద్దని పోలీసులు సూచించారు.

# అసోంలో కుప్పకూలిన భారత వైమానికదళ విమానం

## ఐదురుగు వైమానికి సిబ్బంది మృతిచెందినట్లు సమాచారం

**గౌహతి,జూన్13(ప్రజా వీక్షణం):**

అస్సాంలోని జోర్హాట్ వైమానిక స్థావరంలో విమాన ప్రమాదం చోటుచేసుకుంది. భారత వైమానిక దళానికి చెందిన ఏఎన్-32 రవాణా విమానం ఎయిర్‌బేస్ లోపల ల్యాండ్ అవుతుండగా, మంటలు చెలరేగడంతో కూలిపోయింది. ఈ ఘటనలో వాయుసేనకు చెందిన ఐదుగురు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని ఐఏఎఫ్ అధికారులు వెల్లడించారు. తీవ్రంగా గాయపడిన కో-పైలట్‌కు ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు అత్యున్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఏఎన్-32 జెట్ దృఢమైన, రెండు ఇంజన్లు గల టర్బోప్రాప్ సైనిక రవాణా విమానం. తీవ్రమైన వాతావరణ పరిస్థితులను తట్టుకునేలా దీనిని రూపొందించారు. ఇది ఎత్తైన ప్రదేశాలలోని ఎయిర్‌ఫీల్డ్‌లలో, వేడి ఉష్ణమండల వాతావరణాల్లోనూ సమర్థంగా పనిచేస్తుంది. 7.5 టన్నుల సరకును, 50 మంది ప్రయాణికులను, 42 మంది పారాట్రూపర్‌లను రవాణా చేయగలదు. ప్రకృతి విపత్తుల సమయంలో మారుమూల ప్రాంతాలలో సామగ్రిని జారవిడవడానికి ఈ విమానాన్ని విస్తృతంగా ఉపయోగిస్తారు.

# ప్రైవేట్ నర్సింగ్‌హోమ్‌లో లింగనిర్ధారణ

## డెకాయ్ ఆపనరేషన్‌లో గుర్తించిన పోలీసులు

**హైదరాబాద్,జూన్13(ప్రజా వీక్షణం):**

వనస్థలిపురంలో లింగ నిర్ధరణ పరీక్షల ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. హయగ్రీవ ఆసుపత్రిలో పోలీసులు నిర్వహించిన డెకాయ్ ఆపరేషన్‌లో ఈ విషయం బయట పడింది. తొలుత మఫ్టీలో ఉన్న మహిళా కానిస్టేబుల్‌ను ఆసుపత్రికి పంపించారు. లింగనిర్ధరణ పరీక్షల గురించి ఆరా తీయగా.. చేస్తామని ఆసుపత్రి డైరెక్టర్, రిసెప్షనిస్ట్ హామీ ఇచ్చారు. అక్కడి నుంచి ఆమెను తుక్కుగూడ ల్యాబ్ టెక్నీషియన్ వద్దకు రిఫర్ చేశారు. మహిళా కానిస్టేబుల్‌తో పాటు తుక్కుగూడలోని శ్రీసాయి ధనుష్ క్లినిక్ ల్యాబ్‌కు చేరుకున్న పోలీసులు.. అక్కడ లింగ నిర్ధరణ పరీక్షలు చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. హయగ్రీవ ఆసుపత్రి డైరెక్టర్ కొర్ర రాజు, లోకేశ్, విజయ్‌కుమార్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. ఈ ముఠా వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రతికూల వాతావరణం

## శంషాబాద్ విమానాల దారి మళ్లింపు

**హైదరాబాద్,జూన్13(ప్రజా వీక్షణం):**

భారీ వర్షాల కారణంగా శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విమానాల రాకపోకలకు అంతరాయమేర్పడింది. ప్రతికూల వాతావరణం కారణంగా అధికారులు పలు విమానాలను దారి మళ్లించారు. ముంబయి, దిల్లీ, వారణాసి, బెంగళూరు, సింగపూర్ నుంచి వచ్చే విమానాలపై ప్రభావం పడింది. శంషాబాద్ విమానాశ్రయంలో ల్యాండింగ్‌కు పరిస్థితులు అనుకూలంగా లేవని అధికారులు చెబుతున్నారు. దీంతో కొన్ని విమానాలకు తాత్కాలికంగా అనుమతి నిరాకరించారు. విమానాల మళ్లింపుతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు.

# ఫోన్ ట్యాపింగ్‌లో తుమ్మల స్టేట్‌మెంట్ రికార్డు

**హైదరాబాద్,జూన్13(ప్రజా వీక్షణం):**

ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. గతంలో ట్యాపింగ్‌కు గురైన వాటిలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నంబర్ కూడా ఉండటంతో.. ఆయన స్టేట్‌మెంట్‌ను సిట్ రికార్డు చేసింది. 2023 ఎన్నికల సమయంలో తుమ్మల ఫోన్ ట్యాప్ అయినట్లు పోలీసులు తెలిపారు. మంత్రి ఇంటికెళ్లి.. ఆయన వినియోగించిన నంబర్ చూపి వివరాలు, స్టేట్‌మెంట్ నమోదు చేసుకున్నారు.

# పాస్ పోర్ట్ సేవల్లో తెలంగాణ పోలీస్ భేష్

## 19న ఢిల్లీలో జైశంకర్ చేతుల మీదుగా అవార్డు

**హైదరాబాద్,జూన్13(ప్రజా వీక్షణం):**

పాస్‌పోర్ట్ సేవల్లో తెలంగాణ పోలీసులకు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. దేశంలోనే ఉత్తమ పోలీసు ధ్రువీకరణ సేవలకు గాను 'ఇన్‌స్టిట్యూషనల్ పెర్ఫార్మెన్స్ అవార్డు' వరించింది. 2025-26 సంవత్సరంలో పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో అత్యుత్తమ పనితీరుకు గాను తెలంగాణ పోలీస్ శాఖకు ఈ అవార్డు లభించింది. ఈ మేరకు తెలంగాణ పోలీస్ శాఖను కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎంపిక చేసింది. ఈ అవార్డును అందుకోవాల్సిందిగా డీజీపీ సీవీ ఆనంద్‌కు విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారిక ఆహ్వానం పంపింది. జూన్ 19న న్యూఢిల్లీలో డీజీపీ ఈ అవార్డును అందుకోనున్నారు. కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జయశంకర్ చేతుల మీదుగా పురస్కార ప్రదానం జరుగనుంది. వేగవంతమైన, పారదర్శకమైన పోలీసు ధ్రువీకరణ సేవలకే ఈ గుర్తింపు లభించింది. సాంకేతిక ఆధారిత వెరిఫికేషన్ విధానం.. తెలంగాణ పోలీసులకు జాతీయ ఖ్యాతిని తెచ్చిపెట్టింది. ప్రజా కేంద్రిత సేవలు, సమర్థవంతమైన పనితీరుకు మరో నిదర్శనంగా ఈ అవార్డు నిలిచింది. ఈ ఘనత దేశవ్యాప్తంగా తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్ఠను మరింత పెంచింది. భవిష్యత్తులో మరింత మెరుగైన సేవలకు ఈ అవార్డు ప్రేరణగా నిలవనుంది.

# కారు చక్రాల కింద పడి మూడేళ్ల బాలుడు మృతి

## స్థానికుల ఆందోళన..

### కంపెనీ ముందు ధర్నా

**హైదరాబాద్,జూన్13(ప్రజా వీక్షణం):**

నగరంలోని మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో విషాద ఘటన చోటు చేసుకుంది. కారు చక్రాల కింద పడి మూడేళ్ల బాలుడు ప్రాణాలు కోల్పోయాడు. ఓ ప్రైవేటు కంపెనీకి చెందిన కారు కిందే బాలుడు శివం పడిపోయాడు. తీవ్ర గాయాలయాలతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ఘటనతో కుటుంబసభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కంపెనీ ముందు ధర్నాకు దిగారు. తమకు న్యాయం చేయాలంటూ కంపెనీ ఎదుట బైఠాయించి బంధువులు, కుటుంబసభ్యులు ఆందోళన చేపట్టారు.బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. న్యాయం జరిగేలా చూస్తామంటూ పోలీసులు నచ్చజెప్పడంతో కుటుంబసభ్యులు ఆందోళన విరమించారు. బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# జీడిమెట్లలో ఏడుగురు బంగ్లాదేశీయుల అరెస్ట్

## అక్రమంగా వచ్చినట్లు గుర్తింపు

**హైదరాబాద్,జూన్13(ప్రజా వీక్షణం):**

హ ఐదరాబాద్ జీడిమెట్లలో ఏడుగురు బంగ్లాదేశీయులను పోలీసులు అరెస్ట్ చేశారు. దేశంలోకి అక్రమంగా ప్రవేశించినట్లు పోలీసులు నిర్ధారించారు. గాజులరామారం హెచ్‌ఏఎల్ కాలనీలో అ÷-దదె ఇంట్లో బంగ్లా జాతీయులు నివాసం ఉంటున్నారు. పక్కా సమాచారం మేరకు దాడులు నిర్వహించిన పోలీసులు.. వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి ఇళ్లలో సోదాలు నిర్వహించగా.. చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్టులు, వీసాలు లేవని గుర్తించారు. ఇతర డాక్యుమెంట్లు లేకుండానే భారత్‌లో నివాసం ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. దేశంలోని పలు ప్రాంతాల్లోనూ బంగ్లాదేశీయులు చట్టవిరుద్ధంగా నివసిస్తున్నట్లు పోలీసులకు సమాచారం ఉంది. కుత్బుల్లాపూర్ డీసీపీ ఆదేశాల మేరకు వీరిపై పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగానే జీడిమెట్లలో ఏడుగురు బంగ్లాదేశీయులను అరెస్ట్ చేసిన పోలీసులు.. వారిని మెదక్ జిల్లా జోగిపేట డిపోర్టేషన్ సెంటర్‌కు తరలించారు. వీరిందరినీ తిరిగి వారి దేశానికి పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# మహిళలను కించపర్చేలా వ్యాఖ్యలు

## షబ్బీర్ అలీకి ఏఐసిసి షోకాజ్ నోటీస్

**హైదరాబాద్,జూన్13(ప్రజా వీక్షణం):**

కాంగ్రెస్ పార్టీలో అంతర్గత వివాదం మళ్లీ తెరపైకి వచ్చింది. కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్ అలీపై ఏఐసీసీ సీరియస్‌గా స్పందించింది. మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేసినట్లు ఆయనపై ఆరోపణలు వచ్చిన ఆడియో క్లిప్ వైరల్ కావడంతో పార్టీ హై కమాండ్ చర్యలకు దిగింది. ఈ వైరల్ అయిన ఆడియోలో షబ్బీర్ అలీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చీఫ్ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్‌తో పాటు మహిళలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ ఆడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో కాంగ్రెస్ పెద్దలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఏఐసీసీ క్రమశిక్షణ కమిటీ షబ్బీర్ అలీకి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఆయన ఈ వ్యాఖ్యలు చేయడంపై వివరణ ఇవ్వాలని హుకుం జారీ చేసింది. పార్టీ అంతర్గత వ్యవహారాలను పబ్లిక్‌లో చర్చకు తీసుకురావడంపై కూడా ఏఐసీసీ అసంతృప్తి వ్యక్తం చేసింది. మరోవైపు.. కామారెడ్డి కాంగ్రెస్‌లో వర్గపోరు మరింత ముదురుతున్నట్లు తెలుస్తోంది. షబ్బీర్ అలీ వర్గం, చంద్రశేఖర్ రెడ్డి వర్గం మధ్య విభేదాలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. అదే సమయంలో సొంత పార్టీ నేతలపై విమర్శలు, దుష్ప్రచారం జరుగుతోందని ఆరోపిస్తూ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ పరిణామాలతో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ రాజకీయాలు మరింత వేడెక్కాయి. పార్టీ క్రమశిక్షణ చర్యలు, వర్గపోరు, పరస్పర ఆరోపణలతో స్థానిక కాంగ్రెస్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# మహిళా పైలట్‌కు వేధింపులు: కేసు నమోదు

**హైదరాబాద్,జూన్13(ప్రజా వీక్షణం):**

హైదరాబాద్ సనత్‌నగర్‌లో ఓ మహిళా పైలట్‌కు వేధింపుల ఘటన కలకలం రేపింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కల్ట్ జిమ్ ఫిట్‌నెస్ మేనేజర్ సంతోష్‌గౌడ్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. జిమ్ ట్రైనింగ్ పేరుతో తనను లోబర్చుకునేందుకు ప్రయత్నించాడని, ఒప్పుకోకపోవడంతో ఇన్‌స్టాలో తనపై అసభ్య మెసేజ్‌లు పెట్టారని మహిళా పైలట్ ఫిర్యాదులో పేర్కొన్నారు. మేనేజర్ సంతోష్‌గౌడ్‌కు అతని గర్ల్ ఫ్రెండ్ రజనీ సహకరించిందని పోలీసులకు తెలిపారు.

# 26న యాంటీ డ్రగ్ 3కే రన్

## కరపత్రాన్ని ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే

**జగిత్యాల,జూన్13(ప్రజా వీక్షణం):**

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో జూన్ 26 న నిర్వహించనున్న 'యాంటీ డ్రగ్ 3కే రన్' కరపత్రాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువతను లక్ష్యంగా చేసుకుని సమాజాన్ని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల వ్యసనం దేశ భవిష్యత్తుకు తీవ్రమైన ముప్పుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ దుర్వినియోగంపై ప్రజల్లో, ముఖ్యంగా యువతలో అవగాహన పెంపొందించేందుకు ఐఎంఏ జగిత్యాల చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. సమాజంలో ఆరోగ్యకరమైన జీవన విధానాలను ప్రోత్సహించేందుకు వైద్యులు ముందుకు రావడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. రన్ స్ట్రాంగ్ లివ్ ఫ్రీ, సే నో టు డ్రగ్స్ అనే నినాదంతో నిర్వహించనున్న ఈ 3కే రన్ పాత బస్టాండ్ దగ్గర లోని శ్రీ వివేకానంద మినీ స్టేడియం నుండి ఐఎంఏ భవన్ వరకు జరగనుంది. విద్యార్థులు, యువత, వైద్యులు, ప్రజాప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మాదకద్రవ్యాల వ్యతిరేక సందేశాన్ని సమాజానికి చాటాలని ఆయన పిలుపునిచ్చారు..డాక్టర్ ఆకుతోట శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. యువతను వ్యసనాల బారిన పడకుండా కాపాడేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కోసం ఈ అవగాహన పరుగు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని, యువత ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సంకల్పిద్దామని వారు పిలుపునిచ్చింది. ఈ యాంటీ డ్రగ్ 3కే రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ జగిత్యాల కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస రెడ్డి, కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్ కుమార్, డాక్టర్ వడ్లూరి శ్రవణ్ కుమార్, డాక్టర్ బండెల విజయ్ , డాక్టర్ ఇనుగురతి రాజశేఖర్ పాల్గొన్నారు.

# మను భాకర్ కోచ్ జస్పాల్ రాణా కన్నుమూత



జస్పాల్ రాణా మరణం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన మరణం భారత క్రీడా రంగానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ దుఃఖసమయంలో రాణా కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, క్రీడా రంగానికి తన ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ ట్విట్టర్ (ఎక్స్)లో ఒక పోస్ట్ చేశారు. జస్పాల్ రాణా గుండెకి సంబంధించిన సమస్యతో మరణించినట్టు తెలుస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ మరణాలకు గుండె సంబంధిత వ్యాధులే ప్రధాన కారణం. భారతీయ క్రీడా అభిమానులకు షాకింగ్ న్యూస్. ప్రముఖ షూటర్, పిస్టల్ కోచ్ జస్పాల్ రాణా తన 49వ ఏట కన్నుమూశారు. గుండెకి సంబంధించిన ప్రాబమ్స్‌తో ఆయన మరణించినట్టు తెలుస్తుంది. జస్పాల్ రాణా మరణం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా మరణాలకు గుండె సంబంధిత వ్యాధులే ప్రధాన కారణం. ఇటీవలి గణాంకాల ప్రకారం, గుండె జబ్బులతో సంభవించే అకాల మరణాలలో 80% ఇప్పుడు మధ్య, తక్కువ ఆదాయ దేశాలలోనే సంభవిస్తున్నాయి. ఈ జాబితాలో భారతదేశం వంటి దేశాలు అగ్రస్థానంలో ఉన్నాయి. సరైన ఆహారపు అలవాట్లు లేకపోవడం, నిశ్చల జీవనశైలి వల్ల కొలెస్ట్రాల్, రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగి గుండె జబ్బుల ప్రమాదం గణనీయంగా పెరుగుతుంది. గుండె జబ్బు అనేది గుండెను ప్రభావితం చేసే ఒక పరిస్థితి. ఈ పరిస్థితులు గుండెలోని ఏ భాగాన్నైనా ప్రభావితం చేయవచ్చు. గుండెపోటు , గుండె ఆగిపోవడం, అరిథ్మియా వంటి పరిస్థితులు సర్వసాధారణం. గుండె జబ్బు లక్షణాలను గుర్తించడం ద్వారా, వీలైనంత త్వరగా దానిని గుర్తించి చికిత్స చేయడానికి సాయపడుతుంది. నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు కలికేష్ నారాయణ సింగ్ దేవ్ తెలిపిన వివరాల ప్రకారం.. జస్పాల్ రాణా శుక్రవారం తెల్లవారుజామున ఢిల్లీలోని ఒక ఆసుపత్రిలో శ్వాస విడిచారు. జర్మనీలోని మ్యూనిచ్‌లో జరిగిన ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ కప్ ముగించుకుని భారత బృందంతో కలిసి తిరిగి వస్తున్న సమయంలో ఆయన గుండెకి సంబంధించిన అనారోగ్యానికి గురయ్యారు. ఆయన ఛాతీనొప్పిని, అసౌకర్యాన్ని గ్రాస్ సమస్యగా భావించారు. ఆ తర్వాత ఈ లక్షణాలు ఎక్కువయ్యాయి. న్యూఢిల్లీలో ల్యాండ్ అయిన వెంటనే ఆయనను సాకేత్‌లోని మ్యాక్స్ ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ ఆయన ఆరోగ్యం మరింత క్షీణించడంతో వైద్యులు 'స్టెంట్వే సే ప్రక్రియను చేపట్టారు. చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచినట్లు మ్యాక్స్ ఆసుపత్రి యాజమాన్యం ధృవీకరించింది.

# కొత్త రికార్డు సృష్టించిన రోహిత్ శర్మ



టీమిండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ భారత వన్డే క్రికెట్ చరిత్రలోనే అత్యంత అరుదైన మైలురాయిని అధిగమించి సరికొత్త రికార్డు సృష్టించాడు. అఫ్ఘానిస్థాన్‌తో ధర్మశాలలో జరుగుతున్న తొలి వన్డేలో బరిలోకి దిగడం ద్వారా.. భారతదేశం తరపున అత్యధిక వయసులో వన్డే మ్యాచ్ ఆడిన క్రికెటర్‌గా రోహిత్ నిలిచాడు. ఈ క్రమంలో 39 ఏళ్ల 44 రోజుల వయసున్న రోహిత్.. 1989 నాటి మొహిందర్ అమర్‌నాథ్ (39 ఏళ్ల 36 రోజులు) ఆల్‌టైమ్ రికార్డును బద్దలు కొట్టాడు. టీమిండియా స్టార్ బ్యాటర్, మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ అరుదైన రికార్డు సాధించాడు. టీమిండియా తరపున వన్డే మ్యాచ్ ఆడిన అత్యధిక వయస్కుడిగా రికార్డు క్రియేట్ చేశాడు. అఫ్ఘానిస్థాన్‌తో ధర్మశాల వేదికగా జరుగుతున్న తొలి వన్డేలో బరిలోకి దిగిన రోహిత్ శర్మ.. భారత క్రికెట్ చరిత్రలో అత్యధిక వయసులో వన్డే మ్యాచ్ ఆడిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. ఈ క్రమంలోనే మోహిందర్ అమర్‌నాథ్‌ను అధిగమించాడు.గతంలో ఈ రికార్డు టీమిండియా మాజీ ప్లేయర్, 1983 వన్డే ప్రపంచకప్ విజేత జట్టు సభ్యుడు మొహిందర్ అమర్‌నాథ్ పేరిట ఉంది. ఆయన 39 ఏళ్ల 36 రోజుల వయసులో 1989లో తన కెరీర్‌లో చివరి వన్డే మ్యాచ్ ఆడారు. తాజాగా ఈ రికార్డును హిట్‌మ్యాన్ అధిగమించాడు. అఫ్ఘానిస్థాన్‌తో ధర్మశాలలో జరుగుతున్న తొలి వన్డేలో రోహిత్.. 39 ఏళ్ల 44 రోజుల వయస్సుతో బరిలోకి దిగాడు. 2007లో టీమిండియా తరపున తొలి మ్యాచ్ ఆడిన రోహిత్.. 19 ఏళ్లుగా జట్టులో కొనసాగుతున్నాడు. 2007లో రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్ అరంగేట్రం చేశాడు. కెరీర్‌లో తొలి నాలుగైదేళ్లు తీవ్ర ఒడిదొడుకులు ఎదుర్కొన్నాడు. టీ20 ప్రపంచకప్ 2007 విన్నింగ్ టీమ్‌లో సభ్యుడిగా ఉన్న అతడు.. ఆ తర్వాత అవకాశాలు కోల్పోయాడు. ముఖ్యంగా వన్డే ప్రపంచకప్ 2011లో జట్టులో చోటు దక్కించుకోలేక నిరాశకు లోనయ్యాడు. ఈ సమయంలో ధోనీ నిర్ణయం రోహిత్ కెరీర్‌ను మలుపుతిప్పింది. అప్పటివరకూ మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు వచ్చే.. హిట్‌మ్యాన్‌ను.. ధోనీ ఓపెనర్‌గా బరిలోకి దించాడు. ఇక అప్పటి నుంచి అతడు వెనక్కి తిరిగి చూసుకోలేదు. కీలక ఆటగాడిగా మారడంతో పాటు.. టీమిండియా మేటి కెప్టెన్‌లలో ఒకడిగా రికార్డు క్రియేట్ చేశాడు.వన్డే ప్రపంచకప్ 2023 భారత్ రన్నరప్‌తో సరిపెట్టుకున్నా రోహిత్ మాత్రం తన నాయకత్వ లక్షణాలతో అదరగొట్టాడు. తన సారథ్యంలో టీమిండియాకు టీ20 ప్రపంచకప్ 2024 టైటిల్ అందించాడు. టీ20, టెస్టులకు గుడ్‌బై చెప్పిన రోహిత్ శర్మ.. ప్రస్తుతం కేవలం వన్డేల్లో మాత్రమే ఆడుతున్నాడు. వన్డే ప్రపంచకప్ 2027లో ఆడటమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాడు. వన్డే ప్రపంచకప్ టైటిల్ కల నెరవేరాలంటే రోహిత్ శర్మకు.. వచ్చే 18 నెలలు కీలకం కానుంది.

## టీమిండియా తరపున డెబ్యూ చేసిన హర్ష్ దూబె , గుర్నూర్ బ్రార్

భారత్, అఫ్ఘానిస్థాన్ మధ్య ధర్మశాల వేదికగా జరగాల్సిన తొలి వన్డే ఎట్టకేలకు ప్రారంభమైంది. వర్షం కారణంగా టాస్ ఆలస్యం కావడంతో మ్యాచ్‌ను ఇరు జట్లకు 25 ఓవర్ల చొప్పున కుదించారు. టాస్ గెలిచిన భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. ఈ మ్యాచ్ ద్వారా టీమిండియా తరపున హర్ష్ దూబె, గుర్నూర్ బ్రార్ వన్డేల్లోకి అరంగేట్రం చేయగా.. గాయం తర్వాత రోహిత్ శర్మ రీఎంట్రీ ఇస్తున్నాడు.భారత్, అఫ్ఘానిస్థాన్ జట్ల మధ్య తొలి వన్డే మ్యాచ్ ఎట్టకేలకు ప్రారంభమైంది. నిజానికి ధర్మశాల వేదికగా మధ్యాహ్నం 1.30 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం కావాల్సింది. కానీ వర్షం అంతరాయం కలిగించడంతో టాస్ ఆలస్యమైంది. చివరకు వరుణుడు కరుణించడంతో అంపైర్లు టాస్ వేశారు. టాస్ గెలిచిన భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. వర్షం కారణంగా మ్యాచ్‌ను 25 ఓవర్ల చొప్పున కుదించారు.ఈ మ్యాచ్‌లో టీమిండియా తరపున ఇద్దరు ప్లేయర్లు డెబ్యూ చేశారు. ఐపీఎల్‌లో సత్తాచాటిన హర్ష్ దూబె , గుర్నూర్ బ్రార్.. భారత జట్టు తరపున తొలి మ్యాచ్ ఆడుతున్నారు. హర్ష్ దూబె ఐపీఎల్ 2026లో సన్ రైజర్స్ తరపున ఆడాడు. 8 మ్యాచులలో 8 వికెట్లు తీశాడు. యశస్వి జైశ్వాల్, ప్రిన్స్ యాదవ్, కుల్‌దీప్ యాదవ్‌కు తుది జట్టులో చోటు దక్కలేదు. రోహిత్ శర్మతో కలిసి శుభ్‌మన్ గిల్ ఇన్నింగ్స్ ప్రారంభించనుండగా.. విరాట్ కోహ్లీ 3వ స్థానంలో ఇషాన్ కిషన్ బ్యాటింగ్‌కు దిగనున్నాడు. మరోవైపు తాము టాస్ గెలిచినా.. తొలుత బౌలింగ్ ఎంచుకునే వాళ్లమని అఫ్ఘానిస్థాన్ కెప్టెన్ హష్మతుల్లా షాహిదీ చెప్పాడు. ఇద్దరు పేసర్లు, ఒక ఆల్‌రౌండర్, ముగ్గురు స్పిన్నర్లతో తాము బరిలోకి దిగుతున్నట్లు వెల్లడించాడు. కాగా గాయం కారణంగా ఐపీఎల్ 2026లో కొన్ని మ్యాచ్‌లకు దూరమైన రోహిత్ శర్మ.. ఈ సిరీస్‌తో రీఎంట్రీ ఇస్తున్నాడు. దీంతో అతడు ఎలాంటి ప్రదర్శన చేస్తాడనేది ఆసక్తికరంగా మారింది. ఈ సిరీస్‌లో ఆడితేనే అతడు వన్డే ప్రపంచకప్ 2027 రేసులో ఉండే అవకాశం ఉంది.

### తుది జట్లు ఇవే..

టీమిండియా: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, వాషింగ్టన్ సుందర్, నితీశ్ కుమార్ రెడ్డి, హర్ష్ దూబె, గుర్నూర్ బ్రార్ , అర్షదీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ అఫ్ఘానిస్థాన్: ఇబ్రహీం జద్రాన్, రహ్మానుల్లా గుర్బాజ్ (వికెట్ కీపర్), సెదికుల్లా అటల్, రెహ్మత్ షా, హష్మతుల్లా షాహిది (కెప్టెన్), అజ్మతుల్లా ఒమర్‌జాయ్, మహమ్మద్ నబీ, రషీద్ ఖాన్, మహమ్మద్ సలీమ్ సఫీ, ఘజన్‌ఫర్, జియా ఉర్ రెహ్మాన్ షరిఫ్





# కేన్ రిటైర్మెంట్‌పై కోహ్లీ ఎమోషనల్ పోస్ట్

న్యూజిలాండ్ దిగ్గజ బ్యాటర్ కేన్ విలియమ్సన్ అంతర్జాతీయ క్రికెట్‌కు హఠాత్తుగా రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో, టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. అండర్-19 రోజుల నుంచి తమ మధ్య ఉన్న ప్రత్యర్థిత్వం కాలక్రమేణా గొప్ప స్నేహంగా ఎలా మారిందో కోహ్లీ గుర్తుచేసుకున్నాడు. మైదానంలోనే కాకుండా వ్యక్తిగత జీవితంపై ఇద్దరూ పంచుకున్న ఆలోచనలు ఎప్పటికీ ప్రత్యేక జ్ఞాపకాలుగా ఉంటాయని పేర్కొన్నాడు. నీ జీవితం ఇప్పుడే మొదలైంది మిత్రమా అంటూ కేన్‌కు శుభాకాంక్షలు తెలిపాడు.ప్రపంచ క్రికెట్‌లో ఫ్యాబ్-4లో ఒకడిగా పేరు పొందిన న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ కేన్ విలియమ్సన్ అనూహ్యంగా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఓ పక్క ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్ కోసం ఇంగ్లీష్ గడ్డపై పర్యటనలో ఉన్న కేన్.. అనూహ్యంగా ఆటకు వీడ్కోలు పలికాడు. రెండో టెస్టు ప్రారంభానికి ముందు అతడు ఈ నిర్ణయం తీసుకున్నాడు. దీంతో క్రికెట్ ప్రపంచాన్ని ఒక్కసారిగా ఆశ్చర్యపరిచాడు. అయితే ఈ నిర్ణయంపై టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ స్పందించాడు. రిటైర్మెంట్ ప్రకటన తర్వాత కేన్ విలియమ్సన్‌కు శుభాకాంక్షలు చెబుతూ ఎక్స్‌లో పోస్ట్ పెట్టాడు. అతడితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యాడు. "ప్రత్యర్థులుగా ప్రారంభమైన మన ప్రయాణం.. కాలక్రమేణా స్నేహంగా మారింది. ఎన్నో ఏళ్లుగా నీ ఆటను చూస్తూ.. నీతో పోటీ పడటం గొప్ప అనుభవంగా భావిస్తున్నా. అంతకంటే ఎక్కువగా క్రికెట్‌తో పాటు వ్యక్తిగత జీవితంపై మనం పంచుకున్న ఆలోచనలు విలువైనవిగా అనిపిస్తాయి. మనమిద్దరం కలిసి మాట్లాడుకున్న క్షణాలు నాకు ప్రత్యేక జ్ఞాపకంగా నిలుస్తాయి. నీ జీవితంలో అంతా మంచే జరగాలని కోరుకుంటున్నా. క్రికెట్ కోసం నీ సర్వస్వాన్ని ధారపోశావు. ఇప్పుడు ఆ విజయాలను ఆస్వాదించే సమయం వచ్చింది. నీ జీవితం ఇప్పుడే మొదలైంది మిత్రమా" అని విరాట్ కోహ్లీ సోషల్ మీడియాలో పోస్టు

# జీ5లో ఫిఫా వరల్డ్ కప్..

ఫిఫా వరల్డ్ కప్ 2026 ప్రారంభానికి కొన్ని రోజుల ముందే ఇండియాలోని ఫుట్‌బాల్ ఫ్యాన్స్‌కు ఒక బిగ్ గుడ్ న్యూస్ అందింది. ఇండియాకు చెందిన ప్రముఖ బ్రాడ్‌కాస్టర్లు ఫిఫా సంస్థతో రేట్ల విషయంలో చర్చల లూప్‌లో ఇరుక్కుపోయిన వేళ, జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుంది. తన సరికొత్త స్పోర్ట్స్ ఛానెల్ 'యునైట్8'), డిజిటల్ ప్లాట్‌ఫామ్ జీ5 ల ద్వారా ఈ మెగా టోర్నీని ఇండియాలో టెలికాస్ట్ చేయనుంది. ఈ బిగ్ డెసిషన్ వెనుక ఉన్న లాంగ్ టర్మ్ విజన్ గురించి యునైట్8 స్పోర్ట్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ భవేష్ జనవ్లేకర్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఫిఫా వరల్డ్ కప్ రైట్స్ కోసం ఇతర పెద్ద నెట్‌వర్క్‌లు వెనకడుగు వేసినా జీ గ్రూప్ ఎందుకు ముందుకు వచ్చిందనే దానికి భవేష్ క్లారిటీ ఇచ్చారు. స్పోర్ట్స్ అనేది తమకు షార్ట్ టర్మ్ గేమ్ కాదని, మార్కెట్ శబ్దాలను పట్టించుకోకుండా లాంగ్ టర్మ్ స్ట్రాటజిక్ నమ్మకంతోనే ఈ డెసిషన్ తీసుకున్నట్లు స్పష్టం చేశారు. ఫిఫా వరల్డ్ కప్ అనేది కేవలం ఒక టోర్నమెంట్ మాత్రమే కాదని, గ్లోబల్ స్పోర్ట్స్ ఇండస్ట్రీలో ఒక స్ట్రాంగ్ ఫౌండేషన్ క్రియేట్ చేయడానికి ఇది హెల్ప్ అవుతుందని చెప్పారు. ఇండియాలో యంగ్ అండ్ డిజిటల్ వ్యూయర్స్ ఇంట్రెస్ట్స్ మారుతున్నాయని, అందువల్ల మల్టీలింగ్వల్ కవరేజ్, రీజనల్ లాంగ్వేజెస్ సపోర్ట్‌తో ఈ మ్యాచ్‌లను అందరికీ అందుబాటులోకి తెస్తున్నట్లు వివరించారు. ఇండియాలో కేవలం క్రికెట్ మాత్రమే కాకుండా ఫుట్‌బాల్, కబడ్డీ లాంటి ఆటలకు కూడా విపరీతమైన క్రేజ్ పెరుగుతోందని భవేష్ అన్నారు. వెస్ట్ బెంగాల్, కేరళ, గోవా, నార్త్ ఈస్ట్ రాష్ట్రాల్లో ఫుట్‌బాల్‌కు ఒక కల్చరల్ కనెక్ట్ ఉందని గుర్తు చేశారు. ఆల్రెడీ జీ5 ద్వారా కలకత్తా ఫుట్‌బాల్ లీగ్, బెంగాల్ సూపర్ లీగ్ లను ప్రసారం చేసి సక్సెస్ అయ్యామని చెప్పారు. ఐఎల్‌టి20, యూపీ కబడ్డీ లీగ్ లాంటి ప్రాపర్టీస్ ద్వారా ఇండియా అంతటా అన్ని ప్రాంతాల ఆడియన్స్‌కు రీచ్ అవ్వడమే తమ టార్గెట్ అని వెల్లడించారు.



# వైభవ్ సూర్యవంశీ అద్భుత బాలుడు

### భారత క్రికెట్‌కు లభించిన ఒక నిధి

### సీనియర్ల కన్నా అద్భుతంగా బ్యాటింగ్

### వైభవ్ సూర్యవంశీది ప్రత్యేకమైన కేటగిరీ

### దక్షిణాఫ్రికా పేసర్ డేల్ స్టెయిన్ ప్రశంసా

పీఎల్ 2026లో వైభవ్ సూర్యవంశీ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. అందరినీ తనవైపు తిప్పుకున్నాడు. ఆరెంజ్ క్యాప్ హోల్డర్‌గా నిలిచాడు. అత్యధిక సిక్సర్లు కూడా బాదాడు. త్వరలోనే టీమిండియా తరపున అరంగేట్రం కూడా చేయనున్నాడు. ప్రస్తుతం అతడి పేరు దేశంలో మార్మోగుతుంది.ఈ క్రమంలో దక్షిణాఫ్రికా దిగ్గజ పేసర్ డేల్ స్టెయిన్ వైభవ్ సూర్యవంశీపై సంచలన కామెంట్స్ చేశాడు. సూర్యవంశీ కెరీర్ ముగిసే సమయానికి ఆ ఇద్దరి రికార్డులను బద్దలు కొడతాడంటూ కామెంట్స్ చేశాడు. దక్షిణాఫ్రికా టీ20 లీగ్ ( సీజన్ 5 ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్టెయిన్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. దక్షిణాఫ్రికాలో వైభవ్ సూర్యవంశీ స్థాయిని అందుకోగల యువ ఆటగాళ్లు ఎవరైనా ఉన్నారా? అని ప్రశ్నించగా, స్టెయిన్ చాలా స్పష్టమైన సమాధానం ఇచ్చారు. "వైభవ్ సూర్యవంశీ ఒక ప్రత్యేకమైన కేటగిరీ. ప్రస్తుతం అంతర్జాతీయ క్రికెట్ ఆడుతున్న చాలా మంది సీనియర్ ఆటగాళ్ల కంటే అతడు అద్భుతంగా బ్యాటింగ్ చేస్తున్నాడు. అతడొక అద్భుత బాలుడు, భారత క్రికెట్‌కు లభించిన ఒక నిధి" అని కొనియాడారు."మనం సచిన్, విరాట్ కోహ్లీ లాంటి గొప్ప ఆటగాళ్ల గురించి మాట్లాడుకుంటాం. కానీ ఈ కుర్రాడు రాబోయే రోజుల్లో ఒక విస్ఫోటనంలా మారబోతున్నాడు. కెరీర్ ముగిసే సమయానికి సచిన్, కోహ్లీ ఇద్దరినీ కలిపినా వారి కంటే పెద్ద స్టార్ అవుతాడు" అని స్టెయిన్ అత్యంత ప్రతిష్టాత్మకమైన అంచనా వేశారు. రాజస్థాన్ రాయల్స్ తరపున ఓపెనర్‌గా బరిలోకి దిగిన ఈ 15 ఏళ్ల ఎడమచేతి వాటం బ్యాటర్ ఐపీఎల్ 2026 సీజన్‌లో బౌలర్లకు చుక్కలు చూపించాడు. 16 మ్యాచుల్లో ఏకంగా 776 పరుగులు సాధించి ప్రతిష్టాత్మక 'ఆరెంజ్ క్యాప్'కైవసం చేసుకున్నాడు. ఈ టోర్నీలో 237.30 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేయడమే కాకుండా, ఏకంగా 72 సిక్సర్లు బాది ఒకే ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన క్రిస్ గేల్ పాత రికార్డును బద్దలు కొట్టాడు. ఈ అసాధారణ ప్రదర్శన కారణంగానే వైభవ్ సూర్యవంశీ త్వరలో జరగబోయే ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనల కోసం భారత టీ20 జట్టుకు కూడా ఎంపికయ్యాడు. వైభవ్ సూర్యవంశీ ప్రతిభను ఆకాశానికెత్తిన స్టెయిన్, అదే సమయంలో బీసీసీఐని హెచ్చరించాడు. "గొప్ప బాధ్యతలతో పాటు గొప్ప ఫలితాలు వస్తాయి. కానీ ఈ వయసులో అతడిని ఎలా మేనేజ్ చేస్తారు, ఎలా చూసుకుంటారు అనేది చాలా ముఖ్యం. అతడిని సరిగ్గా చూసుకోకపోతే, త్వరగానే ఆ అద్భుతమైన టాలెంట్‌ను భారత్ కోల్పోయే ప్రమాదం ఉంది" అని స్టెయిన్ హెచ్చరించారు.అంతర్జాతీయ క్రికెట్‌లో 699 వికెట్లు పడగొట్టిన స్టెయిన్‌ను 'ఈ కుర్రాడిని ఎలా ఔట్ చేయాలి?' అని అడగ్గా.. "నేను అతడి ఆటను పూర్తిగా విశ్లేషించలేదు. కానీ ఐపీఎల్‌లో కాగిసో రబాడా అతడికి బాగా బౌలింగ్ చేశాడు. వైభవ్ ఇంకా చాలా చిన్నవాడు (15 ఏళ్లు). కాబట్టి బౌలర్లు షార్ట్ పిచ్ బంతులతో అతడి మైండ్‌తో ఆడాలి. క్రికెట్‌లో భయపెట్టే గుణం ముఖ్యం. షార్ట్ బాల్స్ వేసి కాస్త భయం పుట్టిస్తే అతడిని కట్టడి చేయవచ్చు" అని తన వ్యూహాన్ని పంచుకున్నారు.

# ఓ సుకుమారి... టీజర్ విడుదల

తిరువీర్, ఐశ్వర్య రాజేశ్ జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'ఓ..! సుకుమారి'. భరత్‌దర్శన్ దర్శకుడు. గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై తెరకెక్కుతున్న చిత్రమిది. మహేశ్వరరెడ్డి మూలి నిర్మిస్తున్నారు. దాదాపు చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా శనివారం టీజర్ విడుదలైంది. ఒక్క నిజం దాచి పెట్టి కథానాయకుడిగా పెళ్లి చేస్తే ఏం జరిగిందన్న ఆసక్తికర అంశానికి వినోదాన్ని జోడించి ఈ మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. ఝాన్సీ, మురళీధర్‌గౌడ్, ఆనంద్, అంజిమామ, శివానంద్, కోట జయరామ్ తదితరులు నటిస్తున్నారు.




# కలెక్షన్లలో దూసుకెళ్తున్న పెద్ది

## - ఏకంగా రూ.366 కోట్ల గ్రాస్ వసూళ్లు

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా నటించిన 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. దర్శకుడు బుచ్చిబాబు సన తెరకెక్కించిన ఈ ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామా ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ పొందుతూ భారీ వసూళ్లతో దూసుకుపోతోంది. విడుదలైన తొలి రోజు నుంచే పాజిటివ్ రెస్పాన్స్ అందుకున్న ఈ చిత్రం ఇప్పుడు రామ్ చరణ్ కెరీర్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన సోలో చిత్రంగా నిలిచే దిశగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా సంచలన వసూళ్లు నమోదు చేసిన 'పెద్ది' తాజాగా మరో కీలక మైలురాయిని అందుకుంది. సినిమా విడుదలై తొమ్మిది రోజులు పూర్తయిన సందర్భంగా చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా కలెక్షన్ల వివరాలను ప్రకటించింది. మేకర్స్ వెల్లడించిన సమాచారం ప్రకారం, 'పెద్ది' ప్రపంచవ్యాప్తంగా తొలి తొమ్మిది రోజుల్లో ఏకంగా రూ.366 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. ఈ భారీ వసూళ్లతో రామ్ చరణ్ కెరీర్‌లో 'పెద్ది' రెండో అతిపెద్ద గ్రాసర్‌గా నిలిచింది. ముఖ్యంగా సోలో హీరోగా చరణ్ నటించిన చిత్రాల్లో అత్యధిక వసూళ్లు రాబట్టిన సినిమాగా ఇది రికార్డు సృష్టించింది. గ్రామీణ నేపథ్యం, క్రీడా అంశాలు, భావోద్వేగాలతో కూడిన కథ ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి సినిమాకు మంచి ఆదరణ లభిస్తోంది. ప్రస్తుతం వీకెండ్ బుకింగ్స్ కూడా ఆశాజనకంగా ఉన్నట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. 'పెద్ది' త్వరలోనే రూ.400 కోట్ల గ్రాస్ క్లబ్‌లోకి చేరడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. వీకెండ్ ముగిసే నాటికి ఈ చిత్రం 400 కోట్ల మార్కును అందుకుంటుందా లేదా అనే అంశంపై సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. ప్రస్తుతం మార్కెట్‌లో పెద్ద సినిమాల పోటీ లేకపోవడం, కుటుంబ ప్రేక్షకుల మద్దతు కొనసాగుతుండటం 'పెద్ది'కి అదనపు బలంగా మారింది. ఈ చిత్రంలో రామ్ చరణ్ నటనకు ప్రేక్షకులతో పాటు విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు లభిస్తున్నాయి. పాత్రలో ఆయన చూపించిన భావోద్వేగాలు, క్రీడాకారుడిగా చేసిన పరివర్తన సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. దర్శకుడు బుచ్చిబాబు సానా కథను తెరకెక్కించిన తీరు కూడా ప్రత్యేక ప్రశంసలు అందుకుంటోంది.






# హాలీవుడ్‌లో మైఖేల్ మూవీ చరిత్ర

## సుమారు రూ. 8,673 కోట్ల భారీ వసూళ్లు

పాప్ సింగర్ మైఖేల్ జాక్సన్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన బయోపిక్ 'మైఖేల్' ప్రపంచవ్యాప్తంగా సరికొత్త రికార్డులు సృష్టిచింది. ఇప్పటివరకు మ్యూజిక్ బయోపిక్ చిత్రాలలో అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా ఉన్న 'బోహేమియన్ రాప్సోడి' రికార్డును ఈ చిత్రం తాజాగా దాటేసింది. హాలీవుడ్ మీడియా కథనాల ప్రకారం, 'మైఖేల్' సినిమా ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా 911.9 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 8,673 కోట్లు) భారీ వసూళ్లను రాబట్టింది. దీంతో గతంలో 910.9 మిలియన్ డాలర్ల లైఫ్‌టైమ్ కలెక్షన్లతో అగ్రస్థానంలో ఉన్న 'బోహేమియన్ రాప్సోడి'ని ఇది వెనక్కి నెట్టి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. మరోవైపు 2022లో వచ్చిన ఎల్విస్ ప్రెస్లీ బయోపిక్ 'ఎల్విస్' రికార్డులను కూడా ఈ చిత్రం బద్దలు కొట్టింది. ఈ సినిమాకు ఆంటోయిన్ ఫుక్వా దర్శకత్వం వహించగా.. జాక్సన్ మేనల్లుడు జాఫర్ జాక్సన్ టైటిల్ రోల్‌లో నటించాడు. ఈ చిత్రం ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్ వీడియోలో రెంటల్ విధానంలో స్ట్రీమింగ్ అవుతుంది.




# ఓటీటీలోకి వచ్చిన దృశ్యం-3

మలయాళ చిత్ర పరిశ్రమలో సూపర్ స్టార్ మోహన్ లాల్, సంచలన దర్శకుడు జీతూ జోసెఫ్ కాంబినేషన్‌లో వచ్చిన 'దృశ్యం' సిరీస్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇప్పటికే వచ్చిన రెండు భాగాలు దేశవ్యాప్తంగా సంచలన విజయం సాధించగా.. ఇటీవల విడుదలైన మోస్ట్ అవైటెడ్ సీక్వెల్ 'దృశ్యం 3' కూడా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబట్టింది. అయితే థియేటర్లలో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ క్రైమ్ సస్పెన్స్ థ్రిల్లర్, విడుదలైన నెలలోపే ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై అలరించేందుకు సిద్ధమైంది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో భారీ ధరకు కైవసం చేసుకుంది. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రం జూన్ 18 నుంచి ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారికంగా ప్రకటించారు. అయితే మలయాళంలో బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన ఈ చిత్రం, తెలుగు బాక్సాఫీస్ వద్ద మాత్రం ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. ప్రస్తుతానికి ఈ సినిమా కేవలం మలయాళం భాషలోనే స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది. తెలుగుతో పాటు ఇతర దక్షిణాది భాషల డబ్బింగ్ వెర్షన్ల విడుదలపై ఓటీటీ సంస్థ నుంచి ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

# మళయాళ క్రైమ్ థ్రిల్లర్ ధృడం





మలయాళంలో మంచి విజయాన్ని అందుకున్న 'దృఢం' ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేసింది. జియో హాట్‌స్టార్ వేదికగా తెలుగులోనూ స్ట్రీమింగ్ అవుతున్నది. విజయ్ (షేన్ నిగమ్) శిక్షణ అనంతరం తొలిసారి కుజినీలం పోలీస్‌స్టేషన్‌కు ఎస్సైగా వెళ్తాడు. ఆ ఊరు, ఆ ప్రాంతం శాంతిభద్రతలకు నెలవు. చాలా ప్రశాంతమైన వాతావరణం. స్టేషన్‌కు వెళ్లిన తర్వాత అందులో పనిచేస్తున్న పోలీసులందరూ ఎంతో స్నేహంగా ఉంటారు. డ్యూటీల విషయంలో ఒకరికి ఒకరు తోడుగా ఉంటూ ఒక కుటుంబంలా కలిసి పనిచేస్తుంటారు. ఎస్సైగా విజయ్ బాధ్యతలు తీసుకున్న రెండు రోజులకే ఊరి చివరన గుర్తుపట్టలేని స్థితిలో శవం బయటపడుతుంది. కేసు నమోదు చేసి, విచారణ మొదలుపెట్టిన మరుసటి రోజే స్థానిక ÷నాన్స్ కంపెనీలో దోపిడీ జరుగుతుంది. 120 సవర్ల బంగారం, రూ.50లక్షల నగదు దోచేస్తారు. ప్రశాంతమైన ఊళ్లో ఇలా జరుగుతున్నాయేంటి? అనుకునేలోపే డ్యామ్ దగ్గర మరో శవం బయటపడుతుంది. దీంతో ఆ ఏరియా గురించి వార్తల్లో చర్చనీయాంశమవుతుంది. ఈ కేసులను పరిష్కరించాలని ఎస్సై విజయ్‌పై ఉన్నతాధికారులు ఒత్తిడి తెస్తారు. ఎటు వెళ్లినా ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో విజయ్ తలపట్టుకుని కూర్చొంటాడు. వారం రోజుల్లో కేసు పరిష్కరించకపోతే, ఆ బాధ్యతలు వేరొకరికి అప్పగిస్తామని ఉన్నతాధికారులు హెచ్చరిస్తారు. మరి ఆ శవాలు ఎవరివి? వాళ్లను ఎవరైనా హత్య చేశారా? ÷నాన్స్ కంపెనీలో దోపిడీ చేసిందెవరు? తదితర విషయాలను విజయ్ ఎలా కనిపెట్టాడు? ఈ క్రమంలో అతడికి ఎదురైన సవాళ్లు ఏంటి? అన్నది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ప్రేక్షకులను కుర్చీ అంచున కూర్చోబెట్టి, అలరించడంలో క్రైమ్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్‌లు ఎప్పుడూ ముందుంటాయి. అయితే, ఆ కథ.. విచారణ జరిగే తీరును తెరపై ఎలా ప్రజెంట్ చేశారన్న దానిపైనే మూవీ విజయం ఆధారపడి ఉంటుంది. ఈ విషయంలో 'దృఢం' దర్శకుడు మార్టిన్ జోసెఫ్ మంచి మార్కులు కొట్టేశారు. ఇప్పటివరకూ చూసిన క్రైమ్ థ్రిల్లర్లకు పూర్తి భిన్నమైన క్లైమాక్స్ ట్విస్ట్‌తో దీనిని తీర్చిదిద్దారు. కొత్తగా ఎస్సైగా చేరిన ఓ యువకుడిని చుట్టుముట్టిన కేసులను ఎలా పరిష్కరించాడన్నది ఈ కథకు మూలమైనా, దాన్ని ఆద్యంతం ఉత్కంఠ కలిగించేలా తీర్చిదిద్దారు. విజయ్ వ్యక్తిత్వం, ప్రశాంతమైన కుజినీల ప్రాంతం, అక్కడి పోలీస్‌స్టేషన్‌లో సహచరుల స్నేహభావం తదితర సన్నివేశాలతో కథా ప్రపంచాన్ని ప్రేక్షకుడికి పరిచేయం చేసిన దర్శకుడు.. మొదటి శవం బయటపడగానే అసలు కథను పట్టాలెక్కించాడు. ఫైనాన్స్ కంపెనీతో దోపిడీ ఘటనతో కథలో వేగం పెంచాడు. ఇక్కడి నుంచి మొదలయ్యే ఇన్వెస్టిగేషన్, ఆధారాల కోసం విజయ్ అండ్ టీమ్ చేసే ప్రయత్నాలు కాస్త రొటీన్‌గానే అనిపిస్తాయి. ఒకవైపు ఇన్వెస్టిగేషన్ సాగుతున్నా, మరోవైపు కొత్త తలనొప్పులు విజయ్‌ను చుట్టుముట్టే సన్నివేశాలు చూస్తుంటే, కథానాయకుడు వీటిని ఎలా అధిగమిస్తాడన్న ఆసక్తి ప్రేక్షకుడిలో కలుగుతుంది. హంతకుడు ఎవరో పట్టుకునే క్రమంలో వచ్చే విరామ సన్నివేశాలు మరింత ఉత్కంఠ కలిగిస్తాయి. రెప్పపాటులో హంతకుడిని తప్పించి, ద్వితీయార్థంపై ఆసక్తిని కలిగించాడు దర్శకుడు. తన మొదటి కేసును ఎలాగైనా విచారణ చేయాలన్న 'దృఢ' సంకల్పంతో తప్పు ఎక్కడ జరుగుతుందో విజయ్ వెతుక్కుంటూ వెళ్లే క్రమం మరింత ఆసక్తికరంగా ఉంటుంది. ÷వరి 20 నిమిషాల్లో సాగే యాక్షన్, నిందితులపై విజయ్ చేసే పోరాటం అలరిస్తాయి. పోలీస్‌స్టేషన్ బోర్డును చూపిస్తూ 'దృఢం' టైటిల్ వేసి, కథ, కథానాయకుడి పాత్రకు జస్టిఫికేషన్ ఇస్తూ జూమ్ అవుట్ చేసే సీన్ చూసిన తర్వాత ప్రేక్షకుడి మదిలో ఓ మంచి ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ చూశామన్న భావన కలుగుతుంది.



# 80 ఏళ్ల వయసులోనూ అమితాబ్ సరికొత్త రికార్డు

## ఏకబిగిన 12 లఘుచిత్రాల షూట్

వయసు కేవలం ఓ సంఖ్య మాత్రమే.. పనిపై ఆసక్తి ఉంటే అలుపనేదే రాదని మరోసారి నిరూపించారు బాలీవుడ్ దిగ్గజ నటుడు అమితాబ్ బచ్చన్. ఎనభై ఏళ్లు దాటినా కుర్ర హీరోలకు ఏమాత్రం తీసిపోని ఎనర్జీతో ఒకేరోజు ఏకంగా 12 లఘు చిత్రాల షూటింగ్ పూర్తిచేసి అందరినీ అవాక్కయ్యేలా చేశారు. ఈ విషయాన్ని ఆయన తన బ్లాగ్ పోస్ట్‌లో వెల్లడించారు. 'పని అంటే పనే.. ఈ రోజు 12 లఘు చిత్రాల షూటింగ్, 2 స్టిల్ షూట్‌లు పూర్తయ్యాయి. ఆ పనులన్నీ సాగుతూనే ఉంటాయి. కానీ, మీతో ఈ విషయాలు పంచుకోవడం ఆగదు' అని ఆయన బ్లాగ్‌లో రాసుకొచ్చారు. 'శ్రద్ధగా అధ్యయనం చేయడం.. పరిస్థితులకు రాజీ పడకపోవడం.. ఏసీ గదుల్లో సౌకర్యవంతమైన దుస్తులు ధరించినప్పటికీ పనిపై అంకితభావం తగ్గకపోవడం' అనే క్యాప్షన్స్‌తో బ్లాగ్‌లో ఆయన ఫొటోలు పంచుకున్నారు. పరిస్థితులు మారుతున్నప్పటికీ నేర్చుకోవడం కొనసాగించాలని, ఎప్పుడూ రాజీ పడకూడదని అందులో పేర్కొన్నారు. ప్రస్తుతం నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందుతోన్న 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్ షూటింగ్‌లో అమితాబ్ బిజీగా ఉన్నారు.



# హిట్ అండ్ రన్ ..క్రైమ్ థ్రిల్లర్

సంజయ్ రావ్, నటాషా సింగ్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న చిత్రం 'హిట్ అండ్ రన్'. క్రైమ్, థ్రిల్లర్ జానర్‌లో రాబోతున్న ఈ సినిమాను సతీష్ రెడ్డి అల్లం, కె. శేఖర్ నిర్మిస్తున్నారు. ఈ మూవీకి సాయి కృష్ణ సాగర్ దర్శకత్వం వహిస్తున్నారు. రీసెంట్‌గా రిలీజ్ చేసిన సంజయ్ రావ్ పాత్ర, ఫస్ట్ లుక్ పోస్టర్ అందరినీ ఆకట్టుకున్నాయి. 'హిట్ అండ్ రన్' కాన్సెప్ట్ తెలిసేలా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ అందరిలోనూ అంచనాలు పెంచేసింది. తాజాగా రకుల్ ప్రీత్ సింగ్ 'హిట్ అండ్ రన్' సినిమాలోని హీరోయిన్ పాత్రకు సంబంధించిన లుక్‌ను రివీల్ చేశారు. నటాషా సింగ్ ఈ సినిమాలో రిపోర్టర్ సాక్షి అనే పాత్రలో కనిపించనున్నారు. పోస్టర్‌లో కనిపిస్తున్న కారు, వెనకాల ఉన్న డీటైల్స్ అన్నీ కూడా ఇంట్రెస్టింగ్‌గా ఉన్నాయి. ఇక హీరోయిన్ లుక్ కూడా చాలా డిఫరెంట్‌గా కనిపిస్తోంది. త్వరలోనే మేకర్స్ 'హిట్ అండ్ రన్' టీజర్‌తో అందరినీ మెస్మరైజ్ చేయనున్నారు. ఈ సినిమాకి ప్రిన్స్ హెన్రీ సంగీతాన్ని అందిస్తున్నారు. డి. వెంకట్ ప్రభు ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇదిలా ఉంటే... ఇప్పటికే మోడల్‌గా రాణిస్తూ, పలు కమర్షియల్ యాడ్స్ లో నటిస్తున్న నటాషా సింగ్ తెలుగులో 'హైలెస్సో' మూవీలోనూ యాక్ట్ చేస్తోంది. సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న ఈ మూవీలో నటాషాతో పాటు నక్ష శరణ్ హీరోయిన్ నటిస్తోంది. అలానే అక్షర గౌడ కీలక పాత్ర పోషిస్తోంది. 'హైలెస్సో' మూవీ తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లోనూ విడుదల కానుంది. 'హిట్ అండ్ రన్, హైలెస్సో' చిత్రాలతో నటాషా ఎలాంటి గుర్తింపు తెచ్చుకుంటుందో చూడాలి.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com